
ఆంధ్రజ్యోతి
20
అమరావతి కృష్ణా
www.andhrajyothy.com
బుధవారం 2 ఆగస్టు 2017
Krishna



ఒలింపిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా యలవర్తి



20


ఎన్నికైన యలవర్తిని అభినందిస్తున్న వివిధ క్రీడా సంఘాల నేతలు

ఆస్తి తగాదాతో తమ్ముడి హత్య

కలిదిండిలో దారుణం

12

ఫుల్‌గా..



- ప్రతికూలంలోనూ తగ్గని మద్యం అమ్మకాలు
- మెరుగ్గానే జులై ఆదాయం
- ఇంకా పూర్తిస్థాయిలో ప్రారంభం కాని షాపులు

ప్రతికూల వాతావరణంలోను మద్యం అమ్మకాలు బేషుగ్గా జరిగాయి. గత ఏడాది కంటే ఏ మాత్రం తగ్గకుండా జూలై నెల ఆదాయం మెరుగ్గానే ఉంది. ఈ ఏడాది ఇంకా పూర్తిస్థాయిలో మద్యం షాపులు ప్రారంభం జరగలేదు. మరో పక్క బెల్టు షాపుల నియంత్రణపై స్పెషల్ డ్రైవ్ జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో జూలై నెలలో మద్యం అమ్మకాలు అరకొరకే పరిమితమవుతాయని భావించగా, అందుకు ఆస్కారం లేకుండా అమ్మకాలు ఫుల్‌గానే జరిగాయి.

12




మీటరెక్కిన జలం

6లో

- భూగర్భ జలాల్లో 1.51 మీటర్ల పెరుగుదల
- సాధారణ స్థాయిని దాటిన వర్షపాతం
- 20.40 శాతం అదనపు వర్షం
- ఫలిస్తున్న ప్రణాళికలు

ఇటీవల కురిసిన వర్షాలు, పట్టిసీమ నుంచి పరుగులు తీస్తూ వస్తున్న గోదారమ్మ 'కృష్ణా'లో భూగర్భ జలాలను ఒక మెట్టు పైకి ఎక్కించాయి. వేసవిలో బావురమన్న బోర్లలో ఇప్పుడు కాస్తో కూస్తో జల కళ కనిపిస్తోంది. జిల్లాలో భూగర్భ జలాల మట్టం సరాసరిన 9.87 మీటర్లకు చేరింది. భూగర్భ జలశాఖ అధికారులు మంగళవారం రీడింగ్ తీసే సరికి జూలై నెల కంటే 1.51శాతం పెరుగుదల కనిపించింది.

నర్సరీల్లో పెంచుతున్న మిర్చి మొక్కలు



పర్యవేక్షణ కరువు

- మిర్చి నర్సరీల్లో అడ్డగోలుగా దోపిడీ
- లైసెన్స్ విధానం అమలులో జాప్యం
- నకిలీ విత్తనాల వాడకంతో రైతులు నష్టాలపాలు

19

మిర్చి నర్సరీలపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ప్రభుత్వ నియంత్రణ లేనందున నర్సరీల్లో అడ్డగోలుగా దోపిడీ జరుగుతోంది. కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతున్నప్పటికీ నర్సరీలకు లైసెన్సులు కూడా లేవు. లైసెన్సు విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ క్షేత్ర స్థాయిలో అలస్యమవుతుండడంతో నకిలీల బారిన పడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

చెత్త బతుకులు

- కాలవ గట్లపైనే జీవితాలు.. పట్టించుకోని అధికారులు
- వీఎంసీ వీరికి పెట్టిన ముద్దు పేరు ర్యాగ్‌పిక్కర్లు
- ఆ రోజు కడుపు నింపుకునేందుకు వెతుక్కుంటున్న శ్రమజీవులు



ఇదే వీరి దినచర్య...

ఆంధ్రజ్యోతి, విజయవాడ : నగరంలో వేల మంది ర్యాగ్ పిక్కర్స్ రోడ్లపై కాగితాలు ఏరుకుంటూ పొట్ట తిప్పలకు పాట్లు పడుతున్నారు. రహదారులను శుభ్రం చేస్తూ నగర వాసులకు ప్రత్యక్షంగా సాయపడుతున్నారు. ఏరుకునే చెత్తలో దొరికే పాడయిన ఆహార పదార్థాలు తదితరాలు ఏరుకుని తినడమే వారికి తెలుసు. కాగితాల సేకరణకు తోపుడు రిక్షాలు అందించాలని కార్పొరేషన్ చుట్టూ, కమిషనర్ చుట్టూ తిరిగి కాళ్ల అరిగిపోయాయంటూ ర్యాగ్ పిక్కర్స్ వాపోతున్నారు.

కనీస సాయం అందక

ర్యాగ్ పిక్కర్స్ అని వినేందుకు ఓ అందమైన పేరు తప్ప ఏ సాయం తమకు అందడం లేదని వారు కన్నీరుమున్నీరవుతున్నారు. పోలీసుల నుంచి ఎదురయ్యే వేధింపుల నుంచి రక్షణ నిమిత్తం ఆరు నెలల క్రితం గుర్తింపు కార్డులను అందించారు. కార్పొరేషన్ నుంచి కనీస వేతనం కోరుతూ ఎన్ని సార్లు అర్జీలు పెట్టుకున్నా.. కనకరించని వీఎంసీ అధికారులు ఆ అర్జీలను బుట్టదాఖలుచేశారు. కనీసం తోపుడు రిక్షాలు అయినా అందించాలంటూ దీనంగా అడుగుతున్న వారి వైపు నిలబడే నాయకులే కరువయ్యారు.

ముప్ఫై ఏళ్లుగా ఈ చెత్తే ఆధారం



ముప్ఫై ఏళ్లుగా ఈ చెత్త సేకరణే ఆధారం. ఉండటానికి ఇళ్లులేవు. గతంలో అరండల్ పేటలోని కాలువగట్లపై ఉండేవాళ్లం. 15-16 ఏళ్ల క్రితం ఆ ఇళ్లు పీకేశారు. ఈ కాలువగట్లపైనే ఉంటున్నాం. పాత వంతెనలపై నిద్ర.

- పెద్దల మరియా, ర్యాగ్ పిక్కర్

పిల్లల్ని అంగన్‌వాడీ స్కూళ్లలో వదులుతాం



నెలకు రూ.నాలుగు వేలు వస్తాయి. అంగన్‌వాడీ స్కూల్లో పిల్లల్ని వదిలి పనులకు వెళ్తుంటాం. నెలకు ఎంతో కొంత జీతంగా ఇప్పించాలని కార్పొరేషన్‌కు కాగితాలు పెట్టుకున్నాం. కానీ సమాధానం లేదు. **- దాసరి తిరుపతమ్మ**

నీడలేని దుస్థితి

ఆ బడుగు జీవులు కాలువ ఒడ్డున ఉన్న చెట్ల నీడన తల దాచుకుంటున్నారు. పసిబిడ్డలను వీధి కుక్కల పక్కన కూర్చోబెట్టి పనులకు వెళ్తున్నారు. కుక్కలతోనే ఆ పసికందుల సావాసం. కనీసం ఇళ్లు కేటాయిస్తే తలదాచుకుంటామంటూ బతిమాలుతున్నా కనికరం చూపించడం లేదని వాపోతున్నారు.

జీవన విధానం

ఉదయం 4.30 గంటలకు మొదలయ్యే జీవన యానం.. సూరీడు నడినెత్తికి వచ్చే వరకు సాగుతూనే ఉంటుంది. అప్పటివరకు కాగితాలను, చెత్తను సేకరిస్తూ, వచ్చిన వాటితోనే ఆ రోజు గడిచేది. ఒకరికి నలుగురు తోడైతే తలా ఓ రూపాయి కూడగట్టుకుని రెండు పూటలకూ సరిపడేలా వంట చేసుకుంటారు. ఎపుడయినా నీచు ఆహారాలు తినాలనిపిస్తే మాత్రం ఏ మార్కెట్ వద్దకో వెళ్లి అడుగు బొడుగు మిగిలిన మాంసపు వ్యర్థాలతో నాన్-వెజ్ వండుకుని తింటుంటారు.

నగరం వారి సామ్రాజ్యం. చెత్తే లక్ష్మీ ప్రసాదం. కాలువ గట్లే వాళ్లకు ఇంద్రభవనాలు, నడిరోడ్డే పట్టె మంచాలు. చెత్త సేకరణ ద్వారా వచ్చే ఆదాయమే జీవనాధారం. దక్కిన మెతుకులే పంచభక్షపరమాన్నాలు. సాయమందించడమే తప్ప తీసుకోవడం తెలీని ఆ శ్రమజీవులకు నగర పాలక సంస్థ పెట్టిన ముద్దుపేరు ర్యాగ్ పిక్కర్స్. తినేందుకు తిండి లేక, ఉండేందుకు నీడ లేక పుట్టిన పసి పిల్లలను వీధి కుక్కల పక్కన కూర్చోబెట్టి తెచ్చిన చెత్తను నాలుగు మెతుకులుగా మార్చుకునేందుకు ఆ కష్టజీవులు నానాయాతన పడుతున్నారు. రేషన్‌కార్డులు లేవు, ఓటరుకార్డులు తప్ప, ఉండేందుకు ఇళ్లులేవు. నిద్రలేచింది మొదలు నగరాన్ని శుభ్రపరిచే ఆ కడుపులకు కనీసం రేషన్ బియ్యం ఇచ్చేదిశగా కూడా అధికార యంత్రాంగం అడుగులు వేయడంలేదు. పాపం కష్టపడుతున్నారు అంటూ జాలి చూపి ఐడీ కార్డులను మాత్రం అందజేశారు.



సేకరించిన చెత్తను గ్రేడింగ్ చేస్తూ...



డంపింగ్ యార్డ్‌లో చెత్త ఏరుకుంటూ...



డంప్‌యార్డ్‌లో పేరుకున్న చెత్త

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 11 నుంచి నుంచి సెప్టెంబర్ 21 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : సెప్టెంబర్ 12 నుంచి అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ ఒకటి వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాల కారణంగా ఎటువంటి సేవా టికెట్లు దర్శనాలు, జారీచేయబడవు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

- రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

మారని ఆరోగ్య మిత్రల తలరాత

● పథకం చేపట్టిన పదేళ్లలో...మారిన నిర్వాహకులు ముగ్గురు

● సిబ్బందికి పెరిగిన జీతం రూ. 4,500

● చాలీచాలని జీతంతో బతికేదెలా...సిబ్బంది ఆవేదన

నూజివీడు టౌన్: ఎన్టీఆర్ వైద్యసేవ సిబ్బంది పరిస్థితి పేరుగొప్ప ఊరుదిబ్బ అన్న చందంగా తయారైంది. చాలీచాలనీ జీతాలతో ఆరోగ్యమిత్రలు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీ కావు.

సరైన వైద్యసేవలందక అర్ధాంతరంగా మృత్యువాత పడుతున్న పేదలను ఆదుకోవడానికి పది సంవత్సరాల క్రితం సమైక్యాంధ్రప్రదేశ్‌లో రాజీవ్ ఆరోగ్యశ్రీ పేరుతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలను అందించేందుకు నాడు 104, 108తో పాటు దీన్ని ప్రవేశపెట్టారు. ప్రభుత్వాసుపత్రిలోనూ, ఆరోగ్య ఉపకేంద్రాల్లోనూ ఏఎన్ఎమ్‌లు, డిగ్రీ చదివిన యువకులను ఆరోగ్యమిత్రలుగా నియమించారు. ప్రభుత్వం నేరుగా వీరిని తీసుకోకుండా గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా నెలకు రూ.3,500లు వేతనం ఇచ్చేవిధంగా నియమించుకుంది. వీరిని ఆరోగ్యమిత్రల పేరుతో తీసుకున్నారు. 2009లో స్టార్ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం బాధ్యతను తీసుకుంది. వారు ఆరోగ్యమిత్రలకు రూ.4,700లు చెల్లిస్తూ పథకాన్ని అమలుపరిచారు. ప్రస్తుతం ఎస్.ఆర్.కె, నాన్‌పవర్ సొల్యూషన్స్ ఈ పథకం అమలును చేపట్టారు. పథకం పేరును ఎన్టీఆర్ వైద్యసేవ అనే పేరుతో కొనసాగిస్తున్నారు. ఆరోగ్యమిత్రలకు జీతం రూ.8వేల వరకు ఇస్తున్నారు. అయితే పెరిగిన ఖర్చులతో ఈ వేతనం సరిపోవడం లేదని వారు వాపోతున్నారు. తమ పథకంతో పాటు ప్రవేశపెట్టిన 104, 108 పథకాల సిబ్బందికి మెరుగైన వేతనాలు అందుతుండగా, తాముమాత్రం చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకురావాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వారు వాపోతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కాంట్రాక్ట్ సిబ్బందికి వేతనాలను రెట్టింపు చేస్తామని జీవో జారీ చేసినా ఆ జీవో తమకు వర్తిస్తుందో లేదో అనే మీమాంసలో ఉద్యోగులు ఉన్నారు.

జిల్లాలో మొత్తం 135మంది ఆరోగ్యమిత్రలు పనిచేస్తుండగా, ప్రస్తుతం పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు, ఇంటిఅద్దెల నేపథ్యంలో చాలీచాలనీ జీతాలతో దుర్భరజీవితాలను గడపాల్సి వస్తోందని ఆరోగ్య మిత్రలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు కనీస వేతన చట్టాన్ని అమలుపర్చి తమ జీవితాల్లో వెలుగు నింపాలని పలువురు కోరుతున్నారు.



నాగాయలంకలో దీక్షలు చేస్తున్న గుల్లలమోద రైతులు

పరిహారం చెల్లించాలి

రైతుల రిలే నిరాహార దీక్షలు

నాగాయలంక: గుల్లలమోదలో డీఆర్‌డీవో ప్రాజెక్టు నిర్మాణానికి తీసుకున్న 381 ఎకరాల సాగు రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని మత్స్యకారులు, మత్స్యకార కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొల్లాటి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక సినిమాహాలు సెంటర్‌లో గుల్లలమోదలో డీఆర్‌డీవో ప్రాజెక్టు భూములలో మిగిలిన 45 మంది సాగు రైతులను జాబితాలో చేర్చాలని కోరుతూ మంగళవారం రైతులతో కలసి నేతలు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. దీక్షలను ప్రారంభించిన తర్వాత కొల్లాటి మాట్లాడుతూ 2010లో ప్రభుత్వం 112 మంది ఎకరాకు రూ.1.80 లక్షలను పరిహారంగా ప్రకటించిందన్నారు. 2013 నాటి భూసేకరణ చట్టం ప్రకారం అది నాలుగు రెట్లు పెంచి చెల్లించాలన్నారు. సాగులో మిగిలి ఉన్న 45 మంది రైతుల పేర్లను పరిహారం జాబితాలో చేర్చి వెరశి 157 మందికి పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుల్లలమోదకు చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు. సీపీఎం నాయకులు శీలం నారాయణరావు, జనసేన నాయకులు రాయపూడి వేణుగోపాలరావులు రైతులకు సంఘీభావం తెలిపారు.

ఉద్యోగులందరికీ మాస్టర్ హెల్త్ చెకప్

సంఘటిత పోరాటాలే శరణ్యం: ఏపీ ఎన్టీవోల సంఘం అధ్యక్షుడు అశోక్‌బాబు

మచిలీపట్నం-టౌన్: ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఉచిత మాస్టర్ హెల్త్ చెకప్ చేసేందుకు అంగీకరించిందని ఏపీ ఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌బాబు పేర్కొన్నారు. ఎన్జీవోల సంఘం నాయకుడు, మేకావానిపాలెం గ్రామ కార్యదర్శి కూనపరెడ్డి సాయిబాబు పదవీవిరమణ సందర్భంగా మంగళవారం స్థానిక పోలీసు కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో అశోక్‌బాబు ప్రసంగించారు. ఉద్యోగులు నగదు రహిత వైద్యసేవలు పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. 50 ఏళ్ళ వయస్సు నిండిన వారికి, 30 ఏళ్ళ సర్వీసు నిండిన వారికి పదవీ విరమణ చేయించే ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు. ఉద్యోగులు దీనిపై ఆందోళన చెందనవసరం లేదన్నారు. సీపీఎస్ ఉద్యోగులకు గ్రాట్యుటీ, కుటుంబ పింఛను సాధించామన్నారు. పంచాయతీ కార్యదర్శుల సంఘానికి ఏపీ ఎన్జీవోల సంఘంలో సభ్యత్వం కల్పిస్తామన్నారు.

ఎన్జీవోల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరరెడ్డి మాట్లా డుతూ, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంట్రాక్టు ఉద్యోగులకు, రెగ్యులర్ పే స్కేళ్ళు ఇవ్వాలన్నారు. జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన ఈ సభలో పశ్చిమకృష్ణా ఎన్జీవోల సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ మాట్లాడుతూ, పంచాయతీరాజ్ ఉద్యోగులకు ఎన్జీవోల సంఘంలో తగిన గుర్తింపు కల్పిస్తున్నామన్నారు. తూర్పు కృష్ణా ఎన్జీవోల సంఘం అధ్యక్షుడు ఉల్లి కృష్ణ మాట్లాడుతూ, సీపీఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో అశోక్‌బాబు చేసిన కృషి అభినందనీయమన్నారు.

ఈ సందర్భంగా సంఘ నాయకులు కూనపరెడ్డి సాయిబాబు చేసిన సేవలను వక్తలు కొనియాడారు. మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, మాజీ ఎమ్మెల్యే పేర్నినాని, జడ్పీటీసీ లంకే నారాయణ ప్రసాద్, ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, ఎంపీడీవో జి.వి. సూర్యనారాయణ, తూర్పు కృష్ణా ఎన్జీవోల సంఘం ప్రధాన కార్యదర్శి దారపు శ్రీనివాస్, ఇక్బాల్, ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ, డీఎల్‌పీవో సత్యనారాయణ, మేకావానిపాలెం సర్పంచ్ జొన్నల పాండురంగారావు, టీడీపీ నాయకులు వాలిశెట్టి తిరుమలరావు, ఎన్. మురళి, డి. సూర్యనారాయణ లు అభినందించారు.





సభా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎపి ఎన్జీవోల సంఘం అధ్యక్షుడు అశోక్‌బాబు, చిత్రంలో సంఘ నాయకులు చంద్రశేఖరరెడ్డి, ఉల్లి కృష్ణ, దారపు శ్రీనివాస్ తదితరులు..కూనపరెడ్డి సాయిబాబును సత్కరిస్తున్న అశోక్‌బాబు

సదస్సుకు స్పందన అనూహ్యం

చిట్కో ఎస్సీ కోటేశ్వరరావు

గుడివాడ టౌన్: ప్రధానమంత్రి ఆవాస్ యోజన, హౌస్ ఫర్ ఆల్ స్కీంలో ఎంపికైన 3312 మంది లబ్ధిదారులకు నిర్వహించిన సదస్సుకు అనూహ్య స్పందన లభించిందని చిట్కో ఎస్సీ ఎన్.సీహెచ్. కోటేశ్వరరావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక మున్సిపాల్టీలో హౌస్‌ఫర్ ఆల్ స్కీంపై సదస్సులు జరిగినప్పటికీ ఇంత మహిళా స్పందన గుడివాడలో మినహా ఎక్కడా కనిపించలేదన్నారు. దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 2.86 లక్షల గృహాల మంజూరు కాగా, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే రూ. 2.20 గృహాలు రావడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు.

దీనిలో భాగంగా కృష్ణాజిల్లాకు 53 వేల గృహాలు మంజూరయ్యాయన్నారు. సొంత ఇంటి కల నెరవేరబోతున్నందుకు సదస్సుకు వచ్చిన మహిళలను చూసి ఆశ్చర్యపోయామని టిక్కో డీఈ చిన్నోడు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. ప్రమోద్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ యలవర్తిశ్రీనివాసరావు, మాజీ ఎంఎల్ఏ రావివెంకటేశ్వరరావు, పీడీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



అశోక్‌బాబుకు వినతిపత్రం సమర్పిస్తున్న సునీల్‌కుమార్

పదవీ విరమణ వయస్సు పెంచేందుకు కృషి చేయండి

మచిలీపట్నం-టౌన్: వినియోగదారుల ఫోరంలలో పనిచేస్తున్న ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సును 58 నుంచి 60 కి పెంచేలా కృషి చేయాలని ఏపీ ఎన్జీవోల సంఘం అధ్యక్షుడు అశోక్‌బాబుకు వినియోగదారుల ఫోరం ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కర్రా సునీల్ కుమార్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక పోలీసు కల్యాణ మండపంలో అశోక్‌బాబును కలసి సునీల్‌కుమార్ వినతిపత్రం సమర్పించారు. కాంట్రాక్టు ఉద్యోగులు పర్మినెంట్ అయ్యేలా జీవో జారీ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖరరెడ్డి, విద్యాసాగర్, ఉల్లికృష్ణ, దారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ శ్రీనివాసరావుకు డాక్టరేట్



పెడన: చేనేత కార్మిక కుటుంబానికి చెందిన భట్ట కోట నాగశ్రీనివాసరావుకు గౌరవ డాక్టరేట్ లభించింది. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న శ్రీనివాసరావు ప్రతిష్ఠాత్మక ఖరగ్‌పూర్ ఐఐటి నుంచి ఈనెల 6న గౌరవ డాక్టరేట్ అందుకోనున్నారు. కప్పలదొడ్డి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు పదో తరగతి పెడన జడ్పీ హైస్కూల్‌లో చదివారు. ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో ఇంజనీరింగ్ విద్య పూర్తి చేశారు. ఖరగ్‌పూర్ ఐఐటీలో ఎంటెక్ చదివిన శ్రీనివాసరావు పీహెచ్‌డి విద్య కోసం రీసెర్చ్ స్కాలర్‌గా చేరి అల్గారిథమ్ అండ్ ఆర్కిటెక్చర్ ఫర్ కాంప్లెక్సిడ్ ఫెన్సింగ్ బేస్డ్ స్కాలబుల్ వీడియో కోడింగ్ సిస్టం అనే అంశం పై క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. . పిహెచ్‌డి చేసే రీసెర్చ్ స్కాలర్ల కోసం వీడియో కంప్రెషన్ అనే పుస్తకాన్ని రచించారు. చేనేత కార్మికుని కుటుంబం నుంచి వచ్చిన శ్రీనివాసరావు ప్రతిష్ఠాత్మక ఖరగ్‌పూర్ ఐఐటి విద్యాసంస్థ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

సినిమాలు

చల్లపల్లి: సాగర్:ఫిదా, **కోమల:** గౌతమ్‌నంద, **కమల్:** ఏజెంట్ భైరవ, **అవనిగడ్డ:** వెంకటేశ్వర: ఫిదా, **రామకృష్ణ:** గౌతమ్‌నంద

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: ఆగస్టు 5 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు 3న

(ఆగస్టు 2వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

రైతు సమస్యల పరిష్కారానికే 'మీ ఇంటికి మీ భూమి'






నంగేగడ్డ గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ గోపాలకృష్ణ, నడకుదురులో ప్రత్యేకాధికారి యుగంధర్, కోడూరు సభలో సమస్యలు తెలుసుకుంటున్న బుద్ధప్రసాద్

బొబ్బర్లంక (మోపిదేవి): రెవెన్యూ, భూములకు సంబంధించిన సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. బొబ్బర్లంకలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, భూములకు సంబంధించిన వివరాలు, పట్టాదారు పాస్‌పుస్తకాలు, అడంగళ్, ఆన్‌లైన్‌లో నమోదు కాకపోవటం, పేర్లు తప్పులు పడటం వంటి సమస్యలతో ఎంతో మంది రైతులు దీర్ఘకాలంగా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని, వాటన్నింటిని సత్వరమే పరిష్కారం చేసే దిశగా ప్రభుత్వం రైతుల వద్దకే అధికారులను తీసుకువెళ్లే కార్యక్రమమే మీ ఇంటికి మీభూమి కార్యక్రమమన్నారు. సమస్యలను పూర్తి ధ్రువపత్రాలతో అర్జీ రూపంలో సమర్పించి సత్వరమే పరిష్కారం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ కోనేరు వెంకట బసవ సుబ్బారావు, తహసీల్దార్ విమలకుమారి, డిప్యూటీ తహసీల్దార్ శివరామకృష్ణ, ఆర్ఐ పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

వెలవెలబోయిన గ్రామసభ..

బొబ్బర్లంకలో మీ ఇంటికి మీ భూమి గ్రామ సభ రైతులు, ప్రజలు హాజరుకాకపోవటంతో వెలవెలబోయింది. ఉపసభాపతి బుద్ధప్రసాద్ కార్యక్రమం ముగించుకుని వెళ్లిన మరుక్షణమే ప్రజాప్రతినిధులు కూడా తిరిగి వెళ్లిపోవటంతో రైతులు, ప్రజలు లేక ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి.

నంగేగడ్డలో 26, వక్కపట్లవారిపాలెంలో 26 అర్జీలు

నాగాయలంక: రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామసభల్లో భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ సూచించారు. మండలంలో నంగేగడ్డ, వక్కపట్ల వారిపాలెం గ్రామాల్లో మంగళవారం మీ ఇంటికి మీభూమి గ్రామసభలు జరిగాయి. నంగేగడ్డలో ఎంపీపీ మాట్లాడుతూ, ఈ నెల 23 వరకు గ్రామసభలను నిర్వహిస్నుట్టు చెప్పారు. తహసీల్దార్ ఎస్.నరసింహారావు, జడ్పీటీసీ సభ్యుడు కన్నా నాగరాజు, ఎంపీడీవో డి.సుబ్బారావు, సర్పంచ్‌లు బావిరెడ్డి వెంకట నాగశ్రీలక్ష్మి, అంబటి శ్యామ్‌ప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు బావిరెడ్డి వెంటేశ్వర రావు, కనగాల రాజమ్మ, డీటీవో వీరాంజనేయప్రసాద్, ఎమ్మార్వై మంజూష, వీఆర్వో టి.జి.ఎస్.సాయిబాబు, కార్యదర్శి పి.మల్లిఖార్జునరావు, దేవాదాయ శాఖ, హౌసింగ్‌శాఖ అధికారులు పాల్గొన్నారు. నంగేగడ్డలో 26, వక్కపట్లవారిపాలెంలో 26 అర్జీలను స్వీకరించారు.

అధికారులు తప్పక హాజరుకావాలి

మాచవరం (కోడూరు): రైతు సమస్యలను పరిష్కరించేందుకే మీ ఇంటికి మీభూమి గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం మాచవరం పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ, అధికారులు తప్పనిసరిగా పాల్గొని రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. అనంతరం 12 మంది రైతులు అడంగళ్‌లో పేర్ల సవరణ, ఆర్.ఎస్.నెంబర్లలో తప్పులు, భూమి హెచ్చుతగ్గుల గురించి దరఖాస్తులు అందజేసినట్లు తహసీల్దార్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ సీఐ మూర్తి, ఆర్ఐ నాగమల్లి, వీఆర్వో ప్రసాద్, సర్పంచ్ జరుగు కరుణమయి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సదస్సులను సద్వినియోగం చేసుకోండి

శ్రీకాకుళం (ఘంటసాల): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరి బాబు పేర్కొన్నారు. రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా మంగళవారం శ్రీకాకుళంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ, భూయాజమాన్య హక్కు పత్రాల్లో ఉన్న లోపాలను సరిచేసుకునేందుకు రెవెన్యూసదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎంపీపీ అందె సూర్యభవాని, తహసీల్దార్ కె.శివరామకృష్ణారావు, సర్పంచ్ తిరుమలశెట్టి భవాని, ఎంపీటీసీ సభ్యులు ఆత్కూరి సీతారామయ్య, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నడకుదురులో 17, వెలివోలులో 30..

చల్లపల్లి: మీ ఇంటికి మీభూమి గ్రామసభల ద్వారా రైతు సమస్యలు పరిష్కారమవుతాయని మండల ప్రత్యేకాధికారి యుగంధర్ పేర్కొన్నారు. నడకుదురులో ప్రత్యేకాధికారి ప్రసంగిస్తూ, ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. నడకుదురులో రైతుల నుంచి 17 అర్జీలు వచ్చాయి. వెలివోలు గ్రామసభలో జడ్పీటీసీ సభ్యురాలు కృష్ణకుమారి, సర్పంచ్ విజయకుమారి పాల్గొన్నారు. గ్రామంలో 30 మంది రైతుల నుంచి అర్జీలు వచ్చాయి. తహసీల్దార్ బి.భిక్షారావు, డీటీ సతీష్, ఆర్ఐ కిరణ్మయి, సర్వేయర్ కిషోర్‌బాబు, వీఆర్వో కొండాయిగుంట వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతతుల్యం: సీడీపీవో

● తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం



చిన్నారిని ఎత్తుకున్న సీడీపీవో గాయత్రీదేవి

లక్ష్మీపురం (చల్లపల్లి): తల్లిపాలు అమృతతుల్యమని, పిల్లలకు విధిగా తల్లిపాలు ఇవ్వాలని ఐసీడీఎస్ సీడీపీవో గాయత్రీదేవి పేర్కొన్నారు. ఐసీడీఎస్, చల్లపల్లి ఇన్నర్ వీల్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యం లో లక్ష్మీపురం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్స వాలను మంగళవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీడీపీవో మాట్లాడుతూ, బిడ్డకు తల్లి పాలు ఎంతో మేలు చేస్తాయ న్నారు. తల్లిపాల ఆవశ్యతకపై తల్లులకు అవగాహన ఉండాల న్నారు. సూపర్‌వైజర్ విజయలక్ష్మి, క్లబ్ అధ్యక్షురాలు ఎం.రమాదేవి, క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

ఘంటసాల: తల్లిపాలు అమృత తుల్యంతో సమానమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటసుబ్బమ్మ పేర్కొన్నారు. వి.రుద్రవరం, చిలకలపూడి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల వద్ద తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట సుబ్బమ్మ మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు పట్టిస్తే పుట్టిన బిడ్డ ఎంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. గర్భిణీలు, బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ప్రభుత్వం 'అన్న అమృతహస్తం' పథకం ద్వారా గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పనిచేయని 'ఈ-పోస్'

● డీలర్లు, లబ్ధిదారుల ఇక్కట్లు

మోపిదేవి: ఈ -పోస్ మిషన్లు మొరాయించటంతో డీలర్లు, లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మంగళవారం ఉదయం సరుకులు తెచ్చుకునేందుకు రేషన్ దుకాణాల వద్దకు లబ్ధిదారులు వెళ్లగా నూతనంగా ప్రవేశపెట్టిన 4.6 వెర్షన్ మొరాయించింది. కూలీ పనులు మానుకుని సరుకుల కోసం విచ్చేసిన లబ్ధిదారులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. సాయంత్రం వరకూ ఈ -పోస్ మిషన్లు పనిచేయకపోవటంతో డీలర్లు తహసీల్దార్ కార్యాలయ అధికారులకు సమస్యను వివరించారు. ఈ -పోస్ మిషన్ల పనితీరును జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామని అధికారులు సమాధానమిచ్చారు.



పనిచేయని మిషన్లు చూపుతున్న డీలర్లు

45 మంది ఉపాధ్యాయులు విధుల్లో చేరిక

మోపిదేవి: ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియలో భాగంగా మండలంలోని ఆయా పాఠశాలల్లో నూతనంగా 40 మంది విధుల్లో చేరినట్లు ఎంఈవో కె.రాజ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఇతర ప్రాంతాల నుంచి 23 మంది ఉపాధ్యాయులు వచ్చినట్లు చెప్పారు. 17 మంది ఉపాధ్యాయులు మండలంలోనే వివిధ గ్రామాల్లో బదిలీల్లో భాగంగా సర్దుబాటు అయ్యారన్నారు.

110 మందికి పింఛన్లు పంపిణీ

పులిగడ్డ (అవనిగడ్డ రూరల్): పులిగడ్డలో 110 మంది లబ్దిదారులకు మంగళవారం పింఛన్లు పంపిణీ చేశారు. సర్వర్ సక్రమంగా పనిచేయటంతో లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా నగదు పొందారు. అర్హులందరికీ పింఛన్లను బట్వాడా చేశారు.

స్వచ్ఛ ఘంటసాలకు ఎన్ఆర్ఐ వితరణ

ఘంటసాల: స్వచ్ఛ ఘంటసాల నిర్వహణకు ఎన్ఆర్ఐ గొర్రెపాటి శరత్ రూ.10 వేలు, గొర్రెపాటి వెంకట శ్రీనివాస్ తరపున రూ.10 వేల విరాళాన్ని స్వచ్ఛ ఘంటసాల కన్వీనర్ గొర్రెపాటి సురేష్‌కు మంగళవారం అందజేశారు. ఘంటసాలలో జరుగుతున్న స్వచ్ఛ కార్యక్రమాల నిర్వహణ పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఉదయం ప్రధాన సెంటర్ ఇరువైపులా పిచ్చిమొక్కలను, చెత్తాచెదారాన్ని స్వచ్ఛ కార్యకర్తలు శుభ్రం చేశారు. కన్వీనర్ సురేష్, పోతన లక్ష్మేశ్వరరావు, వడ్లమూడి ప్రసాద్, వీర్ల అంకయ్య, వడ్లమూడి వెంకటకృష్ణారావు, దోనేపూడి అహోబలరావు, వేమూరి పట్టాభిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడితే సమాచారమివ్వండి



పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్న బుద్ధప్రసాద్

పులిగడ్డ (అవనిగడ్డ రూరల్): ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, రాజకీయ నేతలు గాని ఎవరైనా అవినీతికి పాల్పడితే ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన టోల్‌ఫ్రీ నెంబర్ 1100కు సమాచారమివ్వాలని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. పులిగడ్డ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన మీ ఇంటికి మీ భూమి గ్రామసభ మండల ప్రత్యేకాధికారి టి.మోహనరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, అధికారులు పనులు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తుంటే 1100 సమాచారమందివ్వాలన్నారు. ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహి స్తున్నా.. ప్రతిపక్ష నాయకులు అసత్య ఆరోపణలు చేస్తుం డటం తగదన్నారు. భూ సమస్యల పరిష్కారానికి 'రైతుల సేవలో రెవెన్యూశాఖ' అనే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.

రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలను మీ సేవ కేంద్రాల ద్వారానే పరిష్కరిస్తున్నట్లు తహసీల్దార్ ఆసియా నాయక్ చెప్పారు. మండలంలో 260 మంది రైతులకు భూ సమస్యల పరిష్కారం కోసం పత్రాలు అందించామని, వాటిల్లో లోపాలు ఉంటే గ్రామసభల్లో సరిచేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఇద్దరు రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను బుద్ధప్రసాద్ అందజేశారు. మండల ప్రత్యేకాధికారి తాళ్లూరి మోహనరావు, ఎంపీడీవో సునీతా శర్మ, ఎస్సై మణికుమార్, ఎంపీపీ కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు చెన్ను వెంకటేశ్వరమ్మ, గాజుల మురళీకృష్ణ, గృహనిర్మాణ సంస్థ డీఈ భానూజీరావు, ఏఈ అయ్యప్పనాయుడు, లంకమ్మ దేవాలయ ఈవో కె.వి.గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక అభివృద్ధికి ఎంపీ నిధులు

చల్లపల్లి: చల్లపల్లిలో హిందూ శ్మశానవాటిక అభివృద్ధికి బందరు ఎంపీ కొనకళ్ల నారాయణ రూ.5 లక్షల నిధులు మంజూరు చేసినట్లు టీడీపీ పట్టణ అధ్యక్షుడు మోర్ల ప్రసాద్ తెలిపారు. ఆర్.ఎస్ నెంబర్ 107లో 1.26 ఎకరాల స్థలాన్ని గతంలో దాతలు శ్మశానానికి వితరణగా ఇచ్చారని, ఉప్పల కుటుంబం శ్మశానవాటికగా పిలిచే హిందూ శ్మశానవాటిక అభివృద్ధికి ప్రభుత్వం ఉపాధి నిధులు రూ.6.46 లక్షలు మంజూరు చేయగా, ప్రహరీ, గది నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. ఎంపీ మంజూరు చేసిన నిధులతో షెల్టర్ నిర్మిస్తామన్నారు. శ్మశానవాటికను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని మోర్ల విజ్ఞప్తి చేశారు.

పట్టుతప్పితే.. ప్రమాదమే!

నడకుదురు వంతెన అప్రోచ్ రహదారి వాహనాల తాకిడికి ధ్వంసమై ప్రమాదాలకు దిక్సూచిగా నిలిచింది. పట్టుతప్పితే ప్రమాదానికి గురవుతామని తెలిసినా మరోమార్గం లేక వాహనదారులు నిత్యం ప్రయాణిస్తూనే ఉన్నారు. పుష్కరాలకు మరమ్మతులు చేపట్టినా నాణ్యత లోపించడంతో పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాదాలు జరుగకముందే అధికారులు స్పందించి రహదారిని పటిష్టపర్చాలని వాహనదారులు కోరుతున్నారు.

- **వంతెన అప్రోచ్ రహదారి ధ్వంసం**
- **భయాందోళనలో వాహనదారులు**
- **పట్టించుకోని అధికారులు**
- **అభివృద్ధిపర్చాలని ప్రజల వినతి**

(నడకుదురు-చల్లపల్లి)

నడకుదురు వంతెన అప్రోచ్ రహదారి పూర్తిగా ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. రెండువైపులా గోతులు పడి మధ్యలో అడుగుమేర రోడ్డు మిగిలి ఉండటంతో ఆ గోతుల్లోనే ప్రయాణించాల్సి వస్తోంది. ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు వంతెన దిగాలన్నా, ఎక్కాలన్నా భయంభయంగానే ప్రయాణిస్తున్నారు. తారు లేయర్ దెబ్బతిని రాళ్లు లేచి పోవటంతోపాటు పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. గతంలో రోడ్డు దెబ్బతినగా, పుష్కరాల సమయంలో మరమ్మతులు చేశారు. నాణ్యత లోపించడంతో నేడు పూర్తిగా ధ్వంసమైంది. డెల్టా ఆధునికీకరణ పనుల్లో భాగంగా కేఈబీ కెనాల్‌పై వంతెన నిర్మించారు. గతంలో నిర్మించిన ఇరుకు వంతెనపై రాకపోకలు తగ్గించగా, భారీ వాహనాల నుంచి ద్విచక్ర వాహనాల వరకూ అన్నీ నూతన వంతెనపైనే పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. చీడేపూడి, పాపవినాశనం గ్రామాల్లో ఇసుక క్వారీలు నడుస్తుండటంతో ఇసుక ట్రాక్టర్లు ప్రతి రోజూ వందల ట్రిప్పులు వేస్తున్నాయి. వీటితోపాటు వ్యవసాయ పనులకు ట్రాక్టర్లు, కరకట్టపై వెళ్లే వాహనాలు, టాటా ఏస్‌లు, ఆటోలు, ట్రక్కు ఆటోలు, కార్లు వెళుతుంటాయి. అవనిగడ్డ డిపో నుంచి వయా చల్లపల్లి మీదుగా కరకట్టపై విజయవాడకు ఆర్టీసీ సర్వీసులు నడుస్తుండటంతో ఈ వంతెన, రోడ్డు మరింత రద్దీగా మారింది. అప్రోచ్‌పై ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. వంతెన దిగే సమయంలో ప్రయాణం పట్టు తప్పితే పెనుప్రమాదమే జరుగుతుందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్రోచ్ కుంగిపోకుండా రెండువైపులా రివిట్‌మెంట్ నిర్మించి రహదారి నిర్మిస్తే పటిష్టంగా ఉంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరుగక ముందే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి కృషిచేస్తా
సంగీత, ఇన్‌చార్జి ఏఈ- ఆర్‌అండ్‌బీ, చల్లపల్లి

ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి రెండు రోజులే అయింది. రహదారి దుస్థితిని పరిశీలించి ఉన్నతాధికారులదృష్టికి తీసుకువెళ్తా. తన శక్తిమేర సమస్య పరిష్కారానికి కృషిచేస్తా.




ప్రమాదకరంగా మారిన నడకుదురు వంతెన అప్రోచ్ రహదారి. గోతుల్లోనే వాహనాల ప్రయాణం



తక్షణమే రహదారి అభివృద్ధి చేయాలి
బండారు ఆదినారాయణ, చల్లపల్లి

అప్రోచ్ రహదారి ధ్వంసం కావడంతో కారు నడపాలంటేనే భయంవేస్తోంది. వంతెన ఎక్కేటప్పుడు,దిగేటప్పుడు చాలా జాగ్రత్తగా నడపాల్సి వస్తుంది. ప్రమాదాల బారిన పడకముందే తక్షణమే రహదారిని అభివృద్ధిపర్చాలి.

తట్టు, రూబెల్లా ప్రాణాంతకమైనవి: బుద్ధప్రసాద్

అవనిగడ్డ: తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సనకా నాగమునేశ్వరరావు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, తట్టు చాలా ప్రాణాంతకమైందని, దీని ద్వారా వాంతులు, విరోచనాలు, మెదడు వాపు వ్యాధికి గురవుతారని చెప్పారు. గర్భిణీలకు రూబెల్లా సోకితే పుట్టబోయే బిడ్డకు కంటి లోపాలు, వినికిడి, గుండె సంబంధిత వ్యాధులు సోకుతాయన్నారు. ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు గాజుల మురళీకృష్ణ, హెచ్‌ఎం ఐ.పద్మారాణి ప్రసంగించారు. నాగాయలంక పీహెచ్‌సీ వైద్యాధికారిణి జయప్రద ఆధ్వర్యంలో టీకాలు వేశారు.

అందరూ సహకరించాలి

నాగాయలంక: తట్టు, పొంగు వ్యాధులను నివారించేందుకు అందరూ సహకరించాలని తహసీల్దార్ ఎస్.నరసింహారావు, ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణలు కోరారు. మంగళవారం స్థానిక స్కాలర్స్ పాఠశాలలో వ్యాధుల నివారణ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వేకనూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి నవీన మాట్లాడుతూ, సెప్టెంబర్ 8 వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. స్కాలర్ పాఠశాలలో 518 మందికి, కె.పాలెంలో 24 మంది విద్యార్థులకు ఆరోగ్య కార్యకర్తలు పి.అరుణ కుమారి, కె.అరుణకుమారి, బి.విజయలు వ్యాక్సిన్లు వేశారు. డీటీవో వీరాంజనేయప్రసాద్, ప్రిన్సిపాల్ నిర్మలా పాణిగ్రాహి, పి.కృష్ణ, బి.వెంకటేశ్వరరావు, ఎం.లీలా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. సొర్లగొంది, ఎదురుమొండి, ఏటిమొగ పాఠశాలల్లో వ్యాక్సిన్లను వేశారు.

15 ఏళ్ల లోపు వారికి తప్పనిసరిగా..

చల్లపల్లి: తట్టు, పొంగు వ్యాధుల నివారణకు 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు వారికి తప్పనిసరిగా ఎం.ఆర్ వ్యాక్సిన్ అందించాలని జడ్పీటీసీ సభ్యురాలు పైడిపాముల కృష్ణకుమారి సూచించారు. స్థానిక దళితవాడలోని సీబీసీఎన్‌సీ పాఠశాలలో మంగళవారం ఎం.ఆర్ వ్యాక్సినేషన్ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ, పురిటిగడ్డ పీహెచ్‌సీ పరిధిలో 11,733 మంది పిల్లలకు వ్యాక్సినేషన్ చేయాల్సి ఉందని తెలిపారు. ప్రతి మంగళ, గురు, శుక్రవారాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో వ్యాక్సినేషన్ చేస్తారన్నారు. సర్పంచ్ పద్మావతి, ఎంపీడీవో పి.వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జ్ వైద్యాధికారి కె.రత్నగిరి, ఎంఈవో వి.మురళీకృష్ణ, కార్యదర్శి ప్రసాద్, ఎంపీహెచ్‌ఈవో టి.శ్రీనుబాబు, హెల్త్ సూపర్‌వైజర్లు సుధాకర్,వి.వి.సుబ్బారావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎం.ఆర్ వ్యాక్సిన్..

మోపిదేవి: ఎం.ఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మంగళవారం మోపిదేవి, పెదకళ్లేపల్లి పీహెచ్‌సీల్లో ప్రారంభించారు. పెదకళ్లేపల్లిలో అభివృద్ధి కమిటీ చైర్మన్ గొర్రెపాటి నాగేశ్వరరావు, మోపిదేవి జడ్పీ పాఠశాలలో ఇన్‌చార్జ్ సర్పంచ్ కె.పూర్ణచంద్రరావులు ప్రారంభించారు. మోపిదేవిలో 4095 మంది, పెదకళ్లేపల్లిలో 3200 మందికి వ్యాక్సినేషన్ అందించనున్నట్లు డాక్టర్ విజయబాబు, డాక్టర్ ఫర్వేజ్ హైదర్‌లు తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు అరజా సుబ్రహ్మణ్య ప్రసాద్, రావి రత్నగిరి, హెల్త్ సూపర్‌వైజర్ పార్థసారథి, ఎంపీహెచ్‌ఈవో ఎ.ఎస్.ఎస్.ఎన్.మూర్తి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



అవనిగడ్డలో టీకాలు వేస్తున్న డాక్టర్ జయప్రద

చిన్నారులకు రూబెల్లా ..

కోడూరు: చిన్నారులకు రూబెల్లా వ్యాక్సిన్ వేయాలని కోడూరు పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ పూతబోయిన సీతారత్న సాయిబాబు తెలిపారు. మంగళవారం కోడూరు, మందపాకల పీహెచ్‌సీ పరిధిలోని ఉపకేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల వద్ద చిన్నారులకు రూబెల్లా వ్యాక్సిన్‌ను అందించారు. సర్పంచ్ దాసరి విమల, జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, వైద్యాధికారులు రూబినా మున్నాఫ్, కె.నాగమణి, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఏఈ సుధీర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు నాయకులు

24 గంటలూ విద్యుత్ అందించండి

● అధికారులకు రైతుల వినతి

చల్లపల్లి: వరినాట్లు వేసుకునేందుకు 24 గంటలూ విద్యుత్ సరఫరా చేయాలని పలు గ్రామాల రైతులు ఆ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. వక్కలగడ్డ, నడకుదురు, పాగోలు, లక్ష్మీపురం, యార్లగడ్డ పంచాయతీల పరిధిలోని రైతు నాయకులు, రైతులు మంగళవారం స్థానిక సబ్‌స్టేషన్‌కు వచ్చి ఏఈ పి.వి.సుధీర్‌ను కలిసి గ్రామాలవారీగా వినతిపత్రాలు అందజేశారు. వరినాట్లు ముమ్మరంగా వేయాల్సిన సమయంలో ప్రాజెక్టుల్లోనీరు లేకపోవటం, పట్టిసీమ నీటిపైనే ఆధారపడినప్పటికీ పూర్తిస్థాయిలో కాలువలకు చేరక, నారుమడులకు సైతం నీరందని పరిస్థితి ఏర్పడిందని రైతులు పేర్కొన్నారు. బోర్ల కింద అరకొరగా నారుమడులు పెంచుకుంటున్న రైతులు నాట్లు వేసుకోవాలన్నా ప్రస్తుతం సరఫరా చేస్తున్న ఏడు గంటల విద్యుత్‌తో నాట్లు వేయలేమన్నారు. ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని 24గంటలూ విద్యుత్‌ను సరఫరా చేయాలని కోరారు.

ఇకపై 10 గంటలు విద్యుత్ సరఫరా: ఏఈ

ఖరీఫ్ సీజన్‌కు ఉపయోగపడేలా, రైతుల ఇబ్బందులు పరిగణలోకి తీసుకుని ఇకపై 10 గంటలు విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ఏఈ పివి.సుధీర్ తెలిపారు. ఉదయం 5 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా చేస్తామనీ, మరో రెండు గంటలు ఇచ్చే అంశాన్ని పరిశీలన చేస్తామనీ, రైతుల విజ్ఞప్తులు ఉన్నతాధికారులకు తెలియచేస్తామని వివరించారు.

రైతు నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, అట్లూరి వెంకటేశ్వరరావు, మల్లుపెద్ది బోసు, వేమూరి గోవర్ధన్, వేమూరి రమేష్‌బాబు, వడ్లమూడి గోపీచంద్, తుమ్మల సురేష్‌బాబు, లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, ముత్యాల చిట్టబ్బాయ్ తదితరులు ఏఈకి వినతిపత్రాలు అందించనవారిలో ఉన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పద్మారాణి

అవనిగడ్డ: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠ శాల హెచ్‌ఎంగా ఐ.పద్మారాణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ హెచ్‌ఎంగా పనిచేసిన టి.టి.వి. ప్రసాద్ మచిలీపట్నం రాంజీ హైస్కూల్‌కు బదిలీ అయ్యారు. ఈ సంద ర్భంగా పలువురు ఉపాధ్యాయులు పద్మారాణికి శుభాకాంక్షలు తెలిపారు.



పద్మారాణి

20 మంది ఉపాధ్యాయుల బాధ్యతల స్వీకారం

మండలంలో 20 మంది ఉపాధ్యాయులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్‌జీటీలు 19 మంది, ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం ఒకరు బాధ్యతలు స్వీకరించారు. నియామక ఉత్తర్వులను ఎంఈవో ఎన్.శివశంకరరావు ఉపాధ్యాయులకు అందజేశారు.

కోడూరు మండల సమావేశం 10న

కోడూరు: కోడూరు మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 10న నిర్వహిస్తున్నట్టు ఇన్‌చార్జ్ ఎంపీడీవో సునీతాశర్మ మంగళవారం తెలిపారు. ఎంపీపీ మాచర్ల భీమయ్య అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు.



- ఒక మీటరెక్కిన 'జలం'
- భూగర్భ జలాల్లో 1.51 మీటర్ల పెరుగుదల
- సాధారణ స్థాయి దాటిన వర్షపాతం
- 20.40శాతం అదనపు వర్షం
- ఫలిస్తున్న ప్రణాళికలు



ఆశా'జల'కం..

ఎన్ని మీటర్లు	భూగర్భ జలాలు ఉన్న ప్రాంతాలు
0 - 3 మీటర్ల లోపు	19.60 శాతం
3 - 8 మీటర్ల లోపు	37.30 శాతం
8 మీటర్లకు పైబడి	43.10 శాతం

(ఆంధ్రజ్యోతి - విజయవాడ)

ఇటీవల కురిసిన వర్షాలు, పట్టిసీమ నుంచి పరుగులు తీసుకుంటూ వస్తున్న గోదారమ్మ ప్రభావంతో 'కృష్ణా'లో భూగర్భ జలాలను ఒక మెట్టు పైకి ఎక్కించాయి. వేసవిలో బావురమన్న బోర్లలో ఇప్పుడు కాస్తోకూస్తో జల కళ కనిపిస్తోంది. కృష్ణా జిల్లాలో భూగర్భ జలాల మట్టం సరాసరిన 9.87 మీటర్లకు చేరింది. భూగర్భ జలశాఖ అధికారులు మంగళవారం రీడింగ్ తీసేసరికి ఇది నమోదైంది. జూలై నెల కంటే 1.51 శాతం పెరుగుదల భూగర్భ జలాల్లో కనిపించింది. నల్లగొండ, ఖమ్మం జిల్లాలోని వాగుల్లో గడచిన నెల విస్తారంగా వర్షాలు కురిశాయి. దీంతోపాటు జిల్లాలో వర్షాలు బాగా పడ్డాయి. దీంతో కృష్ణా నదికి ఇన్‌ఫ్లో పెరిగింది. అదే సమయంలో పట్టిసీమ నుంచి జూన్ 11వ తేదీ నుంచి 8500 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేశారు. ఈ నీటిని రైవస్, ఏలూరు, బందరు కాలువలకు వదిలారు. దీంతో కాలువలన్నింటిలోనూ 'గోదావరి' పుష్కలంగా కనిపించింది. ఈ సమయంలోనే కృష్ణా నదికి ఎగువ ప్రాంతంలో వర్షాలు బాగా కురిసి, ఇన్‌ఫ్లో పెరగడంతో పట్టిసీమ జలాలను కొద్దిరోజులపాటు నిలిపివేశారు. ఇన్‌ఫ్లో తగ్గిన తర్వాత మళ్లీ పట్టిసీమ పంపింగ్ మొదలుపెట్టారు. వర్షాకాలం వచ్చినా కాలువల్లో తగినంత నీరు లేకపోవడంతో విలవిలలాడిన రైతాంగం పట్టిసీమ నీరు రావడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

కృష్ణా జిల్లాలో 2016 ఆగస్టులో భూగర్భ జలాలు 9.18 మీటర్లకు చేరాయి. అదే సంవత్సరం నవంబర్ నెలలో ఇది 8.34 మీటర్లుగా నమోదైంది. ఈ ఏడాది మే నెలలో భూగర్భ జలాల స్థాయి 11.38 మీటర్లుగా నమోదైంది. అంటే గడచిన ఏడాది కంటే నాలుగు మీటర్ల దిగువకు జలాలు పడిపోయాయి. జూలైలో ఇది కాస్తంత మెరుగుపడి 9.59 మీటర్లకు చేరింది. మంగళవారంనాటికి జిల్లాలో భూగర్భ జలాల స్థాయి 9.87 మీటర్లుగా నమోదైంది.

గతం నష్టం... ప్రస్తుతం అధికం

జిల్లాలో అట్టడుగుకు పడిపోయిన భూగర్భ జలాలు ఒక మీటరు పైకెక్కడానికి వర్షపాతమూ దోహదపడింది. ఈసారి జిల్లాలో సాధారణ స్థాయికి మించి అదనంగా వర్షపాతం నమోదైంది. గడచిన ఏడాదితో పోల్చి చూస్తే ఈసారి



వర్షపాతం ఆశాజనకంగానే కనిపిస్తోంది. జిల్లాలో సాధారణ వర్షపాతం 312.90 మిల్లీమీటర్లు. 2016 ఆగస్టులో 0.69శాతం వర్షపాతం తక్కువగా నమోదవ్వగా, నవంబర్‌లో 1.53శాతం తక్కువగా నమోదైంది. ఈ ఏడాది కురిసిన వర్షాలు ఈ పరిస్థితిని పూర్తిగా మార్చేశాయి. కొంతలో కొంత వరకు ఉత్తమం అనిపించాయి.

ఈ ఏడాదిలో జూలై నెలాఖరు నాటికి జిల్లాలో 376.80 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అంటే సాధారణ వర్షపాతం కంటే ఇది 20.40 మిల్లీమీటర్ల ఎక్కువ. దీంతో కాలువలు, చెరువుల్లోకి నీరు చేరింది. దీనికితోడు జిల్లాలో ఇంకుడుగుంతలను విరివిగా ఏర్పాటు చేయడంతో చాలా వరకు వర్షపునీరు భూమిలోకి చేరింది. వీటి ఫలితంగా భూగర్జ జలాలు 1.51 మీటర్లకు చేరాయి.


ముసునూరుకు (చింత)లపూడి

జిల్లాలో భూగర్భ జలాల విషయంలో దారుణమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది ముసునూరు మండలం. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో వంద ప్రాంతాల్లో భూగర్భ జలాలు గణనీయంగా పడిపోయాయి. వాటిలో ముసునూరు మండలం ఒకటి. ఇక్కడ భూగర్భ జలాలు 100 నుంచి 200 అడుగుల కిందికి పడిపోయాయి.

ఇక్కడ గుక్కెడు నీళ్ల కోసం వందల అడుగుల లోతుకు బోర్లు వేసుకుంటేనే గానీ నీళ్ల చుక్కలు పైకి రాని పరిస్థితి. ఈ మండలానికి కృష్ణా జలాలను ప్రవహింప చేయడానికి వేంపాడు మేజర్ కాలువను ముప్పై ఏళ్ల క్రితం తవ్వారు. నాగార్జునసాగర్ నుంచి నీరు రాకపోవడంతో ఈ కాలువ తవ్వకాలకే పరిమితమైంది. ముసునూరు మండలంలోని జలాల చింతకు చింతలపూడి ఎత్తిపోతల పథకమే పరిష్కారమని ప్రభుత్వం భావిస్తోంది. దీని ద్వారా గోదావరి జలాలను తీసుకొస్తే చాలా వరకు సాగు, తాగునీటి సమస్య పరిష్కారమవుతుందని ప్రజలు చెబుతున్నారు. ఆగస్టు నెలలో చింతలపూడి ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

బదిలీలలు!

- కనిపించడం లేదు.. వినిపించడం లేదట!
- 40శాతం అంగవైకల్యాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ బదిలీలు
- ప్రిఫరెన్షియల్ కేటగిరి కోసం ఉపాధ్యాయులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు
- తప్పుడు సర్టిఫికెట్లు పుట్టించిన 300 మంది!
- గుంటూరు సమీపంలోని ఉపాధ్యాయులే అక్రమాలకు ఆద్యులు!



గుంటూరు(విద్య):

- ఆయన రోడ్డు మీద బండి మీద వెళ్ళేటప్పుడు 60 కిలో మీటర్ల వేగంతో వెళ్తాడు. బదిలీ విషయానికి వచ్చేసరికి తనకు దీర్ఘదృష్టిలోపం ఉందంటూ పత్రాలు తీసుకువచ్చారు.
- మరో ఉపాధ్యాయుడుకి నిన్న మొన్నటివరకు రెండు చెవులు బాగానే పనిచేశాయి.. బదిలీల విషయం వచ్చేసరికి మాత్రం తనకు 40శాతం వినికిడి లోపం ఉందంటూ ఉందంటూ తప్పుడు ధ్రువీకరణ పత్రాలు తీసుకువచ్చారు.
- మరో ఉపాధ్యాయుడు తన తల్లిదండ్రులకు మానసిక సమస్యలు ఉన్నాయంటూ సర్టిఫికెట్ తెచ్చారు.

ఇలా ఒకటి కాదు రెండు కాదు.. వందల సంఖ్యలో ఉపాధ్యాయులు తమకు దృష్టి, చెవుడు అంటూ సర్టిఫికెట్లు తీసుకుని వచ్చి ప్రిఫరెన్సియల్ కేటగిరిలో బదిలీ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం జీవో నెంబర్ 50 ద్వారా 40శాతం అంగవైకల్యం ఉన్న వారు ప్రిఫరెన్షియల్ కేటగిరిలోకి వస్తారని జారీ చేసిన ఉత్తర్వులు అత్యధిక మంది దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. మూడు రోజుల నుంచి జరుగుతున్న ఎస్టీటీ(సెకండరీ (గ్రేడ్ టీచర్స్) బదిలీల్లో ఈ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఏకంగా 300 మందికిపైగా ఉపాధ్యాయులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు తెచ్చుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో సూదర ప్రాంతాల్లో ఎన్నో సంత్సరాల నుంచి పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కోరుకున్న ప్రాంతంలో పోస్టింగ్ రాక మానసిక వేదన అనుభవిస్తున్నారు. జిల్లాలో 3,500పైగా ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. ఆయా స్కూల్స్‌లో పనిచేసే దాదాపు 4,500మంది ఉపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీ కావాల్సిఉంది. బదిలీలకు ముందే ప్రత్యేక కేటగిరీ సర్టిఫికెట్లపై కలెక్టర్ స్థాయిలో ఫిర్యాదులు రావడంతో ఆయన వెంటనే స్పందించి 70శాతం అంగవైకల్యం ఉన్న వారి సర్టిఫికెట్లపై విచారణకు ఆదేశించారు. దీంతో అనేకమంది తమ ధ్రువీకరణ పత్రాలను వాసస్ తీసుకున్నారు. దీని తరువాత వచ్చిన జీవో నెంబర్ 50ని అడ్డుపెట్టుకుని పలువురు భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

ప్రాధాన్యం ఎందుకంటే..

ప్రిఫరెన్సియల్ కేటగిరిలో ఉన్న ఉపాధ్యాయుల్ని ముందుకు కౌన్సెలింగ్‌లో పిలుస్తారు. దీంతో వారు మంచి ప్రాంతాల్లోని స్కూల్స్‌లో పోస్టులు కోరుకుంటారు. తరువాత వచ్చే వారికి ఇటువంటి అవకాశం ఉండదు. ఈ తప్పుడు ధ్రువీకరణ పత్రాలు పెట్టినవారివల్ల ప్రధానంగా దాచేపల్లి, వినుకొండ, బొల్లాపల్లి, అచ్చంపేట, పల్నాడులోని మారు మూల ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయులు నష్టపోయారు.

ఆ పది మండలాల వారే చక్రం తిప్పుతున్నారా?

బదిలీ కౌన్సిలింగ్‌లో ప్రతిసారి గుంటూరు సమీపంలోన పది మండలాల ఉపాధ్యాయులు చక్రం తిప్పుతారనే ఆరోపణలు ఉన్నాయి. వారు ప్రభుత్వ ఆస్పత్రిలో సిబ్బందిని మేనేజ్ చేసి తప్పుడు ధ్రువీకరణ పత్రాలు తెచ్చుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వాటిని కౌన్సెలింగ్ చూపి గుంటూరు సమీపంలోని పెదకాకాని, తాడికొండ, తుళ్ళూరు, అమరావతి, వట్టిచెరుకూరు,తాడేపల్లి, మేడికొండూరు, చేబ్రోలు, పత్తిపాడు, గుంటూరు రూరల్ ప్రాంతాల్లోని స్కూల్స్‌కు బదిలీ అయ్యేలా ముందస్తు ప్రణాళిక చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలా ఆ పది మండలాల్లో మొత్తం 1,500 మంది ఉపాధ్యాయులు సిండికేట్‌గా మారి ఇతర ప్రాంతాల నుంచి ఉపాధ్యాయుల్ని ఆయా మండలాలకు రాకుండా అడ్డుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కొసమెరుపు ఏమిటంటే ఓ ఉపాధ్యాయ సంఘం నేత తనకు చూపు బాగా లేదని, మరొక ఉపాధ్యాయ సంఘం నాయకురాలు తనకు వినపడటం లేదని సర్టిఫికెట్లు తెచ్చుకుని ప్రిఫరెన్షియల్ కేటగిరిలో బదిలీ అయినట్లు ఆరోపణలు ఉన్నాయి.

సంఘాల ఆందోళనను పట్టించుకునే వారేరి.....

ఉపాధ్యాయుల బదిలీ కౌన్సిలింగ్‌లో భాగంగా ప్రత్యేక కేటగిరి(ప్రిఫరెన్షియల్ కేటగిరి బదిలీపై ఉపాధ్యాయ సంఘాలు అభ్యంతరావు వ్యక్తం చేశాయి. ప్రిఫరెన్షియల్ కేటగిరిలో చేరడానికి 40శాతం అంగవైకల్యం కలిగి ఉండవచ్చు అని ఇచ్చిన సడలింపు కారణంగా నిజమైన అర్హులు నష్టపోయారని సంఘాల నేతలు ఇప్పటికే ఫిర్యాదు చేశారు. కౌన్సిలింగ్‌కు సిద్ధం అయిన సమయంలో జీవో నెంబర్ 50 విడుదల చేసి ఈ అవకాశం కల్పించారని పేర్కొన్నారు. దీన్ని అదనుగా చేసుకుని కొంతమంది దళారులు సర్టిఫికెట్లు ఇప్పించారని ఆరోపించారు. ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.10వేల నుంచి రూ.15వేలు వసూలుచేశారని పేర్కొన్నారు. ప్రాధాన్యం సర్టిఫికెట్లులో ఉన్న లోపాలను నిగ్గుతేల్చాలని, అనర్హతలు ఉండి నష్టపోయిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఆదివాసీల ఆరోగ్యానికి రక్ష

● గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించడమే లక్ష్యం
● 565 గిరిజన పాఠశాలలో హెల్త్ వాలంటీర్లను నియామకం ● సాంఘిక, గిరిజన శాఖ మంత్రి నక్కా ఆనందబాబు




కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, యాప్‌ను విడుదల చేస్తున్న మంత్రి నక్కా ఆనందబాబు, చిత్రంలో ఎమ్మెల్యే మోదుగుల, ఎమ్మెల్సీ రామకృష్ణ

ఆంధ్రజ్యోతి, గుంటూరు : రాష్ట్రంలో ఆదివాసీల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని సాంఘిక, గిరిజన శాఖ మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గిరిజన గురుకుల పాఠశాలలో 'ఆదివాసీల ఆరోగ్యం' ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గుంటూరులోని ఏటీ అగ్రహారం 13వలైనులోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం ఈ కార్యక్రమానికి సంబంధించిన 'స్పర్శ్' మొబైల్ యాప్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సరైన వైద్యం, పోషకాహారం, పరిశుభ్రమైన పరిసరాల అందజేయడం ఆదివాసీ ఆరోగ్యం కార్యక్రమం లక్ష్యమన్నారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు జరిపి వారిలో తీవ్రమైన వ్యాధులు, జబ్బులు ఉన్న వారికి ఆసుపత్రులలో మెరుగైన సదుపాయాలు అందజేయడం, పౌషకాహార లోపంతో బాధపడే విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారం, రోజు మందులు అందజేస్తున్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్రంలో సుమారు 565 గిరిజన పాఠశాలలో హెల్త్ వాలంటీర్లను నియమించి వారి ద్వారా విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు, పోషక విలువలతో కూడిన ఆహారం అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

రోజు సంబంధిత హెల్త్ వాలంటరీ పర్యవేక్షించి వారి యొక్క సమాచారాన్ని 'స్పర్శ్' అను మొబైల్ యాప్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేస్తారని మంత్రి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కోన శశిధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేటు పాఠశాలలకు దీటుగా నేడు ప్రభుత్వం సంక్షేమ గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్యనందించడంతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఆదివాసిలు మౌలిక సదుపాయాలకు దూరంగా పేదరికంలో జీవనం గడుపుతున్నారని, వారిలో చదువు, ఆరోగ్య సూత్రాలపై అవగాహన పెంపొందిచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ మేథస్సు, ఆరోగ్యం రెండూ ఉంటేనే దేశం బాగుపడుతుందన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ కమిషనర్ పద్మజ, గిరిజన గురుకుల పాఠశాలల సెక్రటరి వాసు, డీఎస్పీ సరిత తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

నేడు వర్సిటీ పాలక మండలి సమావేశం

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పాలక మండలి సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు పరిపాలన భవన్‌లో జరుగుతుందని వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్ తెలిపారు. విద్య, విషయక, పరిశోధన, ఉద్యోగుల సంక్షేమానికి అవసరమైన అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

సమావేశంలో చర్చించే అంశాలు

పాలక మండలి సమావేశంలో చర్చించే అంశాలు ఇలా ఉన్నాయి. అందులో ప్రధానంగా గత ఏడాది మే నెలలో ఆంధ్రజ్యోతి ప్రధాన సంచికలో ఏఎన్‌యూపై ప్రచురించిన అవినీతి కథనాలపై విచారణ కమిటీ ఇచ్చిన నివేదికపై పాలక మండలి సభ్యులు చర్చించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన అప్పటి కమిటీ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ చక్రపాణి, తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య విజయలక్ష్మి, ఉన్నత విద్యామండలి డిప్యూటీ డైరెక్టర్ కృష్ణమూర్తిలు నివేదికను వర్సిటీకి అందజేశారు. ఈ నివేదికపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. నూటా, వికాస వినతి మేరకు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ జీవోలను వర్సిటీలో అమలు చేసేందుకు నిర్ణయం తీసుకోనున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వెలువరించిన జీవో నెంబరు 41 ప్రకారం విశ్వవిద్యాలయంలో 97 అధ్యాపక పోస్టుల భర్తీకి సంబంధిత జీవోను అడాప్ట్ చేయనున్నారు. ఆర్కిటెక్చర్, హిస్టరీ విభాగంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంట్రాక్టు అధ్యాపకులు డాక్టర్ పి.సుధాకర్, కిరణ్‌కుమార్‌లపై ఇచ్చిన ఆచార్య జయశ్రీ నివేదికను పాలక మండలి ముందు ఉంచనున్నారు. ఇటీవల వర్సిటీలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన ఉద్యోగుల స్థానంలో వారి కుటుంబసభ్యులతో కారుణ్య నియామకాలు పాలక మండలి ఆమోదం తెలుపనుంది. వైద్యాధికారి కాంట్రాక్టు ప్రాతిపదికన వేతనాలు చెల్లింపు, వర్సిటీకి అవసరమైన వాహనాల కొనుగోలు, అనుబంధ ఒంగోలు కేంద్రంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సమావేశంలో వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్, రెక్టార్ ఆచార్య కేఆర్‌ఎస్ సాంబశివరావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్, పాలక మండలి సభ్యులు హాజరుకానున్నారు.

నేడు సీఆర్డీయే ఈసీ సమావేశం

ఆంధ్రజ్యోతి, అమరావతి: ఏపీసీఆర్డీయే ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ) సమావేశం బుధవారం జరగనుంది. వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయ సముదాయంలో నిర్వహించనున్న ఈ మీటింగ్‌లో రాజధానికి సంబంధించిన వివిధ కీలక ప్రాజెక్టులపై నిర్ణయాలు తీసుకుంటారని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగే సీఆర్డీయేపై సమీక్షా సమావేశం అనంతరం ఈ భేటీ జరగనుంది.

దుర్గగుడి అభివృద్ధికి
రూ.రెండు కోట్ల విరాళం
ప్రకటించిన అజ్ఞాత భక్తుడు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: విజయవాడ దుర్గగుడి అభివృద్ధి పనులకు ఒక అజ్ఞాత భక్తుడు రూ.రెండు కోట్ల విరాళాన్ని ప్రకటించినట్లుగా దేవస్థానం వర్గాలు మంగళవారం తెలిపాయి. ఈ భక్తుడు తన పేరుగాని, ఊరుగాని చెప్పలేదంటున్నారు. ఆలయంలో జరుగుతున్న పనులను పరిశీలించి, దేనికి ఎంత వ్యయం అవు తుందన్న దానిపై అంచనా వేసి సుమారు రూ.రెండు కోట్లు తన వంతు విరాళంగా ఇస్తానని ప్రకటించినట్లుగా సమాచారం.

ఎన్నికలలోపు జగన్ జైలుకే..
ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న

ఆంధ్రజ్యోతి, విజయవాడ: ఎన్నికలలోపు వైఎస్ జగన్ జైలుకు వెళ్ళడం ఖాయమని ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న స్పష్టం చేశారు. విజయవాడలోని ప్రభుత్వ అతిథి గృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ జగన్‌కు అధికార దాహం ఎంత ఉందో అర్థమవుతోందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఎవరైనా ప్రజల బాగుకోరి వర్షాలు పడాలని, ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని కోరుకుంటారని, కానీ జగన్ తాను సీఎం కావాలని రెండు సంవత్సరాలపాటు యాగాలు చేయించనుండడం చూస్తే హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ సీఎం కావాలని పగటి కలలు కంటున్నారని, ఆ కల నెరవేరకముందే ఎన్నికల నాటికి ఆయన జైలు ఊచలు లెక్కించనున్నారని తెలిపారు. ఓట్ల కోసం బైబిల్ పట్టుకోవడం, సీఎం కావడం కోసం యాగం చేయడం చూస్తుంటే ఎంతో హాస్యంగా ఉందని తెలిపారు. రోజా కూడా అవగాహన లేకుండా ఇష్టానుసారం మాట్లాడుతున్నారని తెలిపారు. ప్రజలను మభ్యపెట్టడానికి అసత్య ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. తండ్రి చనిపోతే కన్నీళ్ళు పెటుకోని జగన్, పట్టిసీమ నీళ్ళు వస్తుంటే కంటినీరు పెట్టుకుంటున్నారని తెలిపారు. జగన్‌పై ఉన్న కేసులపై త్వరగా తీర్పు ఇవ్వాలని కోరుతూ, సుప్రీంకోర్టు ముఖ్య న్యాయమూర్తికి త్వరలో లేఖ రాస్తామని తెలిపారు. జగన్‌కు రాజకీయ గురువు కేసీఆర్ అని, ఆయన ఎన్ని సర్వేలు చేయించినా టీడీపీ గెలుపు ఖాయమని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రిని తప్పుదోవ పట్టిస్తున్నారు

● ఒకటి అర క్రీడలు, క్రీడాకారులకే ప్రోత్సాహకాలు
● పూజారి శైలజ, నీలంశెట్టి లక్ష్మీని ప్రభుత్వం ఆదుకోవాలి
● గోపీచంద్, ఎల్వీ సుబ్రహ్మణ్యం మాటకే ప్రాధాన్యం
● ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ ట్రెజరర్ కేపీ రావు



కేపీ రావు

ఆంధ్రజ్యోతి, విజయవాడ/లబ్బీపేట స్పోర్ట్స్: క్రీడా రంగంపై తప్పుడు సమాచారంతో ముఖ్యమంత్రిని తప్పుదోవ పట్టిస్తున్న వారి ఆటలు చెల్లవని, ఇదే కొనసాగితే ప్రత్యక్ష పోరాటానికి కూడా సిద్ధమేనని ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ ట్రెజరర్ కేపీ రావు అన్నారు. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. రాష్ట్రంలోని పలు క్రీడల్లో ఎంతోమంది క్రీడాకారులు ప్రతిభను చాటుతున్నా.. కేవలం ఒకటీ, అర క్రీడలకు సంబంధించిన వారికి మాత్రమే ప్రోత్సాహకాలు అందిస్తున్నారని, అందుకు పూజారి శైలజ, నీలంశెట్టి లక్ష్మిలే నిదర్శనమని పేర్కొన్నారు. గోపీచంద్ అకాడమీకి రూ. 15 కోట్ల స్థలాన్ని ప్రభుత్వం అందిస్తుందని, వారికి స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎల్వీ సుబ్రహ్మణ్యం క్షేత్రస్థాయిలో సహకారం అందిస్తున్నారని ఆరోపించారు. మిగిలిన క్రీడలకు రూ.3 కోట్ల చొప్పునయినా సహకారం అందిస్తే మరిన్ని పతకాలు సాధిస్తారని అభిప్రాయపడ్డారు. గోపీచంద్ కంటే సీనియర్ శిక్షకులు రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నారని, వారందరినీ ప్రోత్సాహించాలని కోరారు. కబడ్డీ క్రీడ నేడు ఈ స్థాయిలో ప్రచారం పొందడానికి తానే కారణమన్నారు. అన్ని క్రీడా సంఘాల్లో వయసు మళ్లిన వాళ్లు కూడా స్వచ్ఛందంగా పదవుల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఒలింపిక్ అసోసియేషన్ పేరున కొంతమంది వ్యక్తులు చేసిన మోసాలపై తాను హైకోర్టుకు వెళ్లగా, నకిలీ పాన్ కార్డులను రుజువులుగా చూపించడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. దానిపై హైకోర్టు సీరియస్ అవుతూ పది రోజుల్లో పూర్తి నివేదికను అందించాల్సిందిగా ఇన్‌కం ట్యాక్స్ శాఖను ఆదేశించింది. అలాంటి అసోసియేషన్‌కు ఎంపీ గల్లా జయదేవ్ సహకారమందించడం దురదృష్టకరమన్నారు.

కృష్ణా జిల్లా నూతన ఒలింపిక్ కమిటీ ఎన్నిక

సమావేశంలో భాగంగా జిల్లా ఒలింపిక్ కమిటీ ఎంపిక జరిగింది. కమిటీ సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి. అధ్యక్షుడిగా యలవర్తి శ్రీనివాస్, సెక్రటరీగా బి.శివరావు, ట్రెజరర్‌గా బి.సుగుణరావు, ఉపాధ్యక్షుడిగా జె.వెంకటేశ్వర్రావు తదితరులను ఎంపికచేశారు.

సమస్యలను పరిష్కరించండి
లింగాయపాలెం రైతుల డిమాండ్

తుళ్లూరు: రైతుల సమస్యలు పరిష్కారం అయ్యాకే భూసేకరణపై సదస్సులు నిర్వహించాలని లింగాయపాలెం రైతులు కోరారు. మంగళవారం లింగాయపాలెం లాండు పూలింగ్ కార్యాలయంలో భూ సేకరణపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గ్రామ కంఠాలు, భూ విస్తీర్ణ సమస్యలు తేల్చాలన్నారు. లాండ్ పూలింగ్‌కు రెండు సర్వే నెంబర్లలో భూమిని తీసుకొని ఒక సర్వే నెంబర్ భూమికే కౌలు ఇస్తామంటున్నారని చెనుమోలు శ్రీనివాసరావు అనే రైతు వాపోయాడు. రైతుల అభ్యంతరాలను మినిట్‌బుక్‌లో నమోదు చేయాని డీసీ ఉమాదేవిని రైతులు కోరారు. అభ్యంతరాలను నమోదు చేసుకొని తర్వాత మినిట్‌బుక్‌లో నమోదు చేసి ఉన్నతాధికారులకు విన్నవిస్తామని ఆమె రైతులకు చెప్పారు. రైతులు పట్టుపట్టడంతో సమావేశాన్ని వాయిదా వస్తున్నట్లు ప్రకటించారు. రైతు నాయకులు అనుమోలు గాంధీ, చంద్రశేఖర్, వెంగళరెడ్డి, తహసీల్దార్ శివరామమూర్తి పాల్గొన్నారు.

ఎల్‌వీ ప్రసాద్ ఆస్పత్రికి దుర్గగుడి స్థలం!

ఆంధ్రజ్యోతి, విజయవాడ: విజయవాడకు సమీపంలోని తాడిగడపలో ఉన్న ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థాన దత్తత దేవాలయానికి సంబంధించిన సుమారు ఐదెకరాల భూమిని లీజుకు ఇచ్చే విషయాన్ని త్వరగా పరిష్కరించాలని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించినట్లుగా తెలిసింది. క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఓ సమావేశంలో ఈ విషయంపై అధికారులను ఆరా తీశారు. దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి పోరంకిలో సీతారామచంద్రస్వామి దత్తత ఆలయానికి చెందిన ఐదు ఎకరాల భూమిని 33 ఏళ్లపాటు ఏడాదికి ఒక ఎకరాకు రెండున్నర లక్షల చొప్పున లీజుకు ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నారు. దీనికి సంబంధించిన డాక్యుమెంట్లలో సాంకేతికంగా ఇబ్బంది తలెత్తడంతో చాలా నెలలుగా ఇది పెండింగులో పడింది.



స్వామివారి పూజలో భక్తులు

హనుమాన్ ఆలయానికి భక్తుల తాకిడి

హనుమాన్‌జంక్షన్: శ్రావణ మంగళవారం కావడంతో ప్రసిద్ధి చెందిన అభయాంజనేయస్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామున నుంచే దేవాలయానికి భక్తుల తాకిడి పెరిగింది. శ్రావణ మంగళవారం సందర్భంగా దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు మారేపల్లి సీతారామానుజాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏలూరుకు చెందిన అడ్వకేట్ మంచినపల్లి శ్రీనివాస్ స్వామివారికి గజమాల వేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా చైర్మన్ పి. రామారావు స్వీయ పర్యవేక్షణ నిర్వహించారు.

స్వామివారిని దర్శించుకున్న మంత్రి ఆనందబాబు



స్వామివారిని మంగళవారం ఉదయం మంత్రి నక్కా ఆనంద్‌బాబు దర్శించుకున్నారు. విజయవాడ నుంచి పశ్చిమగోదావరి జిల్లా వెళుతూ మార్గ మధ్యలోని జంక్షన్‌లో ఆయన కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆయనకు జంక్షన్‌లో స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు అట్లూరి రమేష్, దేవాలయం చైర్మన్ పావు లూరి రామారావు, సుంకర సతీష్, పెదపాడు జడ్పీటీసీ సభ్యురాలు కూరపాటి మార్తమ్మ, సర్పంచ్ కొత్తూరి రంగమ్మ, ఎంపీపీ మోరు శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

సివిల్ అసిస్టెంట్, సర్జన్ల పోస్టులకు

కౌన్సెలింగ్ నేడు

(ఆంధ్రజ్యోతి,విజయవాడ)

సివిల్ అసిస్టెంట్, సర్జన్ల పోస్టుల నియామకంపై వివాదం తలెత్తడంతో వాయిదా పడిన కౌన్సెలింగ్‌ను తిరిగి బుధవారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం జరిగిన కౌన్సెలింగ్ తతంగంపై ప్రభుత్వ వైద్యుల సంఘం అభ్యంతరం తెలియజేసింది. ఇదే విషయాన్ని మంత్రి కామినేని శ్రీనివాస్‌కు కూడా తెలియజేశారు. ఈ మేరకు మంత్రి, ఉన్నతాధికారుల నుంచి సానుకూల స్పందన రావడంతో తిరిగి కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం 10.30 నుంచి కౌన్సెలింగ్ జరగనుంది. ఇతర స్పెషాలిటీలకు సంబంధించి మధ్యాహ్నం నుంచి గొల్లపూడిలోని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కార్యాలయంలో కౌన్సెలింగ్ జరుగుతుందని ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమం డైరక్టర్ అరుణకుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

దుర్గగుడి మూసివేత 7న

వన్‌టౌన్ : చంద్రగ్రహణం సందర్భంగా ఈ నెల ఏడున దుర్గామల్లేశ్వరస్వామి ఆలయం మూసివేయనున్నట్లు ఆలయ ఈవో ఎ.సూర్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రావణ శుద్ధపౌర్ణమి 7వ తేదీ రాత్రి 10.50 నుంచి రాత్రి 12.52 నిమిషాల వరకు చంద్రగ్రహణం ఏర్పడుతున్న సందర్భంగా ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయం మూసివేయనున్నట్లు ఈవో పేర్కొన్నారు. అందులో భాగంగా సోమవారం అమ్మవారికి మహానివేదన జరిపిన అనంతరం నుంచి రాత్రి మూడు గంటల వరకు ఆలయం మూసివేయనున్నారు. ఆలయ శుద్ధి, అమ్మవారి సంప్రోక్షణ అనంతరం ఎనిమిదవ తేదీ ఉదయం నుంచి భక్తులకు సర్వదర్శనం ఏర్పాటు చేయనున్నట్లు ఈవో పేర్కొన్నారు.

ప్రభుత్వ ధరకే ఇసుక రవాణా చేయాలి

విజయవాడ: ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇసుక రవాణా చేయాలని జేసీ గంధం చంద్రుడు సూచించారు. క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఇసుక లారీ యజమానులు, లారీ ఓనర్సు ఆసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇసుక వినియోగదారుల నుంచి అధికంగా రవాణా చార్జీలు వసులు చేస్తున్నట్లు అభియోగాలు రాకుండా చూడాలన్నారు. ఇసుక రవాణాకు సంబంధించి లారీ యజమానికి ప్రభుత్వ పరంగా న్యాయం జరిగే విధంగా సహకారం అందించడం జరుగుతుందన్నారు. ప్రతీ లారీ రోజుకు నాలుగు ట్రిప్‌లు వేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సాగునీరు ఆగింది.. ఆనందం ఆవిరైంది

- అయోమయంలో రైతన్న
- ఏలూరు కాల్వకు నీరు విడుదల చేయాలని వినతి



తగ్గుముఖం పట్టిన ఏలూరు కాలువ

హనుమాన్‌జంక్షన్: ఈ ఏడాది ఖరీఫ్‌కు జూన్‌లోనే పట్టిసీమద్వారా సాగునీరు విడుదలవడంతో ఆనందం వ్యక్తం చేసిన రైతాంగానికి కొద్దికాలంలోనే సాగునీరు ఆగిపోవడంతో ఆనందం ఆవిరైంది. సాగుపై ఆందోళనలో పడ్డారు. ఏలూరు కాలువ కింద ఆయకట్టు రైతన్నలు సాగునీటికోసం ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏలూరు కాలువ కింద బాపులపాడు మండలంలో 6,380 హెక్టార్లలో వరి సాగవుతోంది. ఈ ఏడాది ఇప్పటికే మూడు వేల హెక్టార్‌లలో వరినాట్లు పూర్తయ్యాయి. మెట్టప్రాంతంలో 800 హెక్టార్లు ఉండగా, అక్కడ కూడా కొంతమేరకే వరినాట్లు పూర్తయ్యాయి. గోదావరి జలాలను పట్టిసీమద్వారా కృష్ణాడెల్టాకు విడుదల చేయడంతో ఏలూరుకాలువకు కూడా నీరు విడుదల చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు కాలువకు నీటి సరఫరా నిలిపివేశారు. దీంతో పంటకాలువలకు నీరు అందని పరిస్థితి ఏర్పడింది. కాకులపాడు చానల్ కింద వందలాది ఎకరాల రైతాంగం నారుమళ్లు పోసుకుని నాట్లకు సిద్ధంగా ఉన్నారు. కాలువకు నీరు తగ్గించడం, వర్షాలు కురవకపోవడంతో రైతులు కాలువ నీటికోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నారుమళ్లు ముదరకముందే నీరు సక్రమంగా అందించాలని రైతాంగం కోరుతోంది. ఇతర కాలువలతో సంబంధం లేకుండా ఏలూరు కాలువకు కనీసం వెయ్యి క్యూసెక్కుల నీరు విడుదల చేయాలని ఏపీ రైతు సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. గత ఏడాది సాగునీటి సరఫరా లేకపోవడం వల్ల ఏలూరు కాలువ కింద బాపులపాడు మండలంలో వరిపంటకు రైతులు స్వస్తి చెప్పారు. సాగునీటి సరఫరా నిలిపివేతతో రైతాంగం అయోమయంలో పడింది.

దుర్గా ఫ్లైవోవర్ పనులు వేగంగా సాగాలి

కలెక్టర్ బి.లక్ష్మీకాంతం



ఫ్లైవోవర్ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

విజయవాడ: దసరా ఉత్సవాలకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా దుర్గా ఫ్లై వోవర్ పనులు శరవేగంగా సాగాలని సంబంధిత సోమా కంపెనీ కాంట్రాక్టర్ ప్రతినిధులను కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆదేశించారు. భవానీపురం సమీపంలో జరుగుతున్న ఫ్లైవోవర్ నిర్మాణం పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన సోమా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతూ నిర్మాణం పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కూలీలను అధిక సంఖ్యలో తీసుకొని 24 గంటలు పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దసరా ఉత్సవాల సమయంలో భక్తుల తాకిడిని దృష్టి ఉంచుకొని నిర్మాణంలో ప్రధాన పనులను త్వరగతి న పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రణాళిక బద్ధంగా పనులు పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఫ్లై వోవర్ పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నా రని, పనుల నిర్వహణలో అశ్రద్ధను సహించ నన్నారు. రాజధాని అమరావతికి ప్రతిష్టాత్మకంగా నిలిచే విధంగా దుర్గా ఫ్లైఓవర్ నిర్మాణం జరగాలని సూచించారు. ఆర్డీవో ఎస్.హరీష్, సోమా కంపెనీ ఇంజనీర్లు ఆయన వెంట పాల్గొన్నారు.

తప్పులు లేకుండా రిటర్న్ దాఖలు చేయాలి

జీఎస్టీపై అవగాహనా సదస్సులో సీఏ రవికిషోర్



సదస్సులో ప్రసంగిస్తున్న సీఏ రవికిషోర్, హాజరైన అకౌంటెంట్లు, పన్ను సలహాదారులు

(ఆంధ్రజ్యోతి,విజయవాడ)

జీఎస్టీ విధానంలో రివర్స్ చార్జ్ మెకానిజంపై అకౌంటెంట్లకు, పన్ను సలహాదారులకు అవగాహన అవసరమని చార్టర్డ్ అకౌంటెంట్ రవికిషోర్ చెప్పారు. ఎంబీవీకే భవన్‌లో జిల్లా అకౌంటెంట్లు, పన్ను సలహాదారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జీఎస్టీపై అవగాహనా సదస్సు జరిగింది. ఈ సదస్సులో రవికిషోర్ మాట్లాడుతూ ఈ విధానంలో రివర్స్ చార్జ్ మెకానిజంపై పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. వాస్తవంగా ఈ మెకానిజం ఇంతకుముందు కూడా ఉందని, అయితే దీనిని ఇప్పుడు విడదీశారని చెప్పారు.

ఇందులో ముఖ్యమైన విషయం చార్టర్డ్ అకౌంటెంట్ రూ. పదివేలు ఫీజు తీసుకుంటే దానిపై పడిన జీఎస్టీ పన్నును కూడా ఎస్సెస్పీ నుంచే వసూలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. వాస్తవంగా గత రెండు మూడు రోజులుగా సర్వీస్ ప్రొవైడర్లు పనిచేయని కారణంగా రిటర్న్‌లు దాఖలు చేయలేని పరిస్థితి ఉందని, అయితే అకౌంటెంట్లు రిటర్న్‌లు అప్‌డేట్ చేసుకుని సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇప్పుడు రిటర్న్‌లు దాఖలు తప్పులు లేకుండా చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. వాస్తవంగా చెప్పాలంటే దేశవ్యాప్తంగా ఒక నెలలో మూడువందల కోట్ల మందికి సంబధించిన రిటర్న్‌లను అప్‌లోడ్ చేయడానికి సర్వీస్ ప్రొవైడర్లు కూడా తమ సామర్థ్యాన్ని ఇంకా పెంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రతి ఒక్క పన్ను చెల్లింపుదారుడు సరైన సమయంలో పన్నులు చెల్లించాలని తెలిపారు. టాలీ సంస్థకు చెందిన సుబ్బారావు, సంఘం ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం అవగాహన

తల్లి పాల వారోత్సవాల్లో మంత్రి దేవినేని ఉమా



ర్యాలీని ప్రారంభిస్తున్న మంత్రి దేవినేని ఉమా. పక్కన ర్యాలీలో పాల్గొన్న వైద్యులు, నర్సులు తదితరులు

గాంధీనగర్ : తల్లిపాల ప్రాముఖ్యత తెలియజేసే అవగాహన కార్యక్రమాలు కేవలం వారం రోజులే కాకుండా ఏడాది పొడవునా నిర్వహించాలని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. అఖిల భారత పిల్లల వైద్య నిపుణుల మండలి జిల్లా శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో మంగళవారం జరిగాయి. దేవినేని ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ఇంత మంచి కార్యక్రమాన్ని చేస్తున్న పిల్లల వైద్య నిపుణుల మండలిని అభినందించారు. తల్లిపాల కంటే, డబ్బా పాలే శ్రేష్ఠమైనవని ప్రచారం చేసుకుంటున్నారని, ఈ విషయాన్ని ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై సోషల్ మీడియా ద్వారా కూడా విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. బిడ్డలకు వంద శాతం తల్లి పాలు ఇచ్చే విధంగా గ్రామీణ, పట్టణ, మెట్రో నగరాల్లో ప్రచారం నిర్వహించాలని కోరారు. మెడికల్ అసోసియేషన్ హాల్ నుంచి పాత ప్రభుత్వా సుపత్రికి బయలుదేరిన ర్యాలీని మంత్రి ఉమా ప్రారంభించారు. డాక్టర్లు సాయిప్రసాద్, మల్లికార్జున రావు, వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ, శ్రీదేవి, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచానికి నవ్యాంధ్ర ప్రతిష్ఠను చాటాలి

విద్యార్థులతో డీజీపీ సాంబశివరావు



డీజీపీకి వినతి పత్రం ఇస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నేతలు

విజయవాడ: విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటమాడుతున్న ర్యాగింగ్ భూతాన్ని నిరోదించి ర్యాగింగ్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని డీజీపీ సాంబశివరావు అన్నారు. కళాశాలల్లో, యూనివర్సిటీల్లో ఈవ్‌టీజింగ్ నిరోధక కమిటీలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు డీజీపీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యామండలి, విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లతో చర్చించి ర్యాగింగ్ నిరోధక కమిటీల ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. టీఎన్ఎస్ఎఫ్ బాధ్యతగా ర్యాగింగ్‌పై పోరాటం చేయడం అభినందనీయమన్నారు. కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ సెమినార్లు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహకమం చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో పోలీసు శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ర్యాగింగ్ నిరోధక చట్టం-పర్యావసానాలు పేరిట చర్చాగోష్ఠి నిర్వహించి విద్యార్థుల్లో చైతన్యం తీసుకురానున్నట్లు తెలిపారు. టీఎన్ఎస్ఎఫ్ జాతీయ సమన్వయ కమిటీ సభ్యులు ఆలూరి రాజేష్, కృష్ణా, గుంటూరు జిల్లా నేతలు నూతలపాటి నాగభూషణం, సాకిరి చైతన్య, రాష్ట్ర నాయకులు సాయిశ్రీకాంత్, క్రాంతి, రవికిరణ్ డీజీపీని కలిసిన వారిలో ఉన్నారు.

సహకార బ్యాంకులో పారదర్శకంగా నియామకాలు

సీఈవో కేఎస్ సుబ్రహ్మణ్యం

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : జిల్లా సహకార కేంద్ర బ్యాంకు స్టాఫ్ అసిస్టెంట్ల నియామకాలు పారదర్శకంగా నిర్వహిస్తామని సీఈవో కె.ఎస్ సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక కేడీసీసీ బ్యాంకులో మంగళవారం విలేకరుల సమావేశంలో సీఈవో మాట్లాడుతూ, 40 స్టాఫ్ అసిస్టెంట్ల పోస్టులు భర్తీకి ఇటీవల నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. వీటిలో 30 పోస్టులు ఓపెన్ కేటగిరిలో భర్తీ చేస్తామని మిగిలిన పది పోస్టులు పీఏసీఎస్‌లో పనిచేసే వారికి రిజర్వు చేశామన్నారు. గత నెల 18 నుంచి 29 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ జరిగిందన్నారు. ఐబీపీఎస్ ద్వారా నియామక ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ పోస్టులు ఇప్పిస్తామంటూ దళారులు చేసే ప్రచారాన్ని నమ్మ వద్దని హితవు పలికారు. అక్కడక్కడా బేరసారాలు జరుగుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. అందుకనే అభ్యర్థులను అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. రిటెన్ టెస్టులో మెరిట్ ఆధారంగా అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలో పుట్టిన వారే ఈ పోస్టులకు అర్హులని అలాగే డిగ్రీ విద్యార్హత కలిగి ఉండాలని చెప్పారు. మొత్తం 3585 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో అనేక మందిని ప్రలోభ పెట్టేందుకు దళారులు ప్రయత్నిస్తున్నారని వారి మాటలు నమ్మి ఎవరూ మోసపోవద్దన్నారుఈ సమావేశంలో డీజీఎం (అడ్మినిస్ట్రేషన్) ప్రభాకర్, ఏజీఎం కాగిత శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్యారమ్స్ టోర్నమెంట్ 5, 6తేదీల్లో

లబ్బీపేట స్పోర్ట్స్ : జిల్లా స్థాయి క్యారమ్స్ టోర్నమెంట్ ఈ నెల 5, 6 తేదీల్లో విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలోని డి2 బ్లాక్‌లో నిర్వహిస్తున్నట్లు క్యార మ్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శివకుమార్ మంగళవారం తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారు లు ఈనెల 4వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు 94915 75055లో సంప్రదించాలన్నారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌కు ఎంపిక అవుతారని తెలిపారు. విజేతలుగా నిలిచిన వారు రాష్ట్రస్థాయిలో ఎంపిక అవుతారని తెలిపారు.

ఈసీఈలో సభ్యత్వం తీసుకోండి

● 'లకిరెడ్డి బాలిరెడ్డి' కళాశాలలో ఇంజనీరింగ్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

● ఈసీఈ స్టూడెంట్ బ్రాంచి కౌన్సిలర్ ఉమావాణి



ప్రీమియర్ లీగ్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినికి ప్రశంసా పత్రం అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు

మైలవరం : విద్యార్థులందరూ ఈసీఈ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్) విభాగంలో సభ్యత్వం తీసుకోవాలని దీని ద్వారా వివిధ ఇంజనీరింగ్ విభాగాల్లో ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ఆవిష్కరణలు, వాటి వివరాలు తెలుసుకునే అవకాశం కలుగుతుందని ఈసీఈ స్టూడెంట్ బ్రాంచి కౌన్సిలర్ డాక్టర్ ఎం. ఉమావాణి అన్నారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ బ్రాంచి ఆధ్వర్యంలో ఇంజనీర్స్ ప్రీమియర్ లీగ్‌ను మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాన్ని మెరుగుపర్చుకునేందుకు కళాశాలలో నిర్వహించే పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అప్పారావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా పాఠ్యాంశాలనే కాకుండా పలు సాంకేతిక అంశాలలో నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం ఉంటుందన్నారు. చివరగా పోటీల్లో గెలిచిన విద్యార్థులకు నగదు బహుమతులతోపాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. దీపక్‌రెడ్డి, వెంకట్రావు, శివపార్వతీలను స్టూడెంట్ బ్రాంచి కార్యనిర్వాహకా కమిటీ సభ్యులను కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాస రెడ్డి, కె. తిమ్మారెడ్డి అభినందించారు. ఈ పోటీల్లో దాదాపు 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

చౌక దుకాణాల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

విజయవాడ: విజయవాడ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న మొత్తం 36 షాపులకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరకాస్తులు కోరుతూ మంగవారం సంబంధిత అధికారులు ప్రకటన విడుదల చేశారు. నగర పరిధిలో మొత్తం 21 షాపులు వత్సవాయి మండలంలో 2, పెనుగంచిప్రోలు 1, నందిగామ 3, చందర్లపాడు 5, వీరులపాడు1, ఇబ్రహీంపట్నం 1, జీ కొండూరు 1, మైలవరం 5, విజయవాడ రూరల్ 3, పెనమలూరు 8, తోట్లవల్లూరు 1, కంకిపాడు 4 షాపుల నిర్వహణకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల పది తేదీ లోపు సబ్ కలెక్టర్ కార్యాలయానికి అర్జీలు పంపాలని తెలిపారు. 20వ తేదీన శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో రాత పరీక్ష, 21వ న ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు.

మలేరియా నివారణ చర్యలు వేగవంతం చేయండి

వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

విజయవాడ: జిల్లా వ్యాప్తంగా మలేరియా నివారణ చర్యలు వేగవంతం చేయాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. క్యాంపు కార్యాయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జక్కంపూడి కాలనీ, ఉమామహేశ్వర పురం, జి. కొండూరు, దుగ్గిరాలపాడు, తోట్లవల్లూరు, గుడపాడు గ్రామాల్లో మలేరియా కేసులు నమోదు అయినట్లు పిర్యాదులు వస్తున్న నేపథ్యంలో తక్షణమే నివారణ చర్యలు ప్రారంభించాలన్నారు. ఇంటింటికి సర్వే నిర్వహించి జ్వరంతో బాధపడుతున్న బాధితులను గుర్తించి రక్త నమూనాలు సేకరించాలన్నారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో టీవీఎస్ఎన్ శాస్త్రి, మెడికల్ ఆఫీసర్ ఆదినారాయణ పాల్గొన్నారు.

విమర్శించడం ఘన కార్యమా !

ఆచంట సునీత



విజయవాడ: విమర్శించడమే గొప్ప ఘనకార్యంలా భావిస్తూ వైసీపీ నేతలు కాలం వెళ్లదీస్తున్నారని తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల్లో భయాందోళనలు కల్పించే విధంగా వైసీపీ ఎమ్మెల్యే రోజా మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల 58 ఏళ్ల సర్వీస్‌ను 60కి పెంచి 43 శాతం ఫిట్‌మెంట్ కల్పించిన ఘనత టీడీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.

గిట్టుబాటు ధర కోసం 9న ఆందోళన

ఐద్వా రాష్ట్ర కమిటీ



మాట్లాడుతున్న రమాదేవి

ఆంధ్రజ్యోతి, విజయవాడ: రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ ఈనెల తొమ్మిదో తేదీన రాష్ట్రవ్యాప్త ఆందోళన నిర్వహిస్తున్నట్లు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ నాయకులు డి రమాదేవి, శ్రీదేవిలు వెల్లడించారు. ఎంబీవీకె భవన్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో వారిద్దరు సంయుక్తంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చౌకధరల దుకాణాలను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. ఆహార భద్రత కోసం పనిచేయాల్సిన ఆహార సంస్థకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదన్నారు. మార్క్‌ఫెడ్, నాఫెడ్ తదితర సంస్థలు కూడా రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఉపయోగపడం లేదన్నారు. చింతపండు, కందులు, శనగలు, మిర్చి తదితరాలను రైతులు కారుచౌకగా అమ్ముకునే దుస్థితి ఉందన్నారు.

నిత్యావసర సరుకుల వ్యాపారంలోకి బహుళజాతి వ్యాపారస్తులను పిలిపించి రైతులను, వినియోగదారులను కూడా కొల్లగొడుతున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా రెండువందల రైతు సంఘాలు సమస్యలు పరిష్క రించాలని కోరుతూ, ఈ నెల 9న పెద్ద ఎత్తున ఆందోళనకు పిలుపునిచ్చాయని, అవసరమైతే జైలుభరో కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని తెలిపారు.

కాలేజీల్లో కొత్తగా చేరిన విద్యార్థులను సీనియర్లు ర్యాగింగ్ పేరుతో వికృత చేష్టలకు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తుంటారు. ర్యాగింగ్ వల్ల ఎందరో విద్యార్థుల జీవితాలు నాశనం అవుతున్నాయన్న ఉద్దేశంతో సుప్రీంకోర్టు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి కఠిన చట్టాలు అమలులోకి తెచ్చింది. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడినా, వారికి సహకరించినా పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు.



ర్యాగింగ్ చేస్తే.. అంధకారమే



● కఠిన చట్టాల అమలు ● పోలీసుల ప్రత్యేక నిఘా



విజయవాడ, సెంట్రల్ : రాష్ట్రంలో ఇంజనీరింగ్ ఎంసెట్ మొదటి విడత కౌన్సిలింగ్, విద్యార్థులకు సీట్ల కేటాయింపు పూర్తయింది. ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలు కూడా ఇప్పటికే మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభించాయి. రెండో విడత కౌన్సిలింగ్ ప్రక్రియ కూడా చివరి దశకు చేరుకుంది. ఇంటర్, డిగ్రీ కళాశాలలు కూడా ప్రారంభమై నెల రోజులు గడుస్తోంది. కొత్తగా కాలేజీలకు వచ్చే విద్యార్థులను ఆదరించి అక్కున చేర్చుకోవాల్సిన సీనియర్లు ర్యాగింగ్ అనే వికృత క్రీడతో భయపెట్టే సంఘటనలు ఇంకా అక్కడక్కడా కనిపిస్తునే ఉన్నాయి. కొన్ని సంఘటనలు వెలుగు చూస్తున్నా మరికొన్ని కళాశాలల గేటు దాటి బయటకు రావడం లేదు. తెలిసీ తెలియని వయస్సులో విద్యార్థులు చేసే ర్యాగింగ్ వల్ల మనోవేధనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్న విద్యార్థులు యూనివర్సిటీ స్థాయి నుంచి పాఠశాల స్థాయి వరకూ కనిపిస్తూనే ఉన్నారు. ర్యాగింగ్ వికృత క్రీడను అంతమొందించి కళాశాలల్ని దేవాలయాలుగా మార్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది.

● ర్యాగింగ్ నిరోధక కమిటీలు...

● విద్యా సంస్థలలో ర్యాగింగ్ నిరోధానికి ప్రభుత్వం 1997 చట్టాన్ని తీసుకొచ్చింది.

● కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన సీనియర్ అధ్యాపకులతో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు చేసి క్యాంపస్‌తో పాటు హాస్టల్, క్యాంటీన్లలో ఎక్కడా ర్యాగింగ్‌కు అవకాశం లేకుండా పర్యవేక్షించాల్సి ఉంటుంది.

● ఏ విద్యార్థి అయినా తాను ర్యాగింగ్‌కు గురయ్యానని ఫిర్యాదు చేసిన పక్షంలో తక్షణమే కాలేజీ యాజమాన్యం ఆ ఘటనపై స్పందించాల్సి ఉంటుంది. ర్యాగింగ్ తీవ్రతను బట్టి అందుకు కారణమైన విద్యార్థులపై చర్యలు తీసుకుని, బాధిత విద్యార్థులకు రక్షణ కల్పించాలి.

● కాలేజీ యాజమాన్యం, ప్రిన్సిపాల్ సరిగా స్పందించని పక్షంలో బాధిత విద్యార్థులు పోలీసులు, జిల్లా న్యాయసేవాధికార సంస్థకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు.

● ర్యాగింగ్ నిరోధంపై విద్యార్థులను చైతన్య పరిచేందుకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ, పోలీసు యంత్రాంగం విద్యాసంస్థలలో అవగాహన సదస్సులు నిర్వహించాల్సి ఉంటుంది.

● ప్రతి కాలేజీలో చట్టాలను అతిక్రమిస్తే విధించే శిక్షలను తెలిపే బోర్డులను అందరికీ కనబడే ప్రదేశాలలో ఏర్పాటు చేయాలి.

● ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు ఇలా....

● ఇతర విద్యార్థులను సూటిపోటీ మాటలు, చేతల ద్వారా పీడించడం, ఉద్ధేశ్యపూర్వకంగా బాధించడం, కుల, మతాల పేరుతో దూషించడం తదితర దుశ్చర్యలకు పాల్పడితే 6 నెలల జైలు లేదా రూ. వెయ్యి జరిమానా విధిస్తారు. ఒక్కొసారి రెండూ విధించే అవకాశం ఉంది.

● తాము సీనియర్లమని, మేము చెప్పిన విధంగా నడుచుకోవాలని జూనియర్లను భయపెట్టడం, బెదిరించడం, దౌర్జన్యం చేయడం వంటి నేరప్రవృత్తికి పాల్పడితే ఏడాది జైలు లేదా రెండు వేల రూపాయల జరిమానా ఉంటుంది.



● విద్యార్థికి ఇష్టం లేకున్నా తప్పుడు పద్ధతిలో నియంత్రించడం, అవరోధించడం, అపకారం చేయడం, బలవంతంగా వస్తువులు లాక్కొని వాడుకోవడం, వారితో కావాల్సిన వస్తువులు తెప్పించుకోవడం తదితర చర్యలకు రెండేళ్ళు జైలు శిక్ష లేదా రూ. 5 వేలు జరిమానా ఉంటుంది.

● విద్యార్థులను కిడ్నాప్ చేయడం, అనవసరంగా అపరాధం వేయడం, శ్రుతి మించిన టార్చర్ పెడితే ఐదేళ్ల జైలు లేదా రూ. 50 వేలు జరిమానా విధించవచ్చు.

● ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులు భవిష్యత్తులో చదువును కొనసాగించేందుకు అవకాశం ఉండదు. వారి పేర్లను విద్యాశాఖ రికార్డుల్లో నమోదు చేసి భవిష్యత్తులో ఏ విద్యా సంస్థలోనూ ప్రవేశం పొందేందుకు అవకాశం లేకుండా చర్యలు ఉంటాయి.

● ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థుల సర్టిఫికెట్లు వెనుక ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థి అని స్టాంప్ వేస్తారు. దీని వల్ల దేశ, విదేశాల్లోనూ ఏ యూనివర్సిటీల్లో కూడా అడ్మిషన్లు కల్పించరు.

బూటు... సూటుకు అందం




● షూ లేస్... పక్కకు వచ్చేశాయి ● లేస్ కట్టుకోవడం ఇక చాలా ఈజీ
● కొత్త పద్ధతుల్లో యువతను ఆకట్టుకుంటున్న షూమేకర్స్
● రెడీమేడ్ లేస్‌తో సమయం ఆదా.. సౌకర్యవంతం

కార్పొరేట్ వస్త్రధారణలో షూ ప్రాధాన్యత తెల్సిందే. ఆఖరి నిమిషంలో ఆఫీసుకు బయల్దేరే వారికి వీలుగా షూ లేస్ సరళంగా ఉండేలా షూమేకర్స్ నూతన డిజైన్లు అందుబాటులోకి తెచ్చేశారు. ఆఫీసుకు వెళ్లేవారే కాదు సాధారణంగా ఈ రోజుల్లో కుర్రకారు బయటకు అడుగు పెట్టాలంటే.... జీన్స్, టీషర్ట్, సెల్‌ఫోన్ సర్వ సాధారణం అయిపోయాయి. స్పోర్ట్స్, క్యాజువల్, ఫార్మల్, ... ఇలా షూలలో చాలా రకాలు ఉన్నాయి. ముఖ్యంగా షూస్‌లో రెండు రకాలున్నాయి. ఒకటి లేస్ ఉండేవి. మరొకటి లేస్ లేనివి. లేస్ లేనివి మామూలే.. పెద్ద గొప్పగా చెప్పుకోనవసరం లేదు. లేస్ ఉండే వాటిలోనే నయా ట్రెండ్ యువతను ఫిదా చేస్తోంది. లేస్ పక్కగా ఉండే షూలనే వారు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. నగరంలోని అన్ని రకాల పాదరక్షల దుకాణాలు, ఆన్‌లైన్ షాపింగ్‌లోనూ ఈ షూలు దొరుకుతున్నాయి. వాటి గురించి తెలుసుకుందాం..

– ఆంధ్రజ్యోతి, విజయవాడఫీచర్స్

లేస్ తగ్గించారు



ఒకప్పుడు షూ లేస్ పెద్దగా ఉండేవి. షూ ముందుభాగంలో ఎక్కువ రంధ్రాలు ఉండి, లేస్ ముడి వేయాల్సి వచ్చేది. లేస్ ముడి విప్పి అన్నింటినీ వదులు చేశాక గానీ పాదాలను బయటకు తీయలేకపోయేవాళ్లం. ఇదంతా ఒకప్పటి మాట. ఈతరం వాళ్లకు చిటికెలో అయిపోవాలి. షూ లేస్ ముడి వేయడానికి ఎక్కువ సమయం కేటాయించాలంటే కాస్త చిరాగ్గా ఉంటోంది. అందుకే ఇప్పుడు ముఖ్యంగా లేస్ పెట్టుకునే రంధ్రాలను తగ్గించారు. అంతేకాదు షూ చాలా సింపుల్‌గాను అందంగానూ ఉంటుంది. ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, కార్పొరేట్ కంపెనీల బాసులు, కాలేజి కుర్రాళ్లు, ఆటగాళ్లూ... ఇలా అందరూ లేస్ తక్కువగాను, పక్కగా ఉన్న షూలను ఇష్ట పడుతున్నారు.



కొత్త పుంతలు తొక్కుతున్న షూ లేస్

టోపీ ముందుకు వెనుకకు ఎలాగైనా తిప్పి పెట్టుకున్నట్లే షూ లేస్‌లు కూడా కొత్త పుంతలు తొక్కుతున్నాయి. లేస్... అంటే రొటీన్‌గా షూ ముందుభాగంలోనే ఉండాలనే నిబంధనలను పక్కన పెట్టేశారు. తక్కువ రంధ్రాలలో ఉండే లేస్ స్థానం.. షూ పైభాగం నుంచి కాస్త పక్కకు జరిగింది. ఇందులో కూడా రెండు రకాలు ఉన్నాయి. వాటిలో ఒక రకం తక్కువ రంధ్రాలు ఉండి, ముడి వేసుకోవడానికి వీలుగా ఉండే లేస్ అంటే మామూలు షూలానే ఉన్నా లేస్ కాస్త పక్కకు ఉంటాయి. రెండో రకం... రెడీమేడ్ లేస్... వీటిని విప్పక్కర్లేదు. అంటే కేవలం అందం కోసం లేస్ ఉన్న అనుభూతి కోసం వీటిని షూ మీద ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవలి కాలంలో కుర్రకారు ఇలాంటి షూలనే ఇష్టపడుతోంది. ఎందుకంటే ఎవరైనా మనల్ని చూశారంటే వాళ్ల చూపు ముందుగా మన పాదాల మీదకే వెళ్తుంది కదా. ఉద్యోగులకు ఎగ్జిక్యూటివ్ లుక్ వచ్చేలా షూలను తయారు చేస్తున్నారు షూ మేకర్స్.



రూఫ్‌టాప్ సోలార్



● విజయవాడలో నేడు సోలార్ అడాప్షన్‌పై వర్క్‌షాప్

ఆంధ్రజ్యోతి, విజయవాడ : రూఫ్‌టాప్ సోలార్‌ను ఏపీని ముందంజలో ఉంచేందుకు చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా బుధవారం విజయవాడలో రూఫ్‌టాప్ సోలార్ అడాప్షన్ పేరిట వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నారు. ఏపీఎస్‌పీడీసీఎల్ సోలార్ రూఫ్‌టాప్‌కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నది. సోలార్ సిస్టమ్‌ను అమర్చుకున్నవారికి దాని ధరలో దాదాపు 40 శాతం వరకు సబ్సిడీ కూడా అభిస్తోంది. మిగులు సోలార్ విద్యుత్‌ను ఏపీఎస్‌పీడీసీఎల్ కొనుగోలు చేస్తుంది. సోలార్ సిస్టమ్‌ను అమర్చుకున్నవారికి బ్యాంకు రుణం కూడా లభిస్తుంది. డొమిస్టిక్‌లో 3 కిలోవాట్లు, కమర్షియల్‌లో 5 కిలోవాట్లు వరకు సోలార్‌సిస్టమ్‌ను అమర్చుకోవచ్చు, దీనికి సంబంధించి ఏపీఎస్‌పీడీసీఎల్ నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. దరఖాస్తులో అన్ని వివరాలు ఉంటాయి. విజయవాడలో కూడా సోలార్ ఎక్విప్‌మెంట్‌ను సరఫరా చేసే కంపెనీలు వచ్చేశాయి.

రూఫ్‌టాప్ సోలార్‌ను ఏర్పాటు చేసుకోవడం వలన ముందు కాలంలో విద్యుత్ బిల్లుల బెడద తప్పుతోందని, దీనికితోడు పర్యావరణ కాలుష్య ముప్పును కూడా చాలా వరకు తప్పించవచ్చు.



ఫుల్‌గా..

● ప్రతికూలంలోను తగ్గని మద్యం అమ్మకాలు ● మెరుగ్గానే జూలై ఆదాయం

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

లిక్కర్ షాపులన్నీ ప్రారంభించకపోయినా, బెల్టుషాపులు లేకపోయినా మద్యం అమ్మకాలు మాత్రం ఏ మాత్రం తగ్గలేదు. మద్యం సేల్స్‌కు మందుబాబుల ఆదరణ ఆవిధంగా ఉంది. కొత్త లైసెన్సులు పొందిన లిక్కర్‌షాపు యజమానులకు కోర్టు చిక్కులు ఎదురుకావడంతో అనేక ఒడిదుడుకులను ఎదుర్కోవాల్సి వచ్చింది. కొత్త షాపులు ఏర్పాటుకు జూలై 1 నుంచి అనుమతులు ఇస్తూ లైసెన్సులు జారీ చేయగా, షాపులు నెలకొల్పడం కష్టసాధ్యమైంది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం మునిసిపాలిటీల్లో 500 మీటర్లు, మండలాల్లో 220 మీటర్ల వ్యవధిలో జాతీయ, రాష్ట్ర రహదారులకు దూరంగా మద్యం షాపులు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఆయా చోట్ల షాపులు దొరక్క.. స్థలాలు దొరికినా స్థానికుల నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడంతో షాపుల ఏర్పాటు సమస్యగా ఏర్పడిన విషయం తెలిసిందే. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి జాతీయ, రాష్ట్ర రహదారుల విషయంలో మార్పులు, చేర్పులు చేయడంతో తుదకు మద్యం దారి రహదారి అయింది. ఈ పరిణామాల నేపథ్యంలో జూలై 20 వరకు అరకొరగానే షాపుల ఏర్పాటు జరిగింది. దీనికితోడు బెల్టుషాపులపై ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. ఒక పక్క ఆలస్యంగా నూతన షాపులు ప్రారంభం కావడం, మరో పక్క బెల్టుషాపులు లేకపోవడంతో జూలై లో మద్యం అమ్మకాలపై అనుమానాలొచ్చాయి. అరకొర అమ్మకాలకే ఆనెల పరిమితమవుతుందని భావించారు. అందుకు ఆస్కారం లేకుండా అమ్మకాలు ఫుల్‌గానే జరిగాయి.

ప్రతికూలంలోను పైచేయి...

మద్యం అమ్మకాలకు జూలైలో దాదాపు ప్రతికూల వాతావరణమే ఎదురైంది. అయినప్పటికీ అమ్మకాల్లో పైచేయిగానే ఉంది. గత ఏడాది జూలైతో పాటే ఈ ఏడాది జూలైలో అమ్మకాలు జరిగాయి. జిల్లాలో మచిలీపట్నం, విజయవాడ రెండు యూనిట్లుండగా ఈ రెండిట్లోనూ అదే పరిస్థితి కనిపిస్తోంది. మచిలీపట్నం యూనిట్‌లో 175 మద్యం షాపులుండగా వాటిలో 158 షాపులు మాత్రమే ప్రారంభించారు. అలాగే 25 బార్ షాపులకు గాను 21 షాపులు పనిచేస్తున్నాయి. స్థల సమస్యలు, ప్రజల నుంచి అభ్యంతరాలు తదితర కారణాల దృష్ట్యా మిగిలిన షాపులు ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు. అయితే షాపుల సంఖ్య తగ్గినప్పటికీ అమ్మకాలు మాత్రం మామూలుగానే సాగాయి.

మచిలీపట్నం యూనిట్‌లో గత నెలకు సంబంధించి లక్షా 17వేల కేసుల లిక్కర్, 42 వేల కేసుల బీరు అమ్మకాలు జరిగాయి. గత ఏడాది జూలై అమ్మకాలతో పోలిస్తే ఈ అమ్మకాలు అధికమే కాగా ఆదాయం అదేవిధంగా వచ్చింది. అంతకు ముందు సంవత్సరం జూలైలో మచిలీపట్నం యూనిట్‌కు సంబంధించి రూ.50 కోట్ల ఆదాయం రాగా, ఈ ఏడాది రూ.56 కోట్లు వచ్చింది.

బెల్టుషాపులపై దాడులు..

ఎం.మనోహ, ఎక్సైజ్ సూపరింటెండెంట్

జిల్లాలో బెల్టుషాపులు దాదాపు రద్దయ్యాయి. ప్రభుత్వ ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేస్తున్నాం. నిఘా కొనసాగిస్తున్నాం. సమాచారం మేరకు దాడులు నిర్వహిస్తున్నాం. కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నాం. అయినప్పటికీ ఇదే పని చేస్తే అలాంటి వారిపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వారి ఆధార్‌కార్డు నెంబర్లు తహసీల్దార్, ఎంపీడీవోలకు ఇచ్చి సంక్షేమ పథకాలకు అనర్హులు చేయడం జరుగుతుంది. దీంతో చాలామార్పు వచ్చింది. బెల్టుషాపులు నిర్వహించాలంటే భయపడుతున్నారు. ప్రజల్లోను చైతన్యం పెరిగింది. 1100కు ఫోన్ చేసి సమాచారం చెపుతున్నారు. ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నాం. అయితే బెల్టుషాపుల ప్రభావం మద్యం అమ్మకాలపై ఏమాత్రం లేదు. గత ఏడాది జూలైలో మాదిరిగానే ఈ ఏడాది జూలై అమ్మకాలు సాగాయి.

విజయవాడ యూనిట్‌లోను ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అక్కడ మొత్తం 168 మద్యం షాపులుండగా వాటిలో 156 షాపులు ప్రారంభించారు. బార్ షాపులైతే 134కు 99 షాపులు మాత్రమే ప్రారంభించారు. అయినప్పటికి అమ్మకాలు ఏమాత్రం తగ్గలేదు. విజయవాడ యూనిట్ పరిధిలో గత సంవత్సరం జూలైలో 3 లక్షల కేసుల మద్యం అమ్మకాలు జరగ్గా ఈ ఏడాది జూలైలోను అదేస్థాయిలో అమ్మకాలు జరగడం విశేషం.

బెల్ట్‌షాపుల నిర్వహణపై కఠిన చర్యలు



ఎక్సైజ్ అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం, జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు

విజయవాడ: జిల్లాలో బెల్టుషాపుల నిర్వహణపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. మంగళవారం తన క్యాంపు కార్యాయంలో ఎక్సైజ్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 55 బెల్టు షాపులు నడుస్తున్నట్లు 1100 కాల్ సెంటరుకు ఫిర్యాదులు అందాయన్నారు. వాటిలో 49 బెల్టు షాపులను మూయించినట్లు చెప్పారు. బెల్టు షాపుల నిర్వహణపై సంబంధిత అధికారులను నివేదిక కోరినట్లు పేర్కొన్నారు. జిల్లాలో బెల్టు షాపుల నిర్వహణ జరిగితే సంబధిత అధికారులు బాధ్యత వహించాల్సివస్తుందని.. తక్షణమే మిగిలిన షాపులు మూయించాలని ఆదేశించారు. కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదులకు స్పందించి ఎప్పటికప్పుడు నివేదిక అందించాలని అన్నారు. సమావేశంలో జేసీ గంధం చంద్రడు, ఎక్సైజ్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బదిలీ పత్రాలు అందలేదు



పండిత పరిషత్ నాయకుడు ఇబాద తుల్లా, పీఈటీ గణేష్

మచిలీపట్నం-టౌన్: అడ్‌హాక్‌పై వెళ్ళిన తెలుగు, హిందీ, పీఈటీలకు ఆన్‌లైన్‌లో బదిలీ పత్రాలు అందలేదు దీంతో పండిత పరిషత్ నాయకులు ఇబాద తుల్లా, పీఈటీ గణేష్‌లు మంగళవారం డీఈవో కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను వివరించారు, గతంలో పనిచేసిన స్కూలులో రిలీవ్ అయ్యామన్నారు. అయితే కొత్త స్కూళ్లల్లో బదిలీ పత్రాలు లేక చేర్చుకోవడం లేదన్నారు.

రాయితీపై యంత్ర పరికరాలు

అవనిగడ్డ: ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మంగళవారం రాయితీపై పవర్ టిల్లర్ యంత్రాన్ని విశ్వనాథపల్లికి చెందిన యలవర్తి సూర్యనారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యానశాఖాధికారి రాజశేఖర్ మాట్లాడుతూ, రూ.1.59 లక్షల విలువ గల పరికరాన్ని రాయితీ పోనూ రూ.84 వేలకు అందించినట్లు తెలిపారు. కూరగాయలు, పండ్ల తోటలను సాగు చేసే రైతులకు యంత్ర పరికరాలు రాయితీపై అందిస్తున్నామని, ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏవో టి.శుభహారిక, వ్యవసాయ విస్తరణాధికారి హేమంత్‌కుమార్, క్యామ్‌కో కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆస్తి తగాదాలో తమ్ముడి హత్య



మృతి చెందిన నాగబాబు

కలిదిండి: ఆస్తి తగాదాలను పురస్కరించుకుని తమ్ముడిని గునపంతో పొడిచి చంపిన సంఘటన మంగళవారం రాత్రి పడమటిపాలెంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు, పడమటిపాలెం గ్రామానికి చెందిన పాము నాగబాబు (24), అదే గ్రామానికి చెందిన పాము రామయ్య (30)లు వరుసకు అన్నదమ్ములు. వీరి మధ్య కొంత కాలంగా ఆస్తి తగాదాలు ఉన్నాయి. నాగబాబు కలిదిండిలోని ఓ ఆసుపత్రిలో కాంపౌండర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి మోటార్ బైక్‌పై వెళ్తుండగా కలిదిండి జడ్పీ హైస్కూల్ సమీపంలో దారికాచి పథకం ప్రకారం రామయ్య గునపంతో నాగబాబు గొంతులో పొడవడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. నిందితుడు పరారీలో ఉన్నాడు. కైకలూరు సీఐ రవికుమార్, ఎస్సై గౌతమ్ కుమార్‌లు సంఘటనా స్థలాన్ని సందర్శించారు.

రైల్వే ఎంప్లాయిస్ సంఘ్

డిప్యూటీ డివిజనల్ కార్యదర్శిగా రాఘవేంద్రరావు



ఆకుల రాఘవేంద్రరావు

విజయవాడ : దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ విజయవాడ డివిజన్ డిప్యూటీ డివిజనల్ కార్యదర్శిగా ఆకుల రాఘవేంద్రరావు నియమితులయ్యారు. ఎన్ఎఫ్ఐఆర్ జనరల్ కార్యదర్శి మర్రి రాఘవయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రస్తుతం ఆకుల రాఘవేంద్ర రైల్వే ఇన్‌స్టిట్యూట్ కార్యదర్శిగా, ఎంప్లాయిస్ సంఘ్ సీడబ్ల్యూసీ సభ్యుడుగా కొనసాగుతున్నారు. ఆయనను పలువురు రైల్వే ఉన్నతాధికారులు, సంఘ్ నేతలు అభినందించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేసి, ఎంప్లాయిస్ సంఘ్ అభివృద్ధికి పాటుపడతానని ఈ సందర్భంగా రాఘవేంద్ర తెలిపారు.



సూక్తి

లక్ష్య సాధనలో ఎన్నిసార్లు ఓడినా సరే.. మరోసారి ప్రయత్నించు.



వావ్.. చార్లెస్ వంతెన



స్విట్జర్లాండ్‌లోని ఆల్ప్స్ పర్వతాల్లో పచ్చదనం పరుచుకున్న అందాలతో, ప్రకృతి శోభతో అలరారే రెండు కొండ ప్రాంత గ్రామాలే.. జెర్మట్, గ్రెచెన్. వాటి మధ్యలో లోతైన గ్రాబెంగూఫర్ లోయ. గ్రెచెన్ నుంచి జెర్మట్‌కు చేరుకోవాలంటే ఆ లోయతో పాటు, చిన్న చిన్న కొండలూ ఎక్కి దిగాల్సిందే. మొత్తంగా మూడు గంటల సమయం పడుతుంది. అక్కడి ప్రజలకు ఇప్పుడు ఆ సమస్య తీరిపోయింది. కేవలం పది నిముషాల్లోనే ఇరు గ్రామాలకు చకచకా వెళ్లిపోవచ్చు. ఎలానో తెలుసా? ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెన అక్కడ ప్రారంభించారు.

ఆల్ప్‌పర్వతాల్లోని రెండు కొండల మధ్య ఓ పొడవాటి వంతెన నిర్మించారు. దాని పేరు "చార్లెస్ కువోనెన్'. గాలికి ఊగుతూ, తూగుతూ ఉండే ఆ వంతెనను చూస్తుంటే.. కొందరికి కొండల మధ్య వెండి ఊయల్లా తోస్తుంది. ఇంకొందరికి నడిచే రోలర్ కోస్టర్‌లా కనిపిస్తుంది. ఇది సస్పెన్షన్ మోడల్ బ్రిడ్జి. వంతెనపై నడుస్తుంటే కాస్త ఊగుతూ ఉంటుంది.

జూలై 29న ప్రారంభమైన ఈ వంతేన ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనగా రికార్డుల్లోకి ఎక్కింది. దీని పొడవు 494 మీటర్లు.


ఈ వంతెన భూ ఉపరి తలానికి 85 మీటర్ల ఎత్తులో ఉంది.

ఇప్పటివరకు జర్మనీలోని 'టైటాన్ -ఆర్‌టీ' వంతెనను అతి పొడవైనదిగా పేర్కొనేవారు.


ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనల్లో రష్యాలోని 'స్కైపార్క్ బ్రిడ్జ్' మూడో స్థానంలో ఉంది. 2016 సోచి ఒలింపిక్స్ సందర్భంగా దీన్ని నిర్మించారు.

ఎత్తయిన ప్రదేశాలను చూసి భయపడేవారు, 'చార్లెస్ కువోనెన్' వంతెన దాటాలంటే కళ్లు మూసుకోవాల్సిందేనని జెర్మట్ ట్రావెల్ బోర్డు ప్రతినిధి అంటున్నారు.


రోడ్డు మార్గంలో వంతెన కట్టాలంటేనే ఓ నెల రోజుల సమయం పడుతుంది. కానీ రెండు కొండల మధ్యలో నిర్మించిన ఈ బ్రిడ్జిని కేవలం 10 వారాల్లోనే పూర్తి చేయడం విశేషం.



బొమ్మ గీయండి



టంగ్ ట్విస్టర్స్



1. I would if I could, and if I couldn't, how could I? You couldn't, unless you could, could you?
2. The crow flew over the river with a lump of raw liver.
3. National Sheepshire Sheep Association

ఒకే అక్షరం

1. TOTAL	మొ	
2. BUD	మొ	
3. PLANT	మొ	

చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్



రాహుల్ : కుట్టేముందు దోమలు ఎందుకు శబ్దం చేస్తాయి?
రోహిత్ : దాడి చేయబోతున్నాను అని వర్తమానం ఇవ్వడం యుద్ధనీతిలో భాగం.

దారి కనుక్కోండి



చెప్పగలరా?

జాలిలో ఉన్నా కానీ గాలిలో లేను
బిరుదులో ఉన్నా కానీ అరుదులో లేను
లిపిలో ఉన్నా కానీ తాపిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

ఔనా!



వందలో డెబ్బై శాతం మంది 'హైపనిక్ జెర్క్' ఎదుర్కొన్నవారే. ఇదేదో కొత్త వ్యాధి అని అనుకుంటున్నారా? అదేం కాదు. మాంచి నిద్రలో ఉన్నప్పుడు ఎక్కడ నుంచో కింద పడుతున్నట్లు అనిపించి చటుక్కున మెలకువ వస్తుంది. అదే 'హైపనిక్ జెర్క్'.

మీకుతెలుసా?



మీకు చెట్లతో కూడిన అరణ్యాలే తెలుసు.. మరి శిలలతో ఉన్న అడవి తెలుసా? చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పొడవైన శిలల సముదాయాన్నే 'స్టోన్ ఫారెస్ట్' అని పిలుస్తారు.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ఐత్యంకమ ▸ ....
2. సందనపా ▸ ....
3. పిగూడుట్ట ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. IRAN ▸ ....
2. IDWE ▸ ....
3. DMBU ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

1.RAIN 2.WIDE 3.DUMB
జంబ్లింగ్ వర్డ్స్ : గూడు
మత్యం 2. సంపాదన 3. పిట్ట
జంతర్‌మంతర్ : 1. ఐక
చెప్పగలరా? : జాబిలి
మొగ్గ 3. మొక్క
ఒకే అక్షరం : 1. మొత్తం 2.



ఇంకెన్నాళ్లు...

ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు శుభ్రంగా ఉండాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు పెద్దపీట వేశాయి. సంపూర్ణ పారిశుధ్య సాధనకు బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాల కింద ప్రభుత్వం మండలంలో కొన్ని గ్రామాలను ఎంపిక చేసింది. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకుని ఆదర్శంగా నిలుస్తున్నాయి. మరికొన్ని లక్ష్యానికి చేరువలో ఉన్నాయి. కొందరు అవగాహన రాహిత్యంతో మరుగుదొడ్డి ఉన్నా వినియోగించుకోవడంలేదు.

పెదపారుపూడి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టాయి. దశల వారీగా గ్రామాలను ఎంపికచేసి సంపూర్ణ పారిశుధ్య గ్రామాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించాయి. బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలు కింద ప్రభుత్వం ప్రతి ఏడాది కొన్ని గ్రామాలను ఎంపిక చేస్తుంది. మండలంలో గురువిందగుంట, పెదపారుపూడి, ఈదులమద్దాలి, వానపాముల గ్రామాలు మొదటి విడతలో ఎంపికయ్యాయి. కొన్ని గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణ దశలో ఉన్నాయి. రెండో విడతలో ఎంపికైన గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం వివిధ కారణాలతో ముందుకు సాగడంలేదు. మరికొన్ని సర్వేలో ఉన్నాయి.

నిధులు ఇస్తున్నా అవగాహన లేమి

గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఏటా నిధులు మంజూరు చేస్తున్నా ఆశించిన ప్రయోజనం కలగడంలేదు. అవగాహన లేక, నిధులు సరిపోక, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో చాలా గ్రామాలు వెనుకబడి ఉన్నాయి. ప్రజాప్రతినిధులు ప్రజలను చైతన్య పరుస్తూ సంపూర్ణ పారిశుధ్యం దిశగా నడిపించడంలో కీలకపాత్ర పోషించాల్సి ఉంది.

గ్రామాల్లో ఇప్పటికీ 70 శాతం మంది బహిర్భూమికే వెళుతున్నారు. వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకున్న గ్రామాల్లో కూడా బహిర్భూమికే వెళుతున్న దృశ్యాలు కానవస్తున్నాయి. దీనికి కారణం అవగాహన రాహిత్యమే. నిర్మించుకున్న మరుగుదొడ్లను వినియోగించుకునేలా అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించాలి. బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే అనర్థాలను గ్రామస్థులకు వివరించాల్సి ఉంది.

ప్రజల్లో చైతన్యం తీసుకువస్తాం
ఎమ్డీవో యద్దనపూడి రామకృష్ణ

ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకునేలా, వాటిని వినియోగించేలా గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు చేపట్టాం. ఐకేపీ, స్వయం సహాయ సంఘాలతో సమావేశాలు ఏర్పాటుచేసి అవగాహన కల్పించడానికి కృషిచేస్తున్నాం. బహిరంగ మల విసర్జన రహిత గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్లు పూర్తిచేసేందుకు కృషిచేస్తాం. దీనికి గ్రామస్థులు సహకరించాలి.

ఆత్మహత్యా యత్నం చేసిన మహిళ మృతి

తోట్లవల్లూరు: తోట్లవల్లూరు మండలంలోని పాములలంకలో గతనెల 27న ఉరివేసుకుని ఆత్మహత్యా యత్నం చేసి విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న కనపర్తి శిరీష(24) మంగళవారం మృతి చెందిందని పోలీసులు తెలిపారు.

ఆమె ఇంటిలో ఉరివేసుకోగా కుటుంబసభ్యులు చూసి ఆమెను రక్షించి విజయవాడలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అనంతరం అక్కడి నుంచి ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారని హెడ్‌కానిస్టేబుల్ మల్లేశ్వరరావు చెప్పారు.

గుడివాడకు చెందిన శిరీషకు పాములలంకకు చెందిన కనపర్తి రవీంద్రబాబుతో 2011లో వివాహం జరిగిందని, ఒక బాబు, ఒక పాప ఉన్నారని చెప్పారు. ఆమెకు వెన్నుపూసలో బాధ ఉండటంతో ఉరివేసుకునే యత్నం చేసినట్టు కుటుంబసభ్యులు తెలిపారన్నారు. మృతురాలి తల్లి సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

వెన్ననపూడిలో వారంరోజులుగా చోరీలు

నందివాడ: మండలంలోని వెన్ననపూడి గ్రామంలో ఎవరు నివాసం ఉండని ఇళ్లలో వారం రోజులుగా చోరీలు జరుగుతుండటంతో గ్రామంలో కలకలం రేగింది. గ్రామానికి చెందిన అట్లూరి కోటేశ్వరరావు హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. ఆయన ఇంటికి సంవత్సర కాలంగా తాళాలు వేసి ఉన్నాయి. ప్రతి రోజు పనిమనిషి ఇంటి ముందు ముగ్గు వేసి వెళుతుంటుంది. ఆదివారం ఉదయం ముగ్గు వేయడానికి వచ్చిన పనిమనిషి ఇంటి తాళాలు

ఎవరూ లేని ఇళ్లే టార్గెట్

పగులకొట్టి ఉండటం గమనించి చుట్టుపక్కల వారికి తెలిపింది. గ్రామస్థులు హైదరాబాద్‌లో ఉంటున్న కోటేశ్వరరావుకు సమాచారం ఇవ్వడంతో ఆయన సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై రాంబాబు ఇంటిని పరిశీలించారు. ఇంట్లో నగదు ఏమి లేకపోవడంతో బీరువాను పగులకొట్టి దొంగలు వెళ్లిపోయారు. గ్రామంలోని అట్లూరి సత్యనారాయణ, సూరపనేని మారుతిప్రసాద్, సూరపనేని రాధ ఇళ్లల్లోనూ వారంరోజుల్లో ఇలాంటి చోరీలే జరిగాయి. నగదు ఏమి లేకపోవడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. గ్రామంలో విచ్చలవిడిగా కోతముక్క రాత్రిపగలు తేడా లేకుండా జరుగుతుండటంతో పేకాటరాయుళ్లే ఈ దొంగతనాలకు పాల్పడినట్టు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చోరీలు జరిగిన ఇళ్లలో క్లూస్ టీం ఆధారాలు సేకరించారు. ఎస్సై రాంబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెడసనగల్లులో చోరీ

పెడసనగల్లు (కూచిపూడి): పెడసనగల్లు గ్రామంలో ఓ ఇంట్లో ఎవరూలేని సమయంలో దొంగలు తలుపు తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఇంటి యజమాని లింగమనేని లక్ష్మికుమారి వివాహ వేడుకల నిమిత్తం శుక్రవారం వేరే గ్రామం వెళ్లగా చోరీ జరిగింది. మంగళవారం ఉదయం పని మనిషి వాకిట్లో ముగ్గు వేసేందుకు రాగా తలుపుల తాళాలు పగలకొట్టి ఉన్నాయి. స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే విలువైన బంగారు ఆభరణాలు, నగదు లాకర్‌లో ఉండటం వల్ల చిన్నచిన్న వెండి ఆభరణాలు దొంగిలించినట్లు తెలిసింది. ఏఎస్సై సంతోషరావు, క్లూస్ టీమ్ అధికారులు సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు.


ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీమ్

222 మందిపై ఎక్సైజ్ బైండోవర్ కేసులు

నూజివీడు రూరల్: నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న బెల్టుషాపుల నిర్వాహకులు, అనుమానితులపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నట్లు నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సై ఎం.దుర్గాప్రసాదరావు మంగళవారం తెలిపారు. నూజివీడు స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు 222 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. బైండోవర్ అయిన వారు మరలా ఎక్సైజ్ నేరాలకు పాల్పడితే వారికి లక్ష రూపాయల జరిమానా, ఆరునెలలు జైలుశిక్ష విధిస్తారని ఆయన హెచ్చరించారు. నూజివీడు స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి మండలంలో 77 మంది, ముసునూరు మండలంలో 89 మంది, నూజివీడు మండలంలో 56 మందిని ఆయా మండలాల తహసీల్దారుల ఎదుట బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు.


గాయపడిన శ్రీనివాసరావు

ఆర్టీసీ బస్సు ఢీకొని దివ్యాంగుడికి గాయాలు

నూజివీడు రూరల్: నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ దివ్యాంగుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. మీర్జాపురం గ్రామానికి చెందిన మామిడిపల్లి శ్రీనివాసరావు గ్రామం వెలుపల రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తలకు తీవ్ర గాయమైంది. అతడిని చికిత్స నిమిత్తం స్థానికులు నూజివీడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు.

ఇరువర్గాల ఘర్షణ: తొమ్మిది మందిపై కేసు

ఆగిరిపల్లి: స్థానిక సగరబజారులో ఇంటి స్థలం విషయమై ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించి తొమ్మిదిమందిపై ఆగిరిపల్లి ఎస్సై ఎం.లక్ష్మణ్ కేసులు నమోదు చేశారు. గ్రామానికి చెందిన పిల్లి వెంకటసుబ్బమ్మ తన మామను రెండుగజాల స్థలం ఇవ్వమని అడిగింది. ఈ విషయమై మరిది కుటుంబంతో ఘర్షణ జరిగింది. ఇరువర్గాల వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంకటసుబ్బమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురిపై, పిల్లి రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసులు నమోదుచేసి ఎస్సై దర్యాప్తు చేపట్టారు.

రూ.10 వేల గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

తిరువూరు: నిషేధిత గుట్కాలు, ఖైనీలను విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. స్థానిక రాజుపేటలో కొల్లా రమేష్ గుట్కాలు నిల్వఉంచి అమ్ముతున్నట్టు అందిన సమాచారంతో ఎస్సై సురేష్ సిబ్బందితో కలిసి దాడిచేసి సుమారు రూ.10వేలు విలువైన గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. రమేష్‌ను అదుపులోకి తీసుకున్నారు.


పట్టుబడిన గుట్కా ప్యాకెట్లతో నిందితుడు రమేష్

బాలికపై అత్యాచారం

జి.కొండూరు: అభం శుభం తెలియని బాలిక (13)పై ఓ కామాంధుడు అత్యాచారానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మండల పరిధిలోని వెల్లటూరుకు చెందిన కొసనం సర్వేశ్వరరావు (35) ఆటో నడుపుతుంటాడు. జూలై 16న తన ఇంటి పక్కన ఆడుకుంటున్న బాలికకు సర్వేశ్వరరావు మాయమాటలు చెప్పి ఎవ్వరూ లేని సమయం చూసి ఆటో ఎక్కించుకుని కుంటముక్కలలోని మామిడి తోటల్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. కొద్ది రోజుల నుంచి బాలికకు అనారోగ్యంగా ఉండటంతో కుటుంబసభ్యులకు అనుమానం వచ్చి ప్రశ్నించగా జరిగిన విషయాన్ని బాలిక బయటపెట్టింది. ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితుడిపై 376, పోక్స్ ప్రత్యేక చట్టం కింద కేసు నమోదు చేసి ఎస్సై డి.రాజేష్ దర్యాప్తు చేస్తున్నారు.

టైరు పేలి అదుపుతప్పిన కారు

తప్పిన ప్రమాదం

కంచికచర్ల: కంచికచర్ల చెరువు కట్ట వద్ద జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం చీకటి పడుతున్న సమయంలో తృటిలో పెద్దప్రమాదం తప్పింది. హైదరాబాదు నుంచి విజయవాడ వెళుతున్న ఇన్నోవా కారు చెరువు కట్ట వద్దకు రాగానే టైరు బరస్ట్ అయి పేలింది. ఒక్కసారిగా అదుపుతప్పిన కారు కుడివైపునకు దూసుకువెళ్లి రైలింగ్‌ను బలంగా ఢీకొని ఆగిపోయింది. కారు ముందు భాగం దెబ్బతిన్నది. రైలింగ్ పూర్తిగా వంగిపోయింది. కారులో నలుగురు వ్యక్తులు ఉన్నారని అంటున్నారు. రైలింగ్ లేని పక్షంలో సుమారుగా 15 అడుగుల లోతైన కందకంలోకి కారు పడిపోయేది. ఎవరూ గాయపడలేదు.


రైలింగ్‌ను ఢీకొన్న కారు

మోసగించి ఇల్లు అమ్మిన నలుగురిపై కేసు

కానూరు (పెనమలూరు): ఇల్లు విక్రయించే విషయంలో భార్యాభర్తలను మోసగించిన నలుగురిపై పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. విజయవాడ మాచవరానికి చెందిన కట్టా ఫణిభార్గవ్ భార్యతో కలిసి కానూరు గౌరీ శంకర్ నగర్‌లోని తాడిశెట్టి రామారావుకు చెందిన మూడంతస్తుల ఇల్లు కొనుగోలు చేశారు. కొనుగోలు చేసే ముందు తన ఇంటిపై బ్యాంక్ రుణం ఉందని చెప్పగా ఫణిభార్గవ్ బ్యాంకు రుణం తీర్చి మిగిలిన సొమ్ము ఇంటి యజమానికి చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఆ తరువాత ఇంటిపై కోర్టు ఎటాచ్‌మెంట్ ఉందని, మరో ఇద్దరికి సొమ్ము బాకీ ఉన్నారని తేలింది. దీంతో ఇంటి యజమానిని ప్రశ్నించగా అతను మాటమార్చాడు. ఫణిభార్గవ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా తాడిశెట్టి రామారావు, అతడి భార్య లక్ష్మి, మరో ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..
1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష


Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 1

1. చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. విటమిన్ ఎ : రేచీకటి :: ----- : రికెట్స్
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----
ఎ) కెరోటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. థర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : -------
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : ఎ
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం థర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: -------
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: సి
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్‌టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. రైతు : నాగలి :: సైనికుడు: ---------
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: డి
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. బలం: వాట్ :: విద్యుత్ : --------
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: సి
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. ముఖేష్: హాకీ :: చెస్ : -------
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: బి
వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్థాన్
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్

12. హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: ఎ
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: -------
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరత నాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : --------
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: బి
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. ఇండియా : రూపాయి :: జపాన్ : -------
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: సి
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: డి
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: --------
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: బి
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------
ఎ) గధాధరుడు బి) మూల శంకర్
సి) రామచంద్ర డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: ఎ
వివరణ: పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

22. కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

23. హాంకాంగ్: చైనా:: వాటికన్: --------
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్లాండ్ డి) రోమ్
సమాధానం: డి
వివరణ: చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంధి
సమాధానం: ఎ
వివరణ: ఇన్సులిన్ అనేది హార్మోన్. అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. వినడం: చెముడు:: మాట్లాడడం: --------
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. భాక్రానంగల్: సట్లైజ్:: హీరాకుడ్ : -------
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: డి
వివరణ: భాక్రానంగల్ డ్యామ్ సట్లైజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: బి
వివరణ: తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: డి
వివరణ: మెను అనేది ఐటమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. ఓనం: కేరళ:: బిహూ: ------
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అస్సాం డి) ఒడిశా
సమాధానం: సి
వివరణ: కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అస్సాం ప్రజలు చేసుకొనే పండుగ బిహూ

32. ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: -------
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: ఎ
వివరణ: అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. శిల్పం: రూపం:: పాట ------
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

అడ్మిషన్స్

ఐఎన్‌ఏటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఏఏ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సిఆర్‌ఏ) సంస్థల్లో పిహెచ్‌డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
అర్హత: ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
ఎంపిక: ఐయుసిఏఏ - ఎన్‌సిఆర్‌ఏ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్‌ఏటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
పరీక్ష కేంద్రం: ఐయుసిఏఏ, పుణె
ఇంటర్వ్యూ: డిసెంబరు 7, 8
వేదిక: ఎన్‌సిఆర్‌ఏ - టిఐఎఫ్ఆర్, పుణె
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15, 2017
వెబ్‌సైట్: http://inat.ncra.tifr.res.in/inat

పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
ఎంపిక: ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
ఎంట్రెన్స్ ఎగ్జామ్: ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్: www.gppuneamc.org

ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
ఎగ్జామినేషన్ తేదీ: సెప్టెంబరు 8
పరీక్ష కేంద్రం: ఢిల్లీ/ ఎన్‌సిఆర్
ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3, 2017
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 17, 2017
వెబ్‌సైట్: www.aiimsexams.org

డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్(డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.dsc.edu.in/

డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్‌వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్‌ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: హయ్యర్ సెకండరీ
క్యాంపస్‌లు: తిరునల్వేలి, చెన్నై, మధురై, కన్యాకుమారి
దరఖాస్తు ఫీజు: రూ.500
అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ: ఆగస్టు 30, 2017
హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31, 2017
చిరునామా: The Secretary, Selection Committee, Directorate of Indian Medicine and Homoeopathy, Arignar Anna Govt.Hospital of Indian Medicine Campus, Arumbakkam, Chennai-600106
వెబ్‌సైట్: www.tnhealth.org

'ద లైఫ్ డివైన్' గ్రంథ రచయిత ఎవరు?

హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్గంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం

2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్

3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం

4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్

5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్వడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ

6. 'న్యూ ఇండియా' పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జి.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్

7. 'ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ

8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జి.ఎస్.అరుండేల్

9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899

10. బెనారస్‌లో 'కేంద్రీయ హిందూ కళాశాల'ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

11. 'భగవద్గీత'ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్

12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్

13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జి.ఎస్.అరుండేల్

14. 'ద లైఫ్ డివైన్' అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవిందఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్

15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్

16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ

17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లిన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా

18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా

19. 'న్యూ ఇండియా' డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916

20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లిన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్

21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914

22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి

23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాబాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్



కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ



బాలగంగాధర్ తిలక్



అనిబిసెంట్

24. 'బాయ్ స్కౌట్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్

25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా

26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో 'థియోసాఫికల్ కళాశాల'ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లిన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య

27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి

28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్

29. బ్రిటిష్ సార్వభౌం కింద ఉంటూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇవ్వాలని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్

30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్వడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ

31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లిన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్

32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్డ్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా

33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి

34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్

35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి

36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ

37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా

38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా

39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్

40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918

41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ

42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామాన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు

43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42

44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్

45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917

46. 'వందేమాతరం' అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్

47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్

48. 'సావిత్రి' అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్

49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

		15) డి	24) బి	33) డి	42) సి
1) బి	8) ఎ	16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ
2) ఎ	9) బి	17) బి	26) సి	35) డి	44) బి
3) సి	10) సి	18) సి	27) డి	36) డి	45) సి
4) బి	11) డి	19) డి	28) ఎ	37) సి	46) బి
5) ఎ	12) బి	20) బి	29) బి	38) బి	47) సి
6) డి	13) ఎ	21) సి	30) డి	39) ఎ	48) డి
7) సి	14) ఎ	22) ఎ	31) సి	40) బి	49) బి
		23) డి	32) బి	41) డి	

JOBS ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబీబీఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబీబీఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబీసీలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్ల
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ **ఖాళీలు:** 142
ట్రేడ్స్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డీసీ 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటీఎస్ 1, ధోబి 1, డ్రైవర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్ల
ఎంపిక: ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

సినిమాలు

నటరాజ్	: వైశాఖం
రేవతి	: దువ్వాడ జగన్నాధం
మినీ రేవతి	: అంధగాడు
వినాయక్	: మాయామాల్
సిరికృష్ణ	: గౌతమ్‌నంద
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నిన్నుకోరి
రామ్‌శాంతి	: బాహుబలి -2
బృందావన్	: పటేల్‌సర్
రామరాజు	: వాసుకి

ఫుట్‌పాత్‌లు, రోడ్డు మార్జిన్లు

ఆక్రమణల పాలు



లక్ష్మీటాకీసు సెంటర్‌లో రోడ్డు మార్జిన్‌లో షాపులు

మచిలీపట్నం-టౌన్: పట్టణంలో రోడ్ల మార్జిన్‌లు, ఫుట్‌పాత్‌లను యథేచ్ఛగా ఆక్రమిస్తున్నారు. పురపాలక సంఘం లక్షలు వెచ్చించి ఫుట్‌పాత్‌లు నిర్మించింది. కోనేరుసెంటర్ నుంచి చింతచెట్టు సెంటర్ వరకు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు నడుపుతున్నారు. లక్ష్మీటాకీసు సెంటర్‌లో రోడ్డు మార్జిన్‌లలో బడ్డీలు పెట్టి ఆక్రమించారు. షాపులకు షెల్టర్లను నిర్మించారు. పోర్టురోడ్డులో మార్జిన్లు వ్యాపారులు కబ్జా చేశారు. మునిసిపల్ ఆఫీసు ఎదురుగా కూరగాయలు, పూలు పళ్ల వ్యాపారులు ఆక్రమించారు. ఇలా నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లోని రోడ్ల మార్జిన్‌లు ఆక్రమణలకు గురయ్యాయి. ఒకరోజు మార్జిన్‌లోని ఆక్రమణలను టౌన్‌ప్లానింగ్, ట్రాఫిక్ పోలీసులు తొలగించగా సాయంత్రాని కల్లా మళ్లీ వెలిశాయి. ఈ ఆక్రమణలపై కలెక్టర్ లక్ష్మీకాంతం సీరియస్ అయ్యారు. ఆక్రమణలను తొలగించి ప్రమాదాలను అరికట్టాలని ఆదేశాలు జారీ చేశారు.



కూరగాయల మార్కెట్ వద్ద రోడ్డు మార్జిన్లు ఆక్రమించిన వ్యాపారులు



రోడ్డుపైకి చొచ్చుకువచ్చిన షాపు, రోడ్డుపై నిలిపిన ఆటోలు

ఆక్రమణలను తొలగిస్తూనే ఉన్నాం
నాగేంద్రప్రసాద్, టౌన్‌ప్లానింగ్ ఆఫీసరు



ఆక్రమణలను తొలగిస్తూనే ఉన్నాం. చాలా మందికి నోటీసులు జారీ చేశాం. అయితే మళ్లీ ఆక్రమిస్తున్నారు. ఇక యుద్ధ ప్రాతిపదికన ఆక్రమణలను తొలగిస్తాం.

రిజర్వాయర్లలో పుష్కలంగా తాగునీరు

మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్

మచిలీపట్నం-టౌన్: తరకటూరు రిజర్వాయరులో నీరు పుష్కలంగా ఉందని, అందుకే ప్రతి రోజూ పట్టణంలో తాగునీరు అందిస్తున్నామని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ పేర్కొన్నారు. చైర్మన్ ఛాంబర్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తరకటూరు రిజర్వాయర్‌లో ఉన్న నీరు నెలా పదిహేను రోజుల వరకు వస్తుందన్నారు. పుట్లమ్మ చెరువులోని నీటిని కూడా రిజర్వాయర్లకు పంపుతున్నామన్నారు. ఆగస్టులో కాలువలకు నీరు వదులుతారని, ఆ నీరురాగానే మళ్లీ చెరువులు నింపుతామన్నారు. అయితే వైసీపీ నాయకులు వార్డుల్లో తాగునీరు సరిగా రావడం లేదని విమర్శించడం సబబు కాదన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీరు సరఫరా చేస్తున్నామని, గతంలో కన్నా ఎక్కువగా ఆలం వాడుతున్నారన్నారు. పైపులైన్లు లీకులు ఉండే చోట నీటి రంగు మారితే వెంటనే సరి చేస్తారన్నారు. పలు వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న బాబాప్రసాద్



గుండుపాలెంలో వరి పొలాన్ని పరిశీలిస్తున్న రైతు శిక్షణ కేంద్ర అధికారి పద్మజ, ఏఈవో రెడ్డి ప్రసాద్

వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

మచిలీపట్నం-రూరల్: వరి సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని వ్యవసాయశాఖ రైతు శిక్షణ కేంద్ర విజయవాడ అధికారి పద్మజ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుండుపాలెంలో రైతులకు శిక్షణ సమావేశం నిర్వహించి, వరి సాగును పరిశీలించారు. వరి సాగులో వివిధ పద్ధతులను రైతులకు వివరించారు. విత్తన శుద్ధి, విత్తన ఎంపిక, తక్కువ కాలపరిమితిలో పంట చేతికందేలా చేయాల్సిన పద్ధతులను తెలిపారు. సేంద్రియ, రసాయనిక ఎరువులు ఎంతమేరకు వినియోగించాలి అనే అంశాలను తెలిపారు. ఏఈవో రెడ్డిప్రసాద్, ఎంపీఈవోలు శ్రావణి, ప్రశాంత్, సర్పంచ్ నిమ్మగడ్డ శిరీష, పురుషోత్తం, నీటి సంఘ అధ్యక్షుడు వడ్లమూడి విక్రమరావు పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు ప్రభుత్వం అన్ని రకాల సాయం

మచిలీపట్నం-రూరల్: బ్రాహ్మణులకు ప్రభుత్వం అన్ని రకాల సాయం చేస్తుందని బ్రాహ్మణ కార్పొరేషన్ మచిలీపట్నం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పి.వి.ఫణికుమార్ అన్నారు. మంగళవారం రామానాయుడుపేటలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విదేశీ విద్య, స్కాలర్‌షిప్పులు, వేద విద్య తదితర పథకాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. విదేశీ విద్యకు రూ.10 లక్షల వరకు ప్రభుత్వం సాయం చేస్తోందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేటప్పుడు అన్ని రకాల పత్రాలను జత పరచాల్సిన అవసరముందన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ వాలంటీర్ చోడవరపు ప్రసూన, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన జిల్లా అధ్యక్షుడు మోపర్తి సుబ్రమణ్యం, పరిమి, ఎన్.వి.సత్యనారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బ్రాహ్మణ కార్పొరేషన్ కో- ఆర్డినేటర్ ఫణికుమార్

విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలి

మచిలీపట్నం-టౌన్: విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని నోబుల్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బి.జార్జిస్టీఫెన్ అన్నారు. స్థానిక నోబుల్ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఎంఎస్‌సి ప్రవేశ పరీక్షల శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జార్జిస్టీఫెన్ మాట్లాడుతూ, నెట్, సెట్ వంటి ప్రవేశ పరీక్షలకు కూడా శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. రసాయన శాస్త్ర విభాగ అధిపతి టి.బెంజిమన్, అధ్యాపకులు డా.దివాకర్, ప్రమీలాజ్యోతి, లక్ష్మి, తదితరులు మాట్లాడారు.



విద్యార్థులకు టీకాలు వేయిస్తున్న ఆర్డీవో సాయిబాబు తదితరులు

టీకాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

మచిలీపట్నం-రూరల్: రుబెల్లా టీకాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఆర్డీవో సాయిబాబు అన్నారు. తాళ్లపాలెం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జడ్పీహైస్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు తట్టు, పొంగు టీకాలను విద్యార్థులకు వేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, నాలుగు వారాలు పాఠశాలలు, గ్రామాలు, పీహెచ్‌సీలలో టీకాలు వేస్తారన్నారు. ఎమ్డీవో జి.వి. సూర్యనారాయణ, సర్పంచ్ వాలిశెట్టి రవిశంకర్, డాక్టర్లు మౌనిక, ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ, హెల్త్ సూపర్ వైజర్ రామచంద్రరావు, ఎంపిఈవో ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



చిన్నాపురంలో ధర్నా చేస్తున్న కాపు జేఏసీ నాయకులు

ముద్రగడ పాదయాత్ర ప్రజాస్వామ్యబద్ధం

మచిలీపట్నం-రూరల్: ముద్రగడ పాదయాత్ర ప్రజాస్వామ్యబద్ధమని ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. మండల పరిధిలోని చిన్నాపురంలో మంగళవారం మచిలీపట్నం కాపు జేఏసీ ఆధ్వర్యంలో ఆరో రోజున నిరసనలో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ, ముద్రగడ పద్మనాభం అనేక ఉన్నత పదవులు అధిరోహించిన మహోన్నతమైన వ్యక్తిత్వం కలవారన్నారు. రాజ్యాంగంలోని ప్రతి హక్కును ఆ యా సంఘాల వారు సాధించుకోవడం పరిపాటేనన్నారు. కాపు కులస్థులను ఎన్నికలకు వాడుకొన్న టీడీపీ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను నెరవేర్చాలని మాత్రమే శాంతియుతంగా పాదయాత్ర చేపడుతున్నారన్నారు. కాపులపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేవారన్నారు. పాదయాత్ర కాపు సమాజం అవశ్యకతను పార్టీలకు తెలియజేస్తుందనే భయంతో కిర్లంపూడిలో కాశ్మీర్ పాలనలాగా పోలీసు పహారా చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి పదవుల్లో ఉండి తోటి కాపు నేతకు జరుగుతున్న అవమాన్ని చూస్తూ ఊరుకున్న వారికి చరిత్ర ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో గంటా సురేష్, అనుమకొండ కృష్ణ, అనుమకొండ రామకృష్ణ, చలమలశెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్మరణలు, ఆధ్మాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	73, 80, 90
చికెన్ విత్ స్కిన్	144
చికెన్ స్కిన్‌లెస్	154

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	69
రిటైల్ ధర	83
చికెన్ విత్ స్కిన్	116
చికెన్ స్కిన్‌లెస్	137

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.2,97,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.27,600
వెండి (కిలో)	రూ39,600
వెండి (10 గ్రా)	రూ.396

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.08

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



విస్సన్నపేట: అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఎటువంటి చర్యలు చేపట్టాలనే అంశంపై విస్సన్నపేట అగ్నిమాపక అధికారి పి.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సత్తుపల్లి రోడ్డులో స్టేట్‌బ్యాంకుఆఫ్ ఇండియా ఆవరణలో డెమో కార్యక్రమం నిర్వహించారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు బ్యాంకుల్లో, కార్యాలయాల్లో, అపార్ట్‌మెంట్‌ల్లో ఎటువంటి చర్యలు తీసుకోవాలి, అగ్నిప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలనే అనే అంశం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజరు, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

పాచిపట్టిన కోనేటి నీరు

జగ్గయ్యపేటరూరల్ : మండలంలోని ప్రసిద్ద పుణ్యక్షేత్రం తిరుమలగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని కోనేటిలోని నీరు పాచిపట్టి దుర్గంధం వెదజల్లు తున్నా అధికారులు కానీ, పాలక మండలి సభ్యులుకానీ స్పందించక పోవడం శోచనీయం. స్వయంభు వుగా వాల్మీకం (పుట్ట) రూపంలో స్వామివారి కొండపై వెలవడంతో పాటు స్వయంగా కోనేరును కూడా ఏర్పాటు చేసుకున్నారని స్థల పురాణం వివరిస్తుంది. అంతటి ప్రాశస్థ్యం ఉన్న కోనేటి లోని నీటిని దర్శనానికి వచ్చే భక్తులు తలపై చల్లుకుని స్వామి దర్శనానికి వెళుతూ ఉంటారు. కొద్దిరోజులుగా నీరు పాచిపట్టి దుర్గంధం వెదజల్లుతున్నా, అధికారులు, పాలకమండలి సభ్యులు గానీ దృష్టి సారించకపోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నీటిని తొలగించి కొత్తనీటిని ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.



తిరుమలగిరి దేవస్థానం వద్ద పాచి పట్టి ఉన్న స్వామివారి కోనేరు

అధ్యాపకుల పోస్టుల భర్తీకి వినతి

ఎ.కొండూరు: మండలంలోని కంభంపాడు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఖాళీగా ఉన్న సైన్సు విభాగ అధ్యాపకుల పోస్టులు వెంటనే భర్తీ చెయ్యాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆర్ఐఓ అనంద్‌బాబుకు వినతి పత్రం అందించారు. మంగళవారం ఆయన కాలేజీని ఆకస్మికంగా తనిఖీచేశారు. కాలేజీ అవరణలో మొక్కలు నాటిన అనంతరం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకోగా విద్యాసంవత్సరం ప్రారంభమై 3నెలలు గడిచినా సైన్సు విభాగంలోని అధ్యాపక పోస్టులు భర్తీ కాలేదని ఈ విధానంలో తమ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని, తక్షణమే పోస్టులు భర్తీ చెయ్యాలని విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాముడు విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.



ఆర్ఐవోకు వినతి పత్రం ఇస్తున్న విద్యార్థులు

రామానుజాచార్యుల పూజకు వెండి వస్తువులు అందజేత

నందిగామ: నందిగామ పట్టణంలోని సీతారామాంజనేయస్వామి ఆలయంలోని ఉపాలయంలోని భగవత్ రామానుజాచార్యుల వారి పూజకు వెండి వస్తువులను దాతలు అందజేశారు. మంగళవారం పట్టణానికి చెందిన ఆండాళ్ల గోష్టి సభ్యులు వెండి శఠగోపం, వెండి పళ్లాలు, పంచపాత్రలు, ఉద్ధరిణులను ఆలయ అర్చకుడు దివి పార్థసారథాచార్యులు, వంశీకృష్ణమాచార్యులకు అందజేశారు.



వెండి వస్తువులకు పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు

పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

ఎ.కొండూరు: సమాజంలో పరిసరాల పరిశుభ్రత, సేవాదృకృథం ప్రతి ఒక్కరి భాధ్యతగా భావించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం తయారవుతుందని జిల్లా ఇంటర్‌బోర్డు ఆర్ఐవో ఐనంపూడి అనంద్‌బాబు అన్నారు. మంగళవారం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో కృష్ణారావుపాలెం, గురుకుల పాఠశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలోని బీసీ కాలనీలో పేరుకుపోయిన మురుగును తొలగించడంతో పాటు అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాల, కాలనీ ఏరియాలోని పిచ్చిమొక్కలను తొలగించారు. కృష్ణాజిల్లాలో గురుకుల పాఠశాలలో కృష్ణారావుపాలెంలో మాత్రమే ఎన్ఎస్ఎస్ యూనిట్ మంజూరు అయిందని, మూడు రోజుల పాటు సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొని వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ ఎం,వెంకటేశ్వరరావు, పోగ్రాం ఆఫీసర్ అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రపురంలో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు


జడ్పీ సమావేశం 5న

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం) జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 5న ఉదయం 10.30 గంటలకు జడ్పీ సమావేశపు హాలులో చైర్‌పర్సన్ గద్దె అనురాధ అధ్యక్షతన జరుగుతుందని జిల్లాపరిషత్ అధికారి కె.వి. సుబ్బారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సభ్యులు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

పర్యవేక్షణ కరువు

మిర్చి నర్సరీలు తమ ఇష్టారాజ్యంగా రైతులను నిలువునా దోచుకుంటున్నాయి. అధికారుల పర్యవేక్షణ కరువై లైసెన్స్‌లు లేకపోయినా యథేచ్ఛగా కోట్లాది రూపాయల వ్యాపారం సాగిపోతోంది. దీంతో రైతులు నకిలీల బారిన పడి తీవ్రంగా నష్టపోతున్నారు.

- మిర్చి నర్సరీల్లో అడ్డగోలుగా దోపిడీ
- నకిలీ విత్తనాల వాడకంతో రైతులు నష్టాలపాలు
- లైసెన్స్ విధానం అమలులో జాప్యం


నర్సరీల్లో పెంచుతున్న మిర్చి మొక్కలు

(కంచికచర్ల) పశ్చిమ కృష్ణాలో గత ఏడాది 35 వేల ఎకరాల్లో రైతులు మిర్చి సాగు చేశారు. వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లో రైతులు ఎకరం 50 వేల రూపాయలకు కౌలుకు తీసుకుని ఎక్కువగా మిర్చి సాగుచేస్తుంటారు. ఇంతకు ముందు రైతులు విత్తనాలు (సాలు తోటలు) ఎదబెట్టేవారు. కొద్ది సంవత్సరాల నుంచి హైబ్రీడ్ రకాలు ప్రాచుర్యం పొందటంతో 50 నుంచి 60 రోజుల వయస్సు కల్గిన మొక్కలు నాటుతున్నారు. ఎకరానికి సుమారుగా 14 వేల మొక్కలు నాటతారు. ఒక్కొక్క మొక్క ధర 75 పైసల నుంచి రూపాయి దాకా ఉంటుంది. గత ఏడాది ఒక్కొక్క మొక్క గరిష్టంగా 1.25 రూపాయల ధర పలికింది. మొక్కలు నాటేందుకు కూలి, నీళ్ల, రవాణా తదితర ఖర్చులు కలిపి ఎకరాకు 18 వేల నుంచి 20 వేల ఎకరాలకు వరకు ఖర్చు అవుతుంది.


వత్సవాయి, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట, నందిగామ, చందర్లపాడు మండలాల్లో మిర్చి నర్సరీలు 40 దాకా ఉన్నాయి. ప్రత్యేకంగా షేడ్ నెట్‌లలో పెంచుతారు. ఒకే రకమైన వాతావరణంలో సమతుల్యమైన ఎరువులు అందిస్తూ ఎలాంటి లోపాలు లేకుండా నర్సరీల్లో మొక్కలు పెంచుతుంటారు. ఆరోగ్యకరమైన, బలంగా దృఢంగా ఉన్న 55 రోజుల మొక్కను నాటటం వల్ల తోటలు బాగుంటాయని, అధిక దిగుబడులు వస్తాయని రైతులు అంటున్నారు. దీంతో ఎక్కువ మంది రైతులు సాలు తోటలు వదిలేసి, నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను కొని నాటుతున్నారు. ఈ ప్రాంతంలో గల నర్సరీల నుంచి పక్కనే గల తెలంగాణా రాష్ట్రం ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన పలువురు రైతులు కూడా కొంటున్నారు.

● నియంత్రణ లేదు

కోట్లలో వ్యాపారం జరుగుతున్న నర్సరీలపై ప్రభుత్వ నియంత్రణ లేదు. హైబ్రీడ్ పేరుతో ఎక్కువ ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న యజమానులు, నర్సరీల్లో ఏ కంపెనీల విత్తనాలు వినియోగిస్తున్నారో వారికి తప్ప మరొకరికి తెలియదు. మార్కెట్‌లో బ్రాండెడ్ కంపెనీ విత్తనాలు కిలో 35 వేల నుంచి 40 వేల రూపాయలు ఉండగా, నాసిరకం విత్తనాలు ఐదు వేల నుంచి పది వేలకు దొరుకుతున్నాయని రైతు నాయకులు చెపుతున్నారు. దీనికితోడు ఉద్యానవన శాఖ నుంచి లైసెన్సులు కూడా తీసుకోవటం లేదు. పక్కనే గల తెలంగాణా రాష్ట్రం నర్సరీలను కట్టడి చేసేందుకు ఈ ఏడాది ప్రత్యేకంగా లైసెన్సు విధానాన్ని తీసుకు వచ్చింది. మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని నిర్ణయించినప్పటికీ క్షేత్ర స్థాయికి ఆదేశాలు రావటం ఆలస్యమైంది. .

● నష్టపోతున్న రైతులు

కొన్ని నర్సరీల్లో నాసిరకం విత్తనాలు వినియోగించటం వల్ల రైతులు తీవ్రంగా నష్టపో


షేడ్ నెట్‌తో నర్సరీ సాగు

తున్నారు. కొంత మంది యజ మానులు మేలైన విత్తనాల్లో నాసిరకం కలుపుతుంటారని అంటున్నారు. నర్సరీల నుంచి బయటకు తీసుకువచ్చిన మొక్క నాణ్యమైనదా, నకిలీదా అన్నది గుర్తించటం చాలా కష్టం. ఈ విషయం తోటలు కాపుకు వచ్చేదాకా తెలియదు. నకిలీవి అయితే కాపు రాదు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగి రైతు లక్షల్లో మునిగిపోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. గత ఏడాది వత్సవాయి మండలం పెదమోదుగుపల్లి గ్రామాల రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీనికితోడు వర్షాలు పడుతున్న సమయంలో మొక్కలు ఎదగటానికి నర్సరీల్లో బయోఫెర్టిలైజర్స్ వాడుతున్నట్టుగా ఆరోపణలు వస్తున్నాయి. బయోఫెర్టిలైజర్స్ వాడటం వల్ల నారు వారం రోజుల్లోనే మూడు అంగుళాలు పెరుగుతుంది. నాటిన తర్వాత రెండు రోజులు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటే చచ్చిపోతుంది.

బాధిత రైతులకు అందని సాయం

నకిలీల వల్ల దెబ్బతిన్న రైతులకు తగిన నష్టపరిహారం అందటం లేదు. సాధారణంగా విత్తనాలు కొన్నప్పుడు డీలర్ నుంచి తగిన రశీదు తీసుకోవాలి. విత్తనం రకం, కంపెనీ పేరు, బ్యాచ్ నెంబర్, లాట్ నెంబరు తదితర వివరాలు నమోదు చేసి డీలరు రశీదు ఇస్తారు. ఆ విత్తనం నకిలీదని తేలినపుడు నష్టపరిహారం పొందేందుకు డీలరు ఇచ్చిన రశీదే ప్రధాన ఆధారం. నర్సరీల యజమానులు రైతులకు తగిన రశీదులు ఇవ్వటం లేదు. మొక్క రేటు, ఎన్ని మొక్కలు కొన్నది నమోదు చేసి చిన్న రశీదు ఇస్తున్నారు. ఏ కంపెనీ విత్తనాల మొక్క అన్నది స్పష్టంగా పేర్కొనటం లేదు. దీని వల్ల నకిలీల బారిన పడిన సమయంలో తగిన నష్టపరిహారం పొందటానికి రైతులకు అవకాశం లేకుండా పోతున్నది.

దోపిడీకి కళ్లెం వేయాలి

కొమ్మినేని సత్యనారాయణ, ముచ్చింతాల



నర్సరీల్లో ముందుగా బుక్ చేసుకుంటే ఒక ధరకు, అప్పటికప్పుడు నారు కోసం వస్తే అదనపు ధరకు విక్రయిస్తున్నారు. ఏ కంపెనీల విత్తనాలు వాడుతున్నారో అధికారులకు కూడా తెలియదు. రైతులు నకిలీల బారిన పడి తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వ నియంత్రణ లేనందున యజమానులు అధిక ధరలకు అమ్ముతూ రైతులను దోచుకుంటున్నారు. తప్పనిసరిగా లైసెన్సు విధానం అమలు చేయాలి. సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందేలా ప్రభుత్వం షేడ్ నెట్‌లను రాయితీపై అందించాలి.

లైసెన్సు విధానం తప్పనిసరి

ఉద్యాన శాఖాధికారిణి ప్రసన్నలక్ష్మి



మన రాష్ట్రంలో నర్సరీలకు లైసెన్సులు తప్పనిసరిగా తీసుకోవాలి. నెల రోజుల క్రితమే ఈ విధానం అమల్లోకి వచ్చింది. దీనికి సంబంధించి పక్షం రోజుల క్రితం గైడ్‌లైన్స్ వచ్చాయి. నర్సరీల యజమానులకు నోటీసులు ఇచ్చాం. లైసెన్సులు ఇచ్చేందుకు సర్వే నెంబర్, ఫీల్డు మ్యాపు, మట్టి, నీరు నమూనాల సర్టిఫికెట్లు కావల్సి ఉంది. ప్రస్తుతం నర్సరీల యజమానులు కావల్సిన సర్టిఫికెట్లు తెచ్చుకుంటున్నారు.

తమ్మిలేరు ప్రాజెక్టు నుంచి నీరు విడుదల

చాట్రాయి: తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు నుంచి కుడికాలువకు ప్రాజెక్టు ఛైర్మన్ మురళీరెడ్డి మంగళవారం నీరు విడుదల చేశారు. మురళీరెడ్డి మాట్లాడుతూ ఈ కాలువ కింద చాట్రాయి మండలంలో 4,200 ఎకరాలు ఆయకట్టు ఉన్నదని, ప్రాజెక్టులో తగినంత నీరురాకపోయినా ఖరీఫ్ వరి నాట్లు వేసుకోవడానికి ప్రభుత్వ అనుమతితో సాగునీరు విడుదల చేశామని, రైతులు నీటిని పొదుపుగా వాడుకుని వరినాట్లు పూర్తిచేసుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్పీ ఏఈ పరమానందం, సాగునీటి సంఘాల అధ్యక్షులు మరిడి వెంకటేశ్వరరావు, వెల్ది రాజారావు, రైతులు పాల్గొన్నారు.


తమ్మిలేరు ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేస్తున్న ఛైర్మన్ మురళీరెడ్డి

గిరిజన విద్యార్థుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

● ఆదివాసి ఆరోగ్యం పథకం ప్రారంభం

జగ్గయ్యపేట: రాష్ట్రంలో వివిధ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ఆదివాసి ఆరోగ్యం అనే పథకాన్ని ప్రారంభించిందని జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి యు.ఈశ్వరరావు చెప్పారు. మంగళవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల కాంప్లెక్స్‌లో ఉన్న గిరిజన గురుకుల పాఠశాలలో ఆదివాసి ఆరోగ్య పథకాన్ని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ ఈ పథకం కింద గిరిజన గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, జూనియర్ కళాశాలలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి కంప్యూటరీకరిస్తామని, వ్యాధి తీవ్రతను బట్టి మందులు, పౌష్టికాహారం అందజేస్తామని, ఈ సమాచారం అంతా యాప్ ద్వారా తమకు ఎప్పటికప్పుడు చేరుతుందని చెప్పారు. ఈ పథకం అమలుకు ఆరోగ్య వలంటీర్లను ప్రతి స్కూల్‌కు నియమించినట్టు చెప్పారు. సందర్భంగా పిల్లలతో ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వం అందరి ఆరోగ్యానికి, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ప్రతి పాఠశాలలో పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సిన్‌లు, గిరిజన విద్యార్థులకు ఆరోగ్య పథకం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని చెప్పారు. విద్యార్థులకు యూనిఫారాలు, స్వీట్లు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమలో సహాయ గిరిజన సంక్షేమ అధికారి టి.రమేష్, జిల్లా కోఆర్డినేటర్ జగదీష్, హెల్త్ కోఆర్డినేటర్ ప్రభాకర్, టీడీపీ కౌన్సిలర్లు వై.రాఘవ, సీహెచ్ కొండా, కె.అనిల్‌కుమార్, ఎం.శౌరి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జాన్సన్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

28 వందల టిక్కీల మిర్చి కొనుగోలు

- అత్యధికంగా ఎనిమిది వేల రూపాయల ధర


నందిగామ యార్డులో కొనుగోళ్లు చేస్తున్నబయ్యర్లు

నందిగామ: నందిగామ మార్కెట్ యార్డులో మంగళవారం 28 వందల టిక్కీల మిర్చి కొనుగోలు చేశారు. మొత్తం 15 మంది బయ్యర్లు వేలంలో పాల్గొన్నారు. అత్యధికంగా ఎనిమిది వేల రూపాయల ధర లభించగా, అత్యల్పంగా 37 వందల రూపాయల ధర లభించింది. ఈ కార్యక్రమంలో యార్డు కార్యదర్శి గోవిందు, మండల టీడీపీ అధ్యక్షుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రత్యేక రాయితీలు

● వలల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కామినేని శ్రీనివాస్


సొసైటీ సభ్యులకు వలలు అందజేస్తున్న మంత్రి కామినేని శ్రీనివాస్

కైకలూరు: మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు అందజేస్తుందని వైద్యఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. కైకలూరు ట్రావెలర్స్ బంగ్లాలో మంగళవారం మత్స్యశాఖ అభివృద్ధి పథకం ద్వారా 50 శాతం సబ్సిడీపై కలిదిండి మండలం కొండంగి మత్స్యకార సొసైటీలో 137 మంది లబ్ధిదారులకు వలలను పంపిణీ చేశారు. అలాగే నియోజకవర్గంలోని 35 మందికి చంద్రన్న బీమా, సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందన్నారు. పథకాలన్నీ మత్స్యకార కుటుంబాలకు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పేదల పక్షపాతిగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. చంద్రన్న బీమా ఎన్నో కుటుంబాలను ఆదుకుంటుందని, 35 కుటుంబాల వారికి సుమారు రూ. 19 లక్షలు అందజేసినట్లు తెలిపారు.

ఇటీవల వర్షాలు కురిసినా కృష్ణా పరివాహక ప్రాంతంలో జలాశయాలు ఎక్కడా నిండలేదని మంత్రి అన్నారు. కానీ గోదావరి జలాలు కాల్వల్లో పరవళ్లుతొక్కుతున్నాయన్నారు. ఎర్రటి నీళ్ల పంటలకు ఎంతో బలాన్నిస్తాయని, ఈ నీరు పారుదలకు పట్టిసీమ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టడం వలన సాధ్యపడుతుందన్నారు. పట్టిసీమ లేకపోతే జిల్లాలో తాగేందుకు నీరు దొరకని పరిస్థితులు ఉండేవన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి, సర్పంచ్ నర్సిపల్లి అప్పారావు, ఏఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ, జిల్లా టీడీపీ నాయకులు కొత్తూరు విఠల్, చలసాని జగన్మోహనరావు, బీజేపీ నాయకులు లావేటి వీరశివాజీ, చెరుకువాడ బలరామరాజు, మత్స్యకార ఏడీ సుధాకర్, డీఆర్‌డీఏ ఏరియా కోఆర్డినేటర్ విజేత, ఎంపీఎంలు పాల్గొన్నారు.

చేనేత, హస్తకళలను ప్రోత్సహించాలి

ప్రదర్శన, విక్రయాల ప్రారంభోత్సవంలో మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు


చేనేత వస్త్రాల ప్రదర్శనను ప్రారంభిస్తున్న యలవర్తి

గుడివాడటౌన్: చేనేత, హస్తకళలను పట్టణ ప్రజలు ప్రోత్సహించాలని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు కోరారు. కళాజ్యోతి హ్యాండీ క్రాప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పిన్నమనేని కల్యాణ మందిరంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళల ప్రదర్శన, విక్రయాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పాశ్చాత్య దేశాలు మన చేనేతను ఇష్టపడుతున్నారన్నారు. యాంత్రిక యుగంలో చేనేత హస్తకళలలకు ఆదరణ కోల్పోయిందన్నారు. చేనేత కళాకారులు స్వయంగా తయారు చేసిన వస్త్రాలు, హస్తకళా ఖండాలు అతితక్కువ ధరలకు విక్రయి స్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రోత్సహించాలని కోరారు. ఆర్గనైజర్ పి.వెంకయ్య మాట్లాడుతూ ఆగస్టు 9వ వరకు ఈ ప్రదర్శన ఉంటుందన్నారు. హైదరాబాద్ బ్లాక్ ప్రింటింగ్, ధర్మవరం, కలంకారి, పోచంపల్లి, బెడ్‌షీట్లు, హైదరాబాద్ ముత్యాలు, గోల్డ్ కవరింగ్ అభరణాలు, కొండపల్లి, ఏటుకొప్పాక బొమ్మలు అతి తక్కువ ధరలు దొరుగుతాయన్నారు.


మహేష్‌బాబును అభినందిస్తున్న మ్రంత్రి కొల్లు రవీంద్ర

శభాష్ మహేష్‌బాబు..

● స్టూడెంట్ ఒలింపిక్ డిస్కస్‌త్రో విజేతకు మంత్రి రవీంద్ర అభినందనలు

పమిడిముక్కల: శ్రీలంకలో జరిగిన అంతర్జాతీయ స్టూడెంట్ ఒలింపిక్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించిన కూడేరు యువకుడు వీర్ల మహేష్‌బాబును క్రీడలు, యువజనశాఖల మంత్రి కొల్లు రవీంద్ర అభినందించారు. మహేష్‌బాబు మంగళవారం విజయవాడలోని మంత్రి కార్యాలయంలో కలిసిశారు. డిస్కస్‌త్రోలో సాధించిన గోల్డు మెడల్ విషయాన్ని రవీంద్రకు తెలియజేశారు. అతనిని అభినందించి, మంత్రి మాట్లాడుతూ మారుమూల పల్లెటూరుకు చెందిన యువకుడు స్వయం కృషితో శ్రీలంకలో జరిగిన స్టూడెండ్ ఒలింపిక్‌లో స్వర్ణం సాధించడం మామూలు విజయం కాదన్నారు. ఇలాంటి ప్రతిభా వంతులు పల్లెల్లో ఎంతో మంది ఉన్నారన్నారు. వీరిని గుర్తించి తగు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అదే విధంగా క్రీడాకారుడుగా ఉన్నత స్థితికి చేరేందుకు ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారని మహేష్‌బాబు తెలిపారు. తాతా, స్థానికులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

ఒలింపిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా 'యలవర్తి'

గుడివాడటౌన్: ఒలింపిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా గుడివాడ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో వివిధ క్రీడా సంఘాలు యలవర్తిని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గుడివాడకు చెందిన వెంకటేశ్వరరావు, ఎం.ప్రసాద్ ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ మాజీ జిల్లా కార్యదర్శి కె.పి.రావు, వివిధ క్రీడా సంఘాల అధ్యక్షులు పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో యలవర్తిని అభినందించారు.

సీబీఎఫ్‌సీలో రమాదేవికి స్థానం

నియామకంపై పలువురు హర్షం

నాగాయలంక : సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్‌సర్టిఫికెట్ సభ్యురాలిగా పర్రచివర సర్పంచ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగాది రమాదేవి నియమితులయ్యారు. పార్టీ అధిష్ఠానం నుంచి ఆమెకు నియామకఉత్తర్వులు అందాయి. అవనిగడ్డ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి చేస్తోన్న కృషిని గుర్తించి ఎం.వెంకయ్యానాయుడు నామినేటెడ్ పదవీకి తనను నియమించడంపై ఆనందం వ్యక్తంచేశారు. రమాదేవిని పార్టీనేతలు, అభిమానులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎ.వి.ఎల్.నారాయణ, బొర్రా వెంకటేశ్వరరావు, చన్నగిరి లతామోహన్, తుంగల రాము, బండ్రెడ్డి బోసు, బండ్రెడ్డి భాస్కరరావు, మట్టా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. రమాదేవి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ఉన్న తనను గుర్తించి సభ్యురాలిగా నియమించినందుకు ప్రధాని మోదీ, జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా, జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.


రమాదేవిని సత్కరిస్తున్న బీజేపీ నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న విశ్వజిత్ కుమార్


ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

మరో స్వాతంత్ర్య ఉద్యమానికి సిద్ధం కావాలి

'సేవ్ ఇండియా - చేంజ్ ఇండియా'లో యువతకు ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి విశ్వజిత్ పిలుపు

నందిగామ: దేశంలో మరో స్వాతంత్ర్య ఉద్యమానికి యువత సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి విశ్వజిత్ కుమార్ కోరారు. 'సేవ్ ఇండియా - చేంజ్ ఇండియా' పేరుతో జరుగుతున్న లాంగ్ మార్చ్ మంగళవారం నందిగామ చేరుకుంది. దీనికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. విశ్వజిత్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో పేదరికం పెరిగిపోతుందన్నారు. జాతీయ స్థాయిలో సంపద అంతా కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమైయుందన్నారు. 75 శాతం మంది ప్రజలు పేదరికంలో మగ్గిపోతున్నారన్నారు. యువతకు ఉపాధి దొరకడం లేదన్నారు. రాష్ట్రంలో నాలుగు వందల కానిస్టేబుళ్ల పోస్టులకు నోటిఫికేష్ విడుదల చేస్తే 19 వేల మంది దరఖాస్తు చేశారంటే నిరుద్యోగులుం ఎంత మంది ఉన్నారో అర్థ మవుతుందన్నారు. విద్య, వైద్యం పూర్తిగా వ్యాపారంలా మారిందన్నారు. చదువు కోవా లంటే లక్షల రూపాయల ఫీజులు చెల్లించాల్సి వస్తుందని, దీని వల్ల పేదలు విద్యకు దూరమవుతున్నారన్నారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. వారి ప్రతిభను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. ఏఐఎస్ఎఫ్ జాతీయ నాయ కులు వలీఉల్లాఖాద్రి, తిరుమలై, అపరిజిత్, రాష్ట్ర నాయకులు ఎం.వి.సుబ్బారావు, విశ్వనాథ్, పరుచూరి రాజేంద్ర, అనిల్, గోపీనాథ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

నటరాజ్	: వైశాఖం	సిరికృష్ణ	: గౌతమ్‌నంద
రేవతి	: దువ్వాడ జగన్నాధం	సిరి వెంకట్	: ఫిదా
మినీ రేవతి	: అంధగాడు	వెంకటేశ్వర	: నిన్నుకోరి
వినాయక్	: మాయామాల్	రామ్‌శాంతి	: బాహుబలి -2
		బృందావన్	: పటేల్‌సర్
		రామరాజు	: వాసుకి

ఫుట్‌పాత్‌లు, రోడ్డు మార్జిన్లు

ఆక్రమణల పాలు


లక్ష్మీటాకీసు సెంటర్‌లో రోడ్డు మార్జిన్‌లో షాపులు


కూరగాయల మార్కెట్ వద్ద రోడ్డు మార్జిన్లు ఆక్రమించిన వ్యాపారులు


రోడ్డుపైకి చొచ్చుకువచ్చిన షాపు, రోడ్డుపై నిలిపిన ఆటోలు

మచిలీపట్నం-టౌన్: పట్టణంలో రోడ్ల మార్జిన్‌లు, ఫుట్‌పాత్‌లను యధేచ్ఛగా ఆక్రమిస్తున్నారు. పురపాలక సంఘం లక్షలు వెచ్చించి ఫుట్‌పాత్‌లు నిర్మించింది. కోనేరుసెంటర్ నుంచి చింతచెట్టు సెంటర్ వరకు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు నడుపుతున్నారు. లక్ష్మీటాకీసు సెంటర్‌లో రోడ్డు మార్జిన్‌లో బడ్డీలు పెట్టి ఆక్రమించారు. షాపులకు షెల్టర్లను నిర్మించారు. పోర్టురోడ్డులో మార్జిన్లు వ్యాపారులు కబ్జా చేశారు. మునిసిపల్ ఆఫీసు ఎదురుగా కూరగాయలు, పూలు పళ్ల వ్యాపారులు ఆక్రమించారు. ఇలా నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లోని రోడ్ల మార్జిన్‌లు ఆక్రమణలకు గురయ్యాయి. ఒకరోజు మార్జిన్‌లోని ఆక్రమణలను టౌన్‌ప్లానింగ్, ట్రాఫిక్ పోలీసులు తొలగించగా సాయంత్రాని కల్లా మళ్లీ వెలిశాయి. ఈ ఆక్రమణలపై కలెక్టర్ లక్ష్మీకాంతం సీరియస్ అయ్యారు. ఆక్రమణలను తొలగించి ప్రమాదాలను అరికట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

ఆక్రమణలను తొలగిస్తూనే ఉన్నాం
నాగేంద్రప్రసాద్, టౌన్‌ప్లానింగ్ ఆఫీసరు



ఆక్రమణలను తొలగిస్తూనే ఉన్నాం. చాలా మందికి నోటీసులు జారీ చేశాం. అయితే మళ్లీ ఆక్రమిస్తున్నారు. ఇక యుద్ధ ప్రాతిపదికన ఆక్రమణలను తొలగిస్తాం.


గుండుపాలెంలో వరి పొలాన్ని పరిశీలిస్తున్న రైతు శిక్షణ కేంద్ర అధికారి పద్మజ, ఏఈవో రెడ్డి ప్రసాద్

వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

మచిలీపట్నం-రూరల్: వరి సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని వ్యవసాయశాఖ రైతు శిక్షణ కేంద్ర విజయవాడ అధికారి పద్మజ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుండుపాలెంలో రైతులకు శిక్షణ సమావేశం నిర్వహించి, వరి సాగును పరిశీలించారు. వరి సాగులో వివిధ పద్ధతులను రైతులకు వివరించారు. విత్తన శుద్ధి, విత్తన ఎంపిక, తక్కువ కాలపరిమితిలో పంట చేతికందేలా చేయాల్సిన పద్ధతులను తెలిపారు. సేంద్రియ, రసాయనిక ఎరువులు ఎంతమేరకు వినియోగించాలి అనే అంశాలను తెలిపారు. ఏఈవో రెడ్డిప్రసాద్, ఎంపీఈవోలు శ్రావణి, ప్రశాంత్, సర్పంచ్ నిమ్మగడ్డ శిరీష, పురుషోత్తం, నీటి సంఘ అధ్యక్షుడు వడ్డమూడి విక్రమరావు పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు ప్రభుత్వం అన్ని రకాల సాయం

మచిలీపట్నం-రూరల్: బ్రాహ్మణులకు ప్రభుత్వం అన్ని రకాల సాయం చేస్తుందని బ్రాహ్మణ కార్పొరేషన్ మచిలీపట్నం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పి.వి.ఫణికుమార్ అన్నారు. మంగళవారం రామానాయుడుపేటలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విదేశీ విద్య, స్కాలర్‌షిప్పులు, వేద విద్య తదితర పథకాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. విదేశీ విద్యకు రూ.10 లక్షల వరకు ప్రభుత్వం సాయం చేస్తోందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేటప్పుడు అన్ని రకాల పత్రాలను జత పరచాల్సిన అవసరముందన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ వాలంటీర్ పోడవరపు ప్రసూన, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన జిల్లా అధ్యక్షుడు మోపర్తి సుబ్రమణ్యం, పరిమి, ఎన్.వి.సత్యనారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బ్రాహ్మణ కార్పొరేషన్ కో- ఆర్డినేటర్ ఫణికుమార్

రిజర్వాయర్లలో పుష్కలంగా తాగునీరు

మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్


విలేఖరులతో మాట్లాడుతున్న బాబాప్రసాద్

మచిలీపట్నం-టౌన్: తరకటూరు రిజర్వాయరులో నీరు పుష్కలంగా ఉందని, అందుకే ప్రతి రోజూ పట్టణంలో తాగునీరు అందిస్తున్నామని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ పేర్కొన్నారు. చైర్మన్ ఛాంబర్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తరకటూరు రిజర్వాయర్‌లో ఉన్న నీరు నెలా పదిహేను రోజుల వరకు వస్తుందన్నారు. పుట్లమ్మ చెరువులోని నీటిని కూడా రిజర్వాయర్లకు పంపుతున్నామన్నారు. ఆగస్టులో కాలువలకు నీరు వదులుతారని, ఆ నీరురాగానే మళ్లీ చెరువులు నింపుతామన్నారు. అయితే వైసీపీ నాయకులు వార్డుల్లో తాగునీరు సరిగా రావడం లేదని విమర్శించడం సబబు కాదన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీరు సరఫరా చేస్తున్నామని, గతంలో కన్నా ఎక్కువగా అలం వాడుతున్నారన్నారు. పైపులైన్లు లీకులు ఉండే చోట నీటి రంగు మారితే వెంటనే సరి చేస్తారన్నారు. పలు వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలి

మచిలీపట్నం-టౌన్: విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని నోబుల్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బి.జార్జిస్టీఫెన్ అన్నారు. స్థానిక నోబుల్ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఎంఎస్‌సి ప్రవేశ పరీక్షల శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జార్జిస్టీఫెన్ మాట్లాడుతూ, నెట్, సెట్ వంటి ప్రవేశ పరీక్షలకు కూడా శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. రసాయన శాస్త్ర విభాగ అధిపతి టి.బెంజిమన్, అధ్యాపకులు డా.దివాకర్, ప్రమీలాజ్యోతి, లక్ష్మి, తదితరులు మాట్లాడారు.


విద్యార్థులకు టీకాలు వేయిస్తున్న ఆర్డీవో సాయిబాబు తదితరులు

టీకాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

మచిలీపట్నం-రూరల్: రుబెల్లా టీకాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఆర్డీవో సాయిబాబు అన్నారు. తాళ్లపాలెం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జడ్పీహైస్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు తట్టు, పొంగు టీకాలను విద్యార్థులకు వేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, నాలుగు వారాలు పాఠశాలలు, గ్రామాలు, పీహెచ్‌సీలలో టీకాలు వేస్తారన్నారు. ఎమ్డీవో జి.వి. సూర్యనారాయణ, సర్పంచ్ వాలిశెట్టి రవిశంకర్, డాక్టర్లు మౌనిక, ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ, హెల్త్ సూపర్ వైజర్ రామచంద్రరావు, ఎంపీఈవో ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.


చిన్నాపురంలో ధర్నా చేస్తున్న కాపు జేఏసీ నాయకులు

ముద్రగడ పాదయాత్ర ప్రజాస్వామ్యబద్ధం

మచిలీపట్నం-రూరల్: ముద్రగడ పాదయాత్ర ప్రజాస్వామ్యబద్ధమని ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. మండల పరిధిలోని చిన్నాపురంలో మంగళవారం మచిలీపట్నం కాపు జేఏసీ ఆధ్వర్యంలో ఆరో రోజున నిరసనలో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ, ముద్రగడ పద్మనాభం అనేక ఉన్నత పదవులు అధిరోహించిన మహోన్నత మైన వ్యక్తిత్వం కలవారన్నారు. రాజ్యాంగంలోని ప్రతి హక్కును ఆయా సంఘాల వారు సాధించుకోవడం పరిపాటన్నారు. కాపు కులస్థులను ఎన్నికలకు వాడుకొన్న టీడీపీ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను నెరవేర్చాలని మాత్రమే శాంతియుతంగా పాదయాత్ర చేపడుతున్నారన్నారు. కాపులపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేవారన్నారు. పాదయాత్ర కాపు సమాజం అవశ్యకతను పార్టీలకు తెలియజేస్తుందనే భయంతో కిర్లంపూడిలో కాశ్మీర్ పాలనలాగా పోలీసు పహారా చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి పదవుల్లో ఉండి తోటి కాపు నేతకు జరుగుతున్న అవమాన్ని చూస్తూ ఊరుకున్న వారికి చరిత్ర ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో గంటా సురేష్, అనుమకొండ కృష్ణ, అనుమకొండ రామకృష్ణ, చలమలశెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గీతా ప్రవచనం జయప్రదం చేయండి

మచిలీపట్నం-టౌన్: వాసుదేవ గోశాల, దేశీయ గోవంశ సంరక్షణ సంఘం ఆధ్వర్యంలో బుధ, గురువారాలలో టీడీపీ కల్యాణ మండపంలో నిర్వహించనున్న గీతా ప్రవచన కార్యక్రమాలను విజయవంతం చేయాలని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ కోరారు. మంగళవారం చైర్మన్ చాంబర్‌లో గీతాప్రవచన ఆహ్వాన పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఫ్లోర్‌లీడర్ సుబ్రహ్మణ్యం, శేషుబాబు, చలమలశెట్టి రమేష్, అమీర్, కొండ్రు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న చైర్మన్ బాబాప్రసాద్

బందరుతో పింగళికి విడదీయరాని అనుబంధం

నేడు పింగళి వెంకయ్య జయంతి

మచిలీపట్నం-టౌన్: జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యకు బందరుతో విడదీయరాని అనుబంధం ఉంది. వెంకయ్య బందరు హిందూ హైస్కూల్‌లో 6 నుంచి 11వ తరగతి వరకు చదువుకున్నారు. ఆ తరువాత ఇతర ప్రాంతాలలో ఉన్నత విద్యను అభ్యసించారు. స్వాతంత్ర్య సమరయోధుడు కోపల్లె హనుమంతరావు బందరులో స్థాపించిన ఆంధ్రజాతీయ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశారు. 1911 నుంచి 1923 వరకు ఇక్కడ లెక్చరర్‌గా పనిచేశారు. విద్యార్థులకు వ్యవసాయం, చిత్రలేఖనం నేర్పించేవారు. జపాన్ వెంకయ్య, వజ్రాల వెంకయ్య, పత్తి వెంకయ్యగా పేరు పొందిన పింగళి వెంకయ్య జాతీయ కళాశాలలో లెక్చరర్‌గా ఉన్న రోజుల్లో జాతీయ జెండాను రూపొందించారు. 1921 ఏప్రిల్ ఒకటిన మహాత్మాగాంధీకి తాను రూపొందించిన జాతీయ జెండాను ఇచ్చి జెండా వెంకయ్యగా పేరు పొందారు.



పింగళి వెంకయ్య పనిచేసిన ఆంధ్ర జాతీయ కళాశాల

పింగళి వెంకయ్య వీధి..

పింగళి వెంకయ్య పనిచేసిన ఆంధ్రజాతీయ కళాశాల వీధికి ఇప్పటి పాలక వర్గం పింగళి వెంకయ్య వీధిగా నామకరణం చేశారు. స్థానిక రోడ్డు, భవనాలశాఖ అతిథి గృహం సెంటర్‌లో చిలకలపూడి పోలీసుస్టేషన్ పక్కన ఆయన విగ్రహం ఏర్పాటు చేశారు.

మా కళాశాలలో పనిచేయడం గర్వకారణం

జి.వి.శారదాదేవి, ప్రిన్సిపాల్

మా ఆంధ్ర జాతీయ కళాశాలలో పింగళి వెంకయ్య పనిచేయడం మాకు గర్వకారణం. ఆయన జయంతి సందర్భంగా పింగళి చేసిన సేవలను మా విద్యార్థులకు వివరిస్తాం. నాక్ బృందం మాకు ప్రశంసాపత్రం ఇచ్చినపుడు జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య చదువుచెప్పిన విద్యాసంస్థగా గుర్తించారు. మాకు, మా విద్యార్థులకు ఇదొక స్ఫూర్తి.



డ్రైవర్‌కు పరామర్శ

మచిలీపట్నం-టౌన్: జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవరు సుబ్రహ్మణ్యంను మంగళవారం వైసీపీ నాయకులు చిన్నం నానిబాబు తదితరులు పరామర్శించారు. ప్రజాసేవ చేసే సుబ్రహ్మణ్యంపై దాడికి దిగడం గర్హనీయమని కౌన్సిలర్ అజ్గర్, వైసీపీ నాయకులు ధనికొండ శ్రీనివాస్ అన్నారు. నాగరాజు, వీర్ల వెంకయ్య, వాడపల్లి రమేష్, నాంచారయ్య, నాని తదితరులు పరామర్శించారు.

రోడ్లు, డ్రెయిన్ నిర్మించాలని వినతి

మచిలీపట్నం-టౌన్: పురపాలక సంఘం పరిధిలోని 42వ వార్డులో ఈడేపల్లి వినాయకుని గుడి వద్ద రోడ్డు, డ్రెయిన్ నిర్మించాలని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్‌కు ఆ వార్డు ప్రజలు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్ శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులు నియమాలు పాటించాలి

మచిలీపట్నం-రూరల్: హజ్ యాత్రకు వెళుతున్న వివిధ ప్రాంతాలకు చెందిన ముస్లింలకు మంగళవారం రాజుపేటలోని షాదీఖానాలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దావతె ఇస్లామ్ ఆధ్వర్యంలో కర్ణాటక రాయచూర్ నుంచి విచ్చేసిన మౌలానా ఖలందర్ రజ్వీ యాత్రకు సంబంధించి శిక్షణ నిచ్చారు. యాత్రలో పాటించాల్సిన నియమ నిబంధనలు, విశిష్టత కలిగిన మదీనా నగరం తదితర విశేషాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ సిలార్‌దాదా, సికందర్‌ఖాన్, షఫివుల్లా, మత గురువులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 1 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 1 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 1 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 1 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి

'మీ ఇంటికి - మీ భూమి'లో రైతు సమస్యల పరిష్కారం

తహసీల్దారు నారదముని

మచిలీపట్నం-రూరల్: ప్రభుత్వం రైతు సమస్యలు పరిష్కరించటానికి ప్రతిష్ఠాత్మకంగా మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమం నిర్వహిస్తోందని, ఈ సదవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని తహసీల్దారు నారదముని అన్నారు. మంగళవారం మూడో విడత రెవెన్యూ గ్రామ సభను మండల పరిధిలోని భోగిరెడ్డిపల్లిలో తహసీల్దారు ప్రారంభించారు. రైతులు పొలం కొనుగోలు చేసి అడంగల్‌లో పేరు నమోదు కాకపోతే ఆ రైతుకు రుణాలు, క్రాప్ ఇన్సూరెన్స్, ఎరువులు, విత్తనాలు తదితర సౌకర్యాలు అందక ఇబ్బంది పడకుండా ఈ ప్రభుత్వం బృహత్తర కార్యక్రమం చేపట్టిందన్నారు. అడంగల్‌లో పేరు, పొలం విస్తీర్ణంలో లోపాలు, వారసత్వపు ఆస్తులు తదితర సమస్యలను పరిష్కరించుకోవటానికి తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరగాల్సి ఉంటుందని, అటువంటి సమస్యలను తక్షణమే పరిష్కరించటానికి ఈ గ్రామ సభలు ఉపయోగపడతాయన్నారు. 2వ విడత మీ ఇంటికి - మీ భూమి ద్వారా భోగిరెడ్డిపల్లిలో 96 దరఖాస్తులు రాగా 92 సమస్యలకు పరిష్కరించినట్లు గ్రామ వీఆర్వో శైలజ తెలిపారు. సాయంత్రం వరకు జరిగిన గ్రామ సభలో మొత్తం 64 మంది రైతులు అర్జీలు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తమ్మన వెంకట ప్రభావతి, ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ లంకే నారాయణప్రసాద్, ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ, ఆర్డీవో సాయిబాబు, వీఆర్వోలు, తమ్మన మురళి, ఎంపీటీసీ కందుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మీ ఇంటికి - మీ భూమిలో పాల్గొన్న తహసీల్దారు నారదముని, ఎంపీపీ వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ నారాయణప్రసాద్, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ తదితరులు

పట్టణానికి నూతన శోభ

మంత్రి రవీంద్ర

మచిలీపట్నం - టౌన్: పలు అభివృద్ధి ప్రణాళికలతో బందరు పట్టణానికి నూతన శోభను చేకూరుస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహంలో మంగళవారం అధికారులు, కౌన్సిలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి రవీంద్ర మాట్లాడారు. ప్రధాన రహదారులలో సెంట్రల్ డివైడర్లు ఏర్పాటు చేశామన్నారు. బీచ్ రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేశామని, అమృత్ స్కీం కింద ఎనిమిది రిజర్వాయర్లు ఏర్పాటుచేస్తున్నామన్నారు. రూ.15 కోట్లతో కెనడి రోడ్డు అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, టీడీపీ నాయకులు కొనకళ్ల బుల్లయ్య, గొర్రెపాటి గోపీచంద్, ఇలియాస్ పాషా, డీకా గుప్తా, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడితే సమాచారమివ్వండి

ఉపసభాపతి బుద్ధప్రసాద్

పులిగడ్డ (అవనిగడ్డ రూరల్): ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, రాజకీయ నేతలు ఎవరైనా అవినీతికి పాల్పడితే ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన టోల్‌ఫ్రీ నెంబర్ 1100కు సమాచారమివ్వాలని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. పులిగడ్డ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన మీ ఇంటికి మీ భూమి గ్రామసభ మండల ప్రత్యేకాధికారి టి.మోహనరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, అధికారులు పనులు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తుంటే 1100కి సమాచార మందివ్వాలన్నారు. ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా ప్రతిపక్ష నాయకులు అసత్య ఆరోపణలు చేస్తుండటం తగదన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రైతుల సేవలో రెవెన్యూశాఖ' అనే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలను మీ సేవ కేంద్రాల ద్వారానే పరిష్కరిస్తున్నట్లు తహసీల్దారు ఆసియా నాయక్ చెప్పారు. మండలంలో 260 మంది రైతులకు భూ సమస్యల పరిష్కారం కోసం పత్రాలు అందించామని, వాటిల్లో లోపాలు ఉంటే గ్రామసభల్లో సరిచేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఇద్దరు రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను బుద్ధప్రసాద్ అందజేశారు. మండల ప్రత్యేకాధికారి తాళ్లూరి మోహనరావు, ఎంపీడీవో సునీతా శర్మ, ఎస్సై మణికుమార్, ఎంపీపీ కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'ద లైఫ్ డివైన్' గ్రంథ రచయిత ఎవరు?

హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం

2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్

3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం

4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్

5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్వడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ

6. 'న్యూ ఇండియా' పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్

7. 'ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ

8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్

9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899

10. బెనారస్‌లో 'కేంద్రీయ హిందూ కళాశాల'ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

11. 'భగవద్గీత'ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్

12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్

13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్


14. 'ద లైఫ్ డివైన్' అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్

15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్

16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ

17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లీన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా

18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా



కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

19. 'న్యూ ఇండియా' డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916

20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్

21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914

22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి

23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాభాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ



బాలగంగాధర్ తిలక్



అనిబిసెంట్

24. 'బాయ్ స్కౌట్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్

25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా

26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో 'థియోసాఫికల్ కళాశాల'ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లీన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య

27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి

28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్

29. బ్రిటిష్ సారథ్యం కింద ఉంచుతూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్

30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ

31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్

32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్ట్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా

33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి

34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్

35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి

36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ

37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా

38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా

39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్

40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918

41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ

42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు

43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42

44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్

45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917

46. 'వందేమాతరం' అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్

47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్

48. 'సావిత్రి' అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్

49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

		15) డి	24) బి	33) డి	42) సి
		16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ
1) బి	8) ఎ	17) బి	26) సి	35) డి	44) బి
2) ఎ	9) బి	18) సి	27) డి	36) డి	45) సి
3) సి	10) సి	19) డి	28) ఎ	37) సి	46) బి
4) బి	11) డి	20) బి	29) బి	38) బి	47) సి
5) ఎ	12) బి	21) సి	30) డి	39) ఎ	48) డి
6) డి	13) ఎ	22) ఎ	31) సి	40) బి	49) బి
7) సి	14) ఎ	23) డి	32) బి	41) డి	

JOBS ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబిసిలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలకైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ **ఖాళీలు:** 142
ట్రేడ్స్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటిఎస్ 1, దోబి 1, టైలర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిఫార్మసీ/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
ఎంపిక: ఫిజికల్ అండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

బయోమెట్రిక్‌పై విద్యార్థులకు అవగాహన

బంటుమిల్లి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు బయోమెట్రిక్ అటెండెన్స్‌పై అవగాహన కల్పించారు. కళాశాల విద్యార్థులకు కూడా బయోమెట్రిక్ ద్వారా అటెండెన్స్ తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో వారి వివరాలు పొందుపరిచారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాల్మన్‌రాజు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే మీ ఇంటికి-మీ భూమి

పెడన రూరల్: రైతులు తమ వ్యవసాయ భూముల పరిరక్షణ కోసం మీ ఇంటికి-మీ భూమి ద్వారా చట్టబద్ధత కల్పించుకోవాలని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు పేర్కొన్నారు. జింజేరు, మడక గ్రామాల్లో మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మడక, జింజేరు గ్రామాల్లో 50కి పైగా దరఖాస్తులు అందాయని తహసీల్దార్ ఎంవి సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి టీఎస్‌ఏ ప్రసాద్, ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు, వ్యవసాయ అధికారి జోగేంద్రప్రసాద్, ఆర్ఐ అనీల్‌కుమార్, సర్పంచ్‌లు శ్రీనివాసరావు, వేణుగోపాల్, కార్యదర్శులు ప్రసాద్, ఉమాదేవి పాల్గొన్నారు.

గూడూరులో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు చిలుకోటి గోపాలకృష్ణ గోఖలే పేర్కొన్నారు. మండల పరిధిలోని రామరాజుపాలెం, ఆకుమర్రు గ్రామ పంచాయతీల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పెద్ది రోజా, సర్పంచ్‌లు గంజాల వెంకటేశ్వరమ్మ, బొల్లా అంకబాబు, సత్యనారాయణ, వీఆర్వో కాకుళేశ్వరరావు, దేవాదాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

బంటుమిల్లిలో మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు పేర్కొన్నారు. మండలంలోని ముంజులూరు గ్రామంలో మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేఖరరావు, సర్పంచ్ కూనపరెడ్డి సులోచన, ఆర్ఐ వన జాక్షి, వీఆర్వో గణేష్, సర్వేయర్ దాసు, జడ్పీటీసీ సభ్యురాలు కరుణజ్యోతి పాల్గొన్నారు.

కృత్తివెన్నులో మండల పరిధిలోని చినగొల్లపాలెం గ్రామంలో మీఇంటికి-మీ భూమి నిర్వహించారు. భూసమస్యలపై 44 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ భరత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బాపూజీ పాల్గొన్నారు.



మంజులూరు గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాగిత



రామరాజుపాలెంలో...



చినగొల్లపాలెంలో రైతుకు పాస్‌బుక్ అందజేస్తున్న తహసీల్దార్ భరత్‌రెడ్డి

అంగన్‌వాడీ నిర్మాణంపై ఆరా

● 'ఆంధ్రజ్యోతి' కథనంపై స్పందించిన ఉన్నతాధికారులు

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

కృత్తివెన్ను: ప్రమాదకర ప్రదేశంలో అంగన్‌వాడీ భవనం నిర్మాణం చేపట్టడంపై ఐసీడీఎస్ జిల్లా అధికారులు ఆరా తీశారు. మంగళవారం మండల పరిధిలోని గరిశపూడి గ్రామంలో కాలువ, చెరువుల మధ్య ప్రమాదకర ప్రదేశంలో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవన నిర్మాణంపై 'అటు కాలువ-ఇటు చెరువు' పేరుతో 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమయ్యింది. దీనిపై ఐసీడీఎస్ జిల్లా ఉన్నతాధికారులు స్థానిక డివిజన్ అధికారులను వివరణ కోరారు. దీనిపై బంటుమిల్లి ప్రాజెక్ట్ ఐసీడీఎస్ సీడీపీవో విజయలక్ష్మి, జిల్లా పీడీకి వివరణ ఇచ్చారు. అంగన్‌వాడీ భవన నిర్మాణానికి స్థలం చూపాలని, పంచాయతీ పాలకులను కోరగా వారు ప్రస్తుతం నిర్మాణం చేపట్టిన స్థలాన్ని చూపి, పంచాయతీ తీర్మానం అందించినట్లు తెలిపారు. గ్రామ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ భరత్‌రెడ్డి తీర్మానించారన్నారు. వెనుకవైపు కాలువ, ముందు చెరువులున్న మాటే వాస్తవమేనన్న అధికారులు చిన్నారులకు ఎటువంటి ప్రమాదం సంభవించకుండా అన్ని చర్యలు తీసుకుంటామని సీడీపీవో విజయలక్ష్మి వివరణలో పేర్కొన్నారు.

నారు చివర్లు తుంచి నాట్లు వేయాలి

బంటుమిల్లి: మండలంలో మల్లపురాజుగూడెం, పి.రావిగుంట గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఏవో అనంతలక్ష్మి మాట్లాడుతూ నారు చివర్లు తుంచి నాట్లు వేస్తే వ్యాధులు తక్కువగా వస్తాయని తెలిపారు. సహజంగా వరినాట్లులో చీడపురుగులు, దోమ వంటివి వృద్ధి చెందడానికి నారు చివరి భాగాలు దోహదపడతాయని ఆమె తెలిపారు. రైతులు పలుచగా నాట్లు వేస్తే దుబ్బు పెద్దదిగా పెరిగి అధిక దిగుబడి వస్తుందని, దోమ, చీడ నివారణ సులువుగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అధ్వానంగా కంకటావ-కత్తులవానిపాలెం రహదారి



గోతులమయంగా ఉన్న రహదారి

గూడూరు: మండలంలోని కంకటావ నుంచి శివారుపాలెం కత్తులవానిపాలెం వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. మార్గమధ్యంలో పలుచోట్ల రోడ్లు కోతకు గురవడంతో అంచులు విరిగా పడుతున్నాయి. పలుచోట్ల తారు లేచి పోయి గోతులు ఏర్పడ్డాయి. వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా రహదారులపై నుంచి వాహనాలు జారి కిందపడే పరిస్థితులు ఉన్నాయి. అంతేకాకుండా రోడ్డు ప్రారంభంలో ఎలకుర్రు డ్రెయిన్‌పై సుమారు 40 ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. వంతెన అడుగున పిచిమొక్కలు పెరిగి చిట్టడివిని తలపిస్తోంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారికి మరమ్మతులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

బంటుమిల్లి ఏవోగా అనంతలక్ష్మి



ఏవో అనంతలక్ష్మి

బంటుమిల్లి: స్థానిక వ్యవసాయశాఖ సహాయ సంచాలకుల కార్యాలయంలో ఇన్‌చార్జి ఏవోగా బి.అనంతలక్ష్మి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఏవో సురేష్ బదిలీపై వెళ్లడంతో అనంతలక్ష్మి పదవీబాధ్యతలు స్వీకరించారు. మొవ్వ మండల వ్యవసాయశాఖ కార్యాలయం నుంచి బదిలీపై బంటుమిల్లి వచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ సిబ్బంది, ఆత్మ కమిటీ చైర్మన్ ఓవై చలం ఆమెకు అభినందనలు తెలిపారు.

పిల్లలను వ్యాధుల నుంచి కాపాడాలి

పెడన: తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించి తమ పిల్లలను తట్టు, పొంగు వంటి వ్యాధుల నుంచి కాపాడుకోవాలని చైర్మన్ బండారు ఆనందప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక బ్రహ్మపురంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఆయన ఎమ్మార్ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కమిషనర్ సుబ్బారావు, కౌన్సిలర్లు బూసం దుర్గాంబ, ఉమ్మిటి అక్కనాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో ప్రాణాంతక వ్యాధులైన తట్టు, పొంగు వ్యాధులను సమాజం నుంచి పారద్రోలేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీజిల్స్-రుబెల్లా టీకాలను ఉచితంగా అందిస్తున్నాయని ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని మల్లవోలు పాఠశాలలో మంగళవారం చిన్నారులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికీ టీకాలు వేయించాలని సూచించారు

బంటుమిల్లిలో మండలంలోని బంటుమిల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి అనిత, చినపాండ్రాక వైద్యాధికారి కరీముల్లా ఆధ్వర్యంలో ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు కాగిత కృష్ణప్రసాద్, జడ్పీటీసీ దాసరి కరుణజ్యోతి, బంటుమిల్లి సర్పంచ్ యిల్లూరి పద్మజ, యిల్లూరి లీలాకృష్ణ, బొల్లా వెంకన్న, కాగిత శ్రీనివాసరావు, ఎంఈవో ప్రసాద్, వైద్యసిబ్బంది అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



పెడనలో.. పాల్గొన్న చైర్మన్ ఆనందప్రసాద్, కమిషనర్ సుబ్బారావు

కృత్తివెన్నులో తట్టు, రుబెల్లాను నివారించేందుకు ప్రభుత్వం తలపెట్టిన ఎమ్మార్ టీకాల కార్యక్రమం అన్ని గ్రామాల్లో ప్రారంభమయ్యింది. శీతనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్ని గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు టీకాలను అందించారు. సుమారు 90 శాతం లక్ష్యాన్ని పూర్తిచేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చిలుకూరి చంద్రశేఖర్, సర్పంచ్ తమ్ము లక్ష్మి, ఎంఈవో సుబ్రమణ్యేశ్వరరావు, సీహెచ్‌వో ఆంజనేయులు, హెచ్‌ఎస్ భగవాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న హెచ్‌ఎం తదితరులు

కృత్తివెన్ను: మండలంలోని పెన్నమదిబ్బ ఎంపీపీ పాఠశాలాలో ఎనిమిదేళ్లుగా ఎస్జీటీ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఫణికుమార్ బదిలీ కావడంతో మంగళవారం ఆయనను తోటి ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సేవాలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సైకం ఆదినారాయణ, ఉపాధ్యాయులు కొప్పినీడి సూర్యప్రకాష్, చంద్రమోహన్, గ్రామపెద్దలు అప్పారావు, రామజోగి, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన ఉపాధ్యాయులు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండలంలో ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి ఉపాధ్యాయులు మంగళవారం విధుల్లో చేరారు. మొత్తం మండలంలో 51 మంది ఉపాధ్యాయులు బదిలీ కాగా, 24 మంది మండలంలో బయట నుంచి వచ్చిన ఉపాధ్యాయులు బాధ్యతలు స్వీకరించారు. 29 మంది బయట మండలాల నుంచి బదిలీపై రాగా, మంగళవారం 24 మంది మాత్రమే బాధ్యతలు స్వీకరించారు. అలానే మండలంలో స్కూల్స్ మారిన 22 మంది మంగళవారమే వారు మారిన పాఠశాలల్లో చేరినట్లు ఎంఈవో భవిరి శంకరనాథ్‌బాబు తెలిపారు.



పెంజంద్రలో నీటి మధ్యలో పాఠశాల భవనం

వర్షం వస్తే...తటాకమే

గుడ్లవల్లేరు: పెంజంద్ర జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో పడమర వైపు ఉన్న భవనాలు చెరువులో ఉన్న మాదిరిగా తయారయ్యాయి. భవనాలకు - సీసీ రోడ్లకు మధ్య వర్షం నీటితో కొలనుగా తయారైంది. ఔట్‌లెట్ లేకపోవడంతో పడిన వర్షం నీరు అక్కడ నిల్వ ఉండిపోతుంది. దానికి ఔట్‌లెట్ ఏర్పాటు చేయడం కాని, లేదా మెరక చేస్తేకాని పరిస్థితి మారదు. వర్షాకాలంలో నీరు అలా నిల్వ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెంది విషజ్వరాలు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. సంబంధిత అధికారులు ఈ విషయంపై వెంటనే స్పందించి నీరు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రైతులను ఇబ్బంది పెట్టం: జేసీ

నందివాడ: రైతులకు ఇబ్బంది లేకుండా వంతులవారీగా ఖరీఫ్‌సాగు నీటిని సరఫరా చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్-2 మార్కండేయులు అన్నారు. మండలంలోని దోసపాడు, అరిపిరాల ఛానల్స్‌ను తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణతో కలసి మంగళవారం పరిశీలించారు. దోసపాడు, అరిపిరాల ఛానల్స్‌కు నీటిని వదిలిన నేపథ్యంలో ప్రవాహానికి సంబంధించి వివరాలను డీఈ కొడాలి బాబును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఖరీఫ్‌సాగుకు ఇబ్బంది లేకుండా వంతులువారీ విధానంతో నీటిని సరఫరా చేస్తోందన్నారు. దోసపాడు ఛానల్‌కు నాలుగురోజుల పాటు నీళ్లు వస్తాయని, సాగుకు మాత్రమే నీటిని ఉపయోగించుకోవాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు కాల్వలపై తిరుగుతూ సాగుకు సంబంధించి నీరు సక్రమంగా అందేలా చూడాలన్నారు. గుర్రపు డెక్క ప్రవాహానికి అడ్డురాకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా చూడాలన్నారు. గుర్రపుడెక్కను యుద్ధప్రాతిపదికన తొలగించాలని డీఈని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈ నిర్మలాసరోజని, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



నందివాడ వద్ద దోసపాడు ఛానల్‌ను పరిశీలిస్తున్న జేసీ-2 మార్కండేయులు, గుత్తా తదితరులు

రైతుల కోసమే మీ ఇంటికి- మీ భూమి

గుడివాడ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రయోజనాలు చేకూర్చడానికి మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని జేసీ -2 మార్కండేయులు అన్నారు. మంగళవారం వలివర్తిపాడు గ్రామంలో మీ ఇంటికి - మీభూమి కార్యక్రమాన్ని జేసీ ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వం అనేక విధాలుగా సంక్షేమ పథకాలు, సబ్సిడీలు అందించి, రైతులకు లాభం చేకూర్చుతుందన్నారు. ఆర్డీవో చక్రపాణి మాట్లాడుతూ వెబ్‌ల్యాండ్ సక్రమంగా సరిగా ఉంచడానికి రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు రైతుల వద్దకు వచ్చి రెవెన్యూ అధికారులు అందించడం సంతోషించదగ్గ విషయమని చెప్పారు. ప్రతి వ్యక్తి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మాజీ ఎంఎల్‌ఏ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ అన్ని విధాలుగా రైతులను ఆదుకోవడానికి ప్రయత్నిస్తోందన్నారు. ప్రతి రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఏదో విధంగా ప్రయోజనం చేకూర్చుతుందని తెలిపారు. తూర్పుకృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు రైతుల అభివృద్ధి కోసం ప్రతి నిత్యం కృషి చేస్తున్నారని చెప్పారు. గత రెండు సంవత్సరాలు నుంచి సకాలంలో వరినాట్లు వేసుకోవడానికి కారణం పట్టిసీమ నీరేనని తెలిపారు. అనంతరం పట్టాదారు పాస్‌పుస్తకాలు, పొజిషన్ సర్టిఫికెట్లు అందజేశారు. తహసీల్దార్ అబ్దుల్‌రహమాన్ మస్తానా, డిప్యూటీ తహసీల్దార్ మదన్‌మోహనరావు, వీఆర్వో శర్మ, మండల దేశం పార్టీ అధ్యక్షుడు వసే మురళీ, టీడీపీ నాయకులు రమేష్ చౌదరి, సతీష్, ఎంఆర్ఐ అవనిగడ్డ కృష్ణసౌజన్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు తల్లిపాలు బలవర్ధకం

గుడివాడ రూరల్: పిల్లలకు తల్లిపాలు శ్రేష్టమైనవని తహసీల్దార్ అబ్దుల్‌రహ్మాన్ మస్తానా అన్నారు. వలివర్తిపాడులో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని తహసీల్దార్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి కృషి చేస్తోందన్నారు. నేటి పిల్లలు బలమైన ఆహారం ఉంటేనే సమాజంలో మంచి పౌరులుగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ డి. విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

గుడివాడ రూరల్: మండలం పర్నాసలో ఉన్న వీర్రాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ పారిశ్రామిక వేత్త వీర్రాజు మంగళవారం ఉచితంగా విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు, దూర ప్రాంతం నుంచి వచ్చే బాలికలకు ఉచితంగా సైకిళ్ళను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సర్పంచ్ పల్లపోతు బసవయ్య, ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణ పాల్గొన్నారు.

పిల్లలకు రూబెల్లా టీకా వేయించాలి

గుడివాడ రూరల్: మండలంలో పిల్లలందరికి తట్టు, పొంగు రూబెల్లా వ్యాక్సిన్‌ను వేయించాలని మోటూరు పీహెచ్‌సీ చైర్మన్ గంటా పాలసులోచనరావు తెలిపారు. మంగళవారం మోటూరు పీహెచ్‌సీలో మండలంలో ఏ విధంగా రూబెల్లా వ్యాక్సిన్ వేయించాలి తదితర అంశాలపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికి రూబెల్లా వ్యాక్సిన్ తప్పనిసర్రిగా వేయించాలని చెప్పారు. సర్పంచ్ చీకటి పుణ్యశ్రీ మాట్లాడుతూ వైద్య సిబ్బంది పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాల వద్దకు వెళ్ళి వ్యాక్సిన్‌లు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మోటూరు పీహెచ్‌సీ వైద్యాధికారి వరప్రసాద్, వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌ల సక్రమ పంపిణీకి కృషి

గుడివాడరూరల్: రూరల్ మండలంలో నూతన పింఛన్‌లను సక్రమంగా పంపిణీ చేయడానికి కృషి చేస్తున్నామని ఎంపీడీవో కె. జ్యోతి అన్నారు. మంగళవారం దొండపాడు పంచాయతీ కార్యాలయం వద్ద వృద్ధులకు పింఛన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పింఛన్‌లు అర్హులైన వారందరికి మంజూరు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు లింగమనేని స్రవంతి, సాగునీటి సంఘం అధ్యక్షుడు లింగమనేని వీరబసవయ్య, కోఆప్షన్ సభ్యుడు కారి జోసఫ్, కార్యదర్శి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దమ్ము చక్రాలతో రోడ్లు ధ్వంసం

గుడివాడ (రాజేంద్రనగర్)/గుడ్లవల్లేరు: గుడివాడ, గుడ్లవల్లేరు ప్రధాన రహదారులపై దమ్ము చక్రాల ట్రాక్టర్లు యథేచ్ఛగా తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ శివార్లలో ఉన్న పంట పొలాల్లో ఖరీఫ్ సాగునిమిత్తం రైతులు పొలాలకు దమ్ము చేయిస్తున్నారు. దమ్ము ట్రాక్టర్ల వారు చక్రాలను పొలాల్లో వాడి, ప్రధాన రహదారిపైకి వచ్చేటప్పుడు వాటిని విడగొట్టి సాధారణ చక్రాలతో నడపాల్సి ఉంది. అలా చేయకపోవడం వల్ల రహదారులు ధ్వంసమవుతున్నాయి. ఈ విషయంపై గతంలో ఉన్నత న్యాయస్థానాలు గ్రామాల్లో కాని, పట్టణాల్లోకాని రహదారులపై దమ్ముచక్రాలతో ట్రాక్టర్లు నడపరాదని, ఒకవేళ నడిపితే చట్టరీత్యా నేరమని స్పష్టం చేశాయి. కానీ అధికారుల నిర్లక్ష్యం వలన ట్రాక్టర్ డ్రైవర్ల లెక్కలేనితనం వల్ల ఆ ఆదేశాలు అమలు కావడం లేదు. గుడ్లవల్లేరులోని బీటీ రోడ్లు, సిమెంట్ రోడ్లపై దమ్ము చక్రాలతో నడుపుతున్నారు. ఇటీవలే ఎంపీడీవో అలా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించినా మార్పులేదు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



గుడ్లవల్లేరులో..



గుడివాడలో...

కూరగాయల ధరలు

టమోట	54					కంద	28
వంకాయ	14					బీట్‌రూట్	30
బీర	18	మిర్చి	26	గోరుచిక్కుడు	26	కీరదోస	28
బెండ	18	క్యారెట్	58	దోస	14	బీన్స్	56
దొండ	20	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	32	కాప్సికం	48
కాకర	20	ఉల్లిపాయలు	13	చేమదుంప	24		

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

భాస్కర్ 70ఎంఎం :	మరకతమణి
భాస్కర్ 35 ఎంఎం :	వైశాఖం
శ్రీరామ్ :	మాయా మహల్
శ్రీలక్ష్మి :	శమంతకమణి
శ్రీ బ్రహ్మ :	దండుపాళ్యం-2
శ్రీ బాలాజి :	టీమ్-5
ఆనంద్ (ఏసీ) :	డిజె
సింధూర(జి3) :	ఫిదా
బొమ్మరిల్లు 70 ఎంఎం :	నిన్ను కోరి
మినీ బొమ్మరిల్లు :	పటేల్ సార్

అందరికీ ఇళ్లు చంద్రబాబు లక్ష్యం


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ యలవర్తి


సదస్సులో పాల్గొన్న మహిళలు

- చైర్మన్ యలవర్తి, మాజీ ఎమ్మెల్యే రావి
- ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం
- సొంత ఇంటి కల నెరవేరిందని సదస్సులోని మహిళల కళ్లలో ఆనందం

గుడివాడటౌన్: ఎన్నో సంవత్సరాలుగా పట్టణంలో అర్హులైన నిరుపేదలు ఎదురు చూస్తున్న సొంత ఇంటి కల నెరవేరబోతుందని, బహుళ అంతస్తులు (జీప్లస్ -3) ఇల్లు నిర్మించి ఇచ్చి ప్రజలు మా పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటున్నామని మాజీ ఎంఎల్‌ఏ రావి వెంకటేశ్వరరావు, యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఏఎన్నార్ కళాశాల ఆడిటోరియంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన టీంను మొదటి విడతగా ఎంపికైన 3309 మంది లబ్ధిదారులకు మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో యలవర్తి మాట్లాడుతూ ఎన్టీఆర్ నియోజకవర్గమైన గుడివాడను అన్ని రంగాల్లో అభివృద్ధికి, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు, హౌస్ ఫర్ ఆల్ స్కీంలో మొదటి విడతగా 3312 గృహాలు మల్టీనేషనల్ కంపెనీలు అత్యాధునిక హంగులతో నిర్మించనున్నాయన్నారు. నేడో, రేపో టెండర్ ఖరారవుతుందని, ఇళ్ళ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు గుడివాడలో త్వరలో భూమి పూజ చేసి ఆడబిడ్డల సొంత ఇంటి కల నెరవేర్చబోతున్నారని అనగానే సదస్సుకు వచ్చిన వేలాది మంది మహిళల్లో ఆనందం వ్యక్తమైంది. చప్పట్లు చరుస్తూ... సొంత ఇంటి కల నెరవేరుతున్నందుకు ఆనంద భాష్పాలు వస్తున్నాయంటూ మహిళలు చెప్పడంతో యలవర్తి మరింత ఉత్సాహంగా మాట్లాడారు. మొత్తం 12 వేల మందికి ఇల్లు ఇచ్చేందుకు 77 ఎకరాల స్థలం ఉందన్నారు. 9500 మంది మూడు విడతల్లో ఇళ్ళు నిర్మించి ఇస్తామన్నారు. మొదట విడతలో నిర్మించేందుకు 3320 గృహాలు సంక్రాంతి శోభతో గృహప్రవేశాలు చేయించాలని చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

మాజీ ఎంఎల్‌ఏ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలు ఉండకూడదని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.జిల్లాలో 16 నియోజకవర్గాల్లో గుడివాడకు అధిక ప్రాధాన్యత ఇచ్చి హియర్‌వాల్ టెక్నాలజీతో మూడు రకాలుగా ఇళ్ళు నిర్మిస్తామన్నారు. 300, 360, 430 చదరపు అడుగుల్లో ఇళ్ళ నిర్మాణం జరుగుతుందన్నారు.

15వ తేదీ నుంచి డీడీలు తియ్యండి

హౌస్‌ఫర్ ఆల్ స్కీంలో మొదటి విడతలో ఎంపికైన 3312 మంది లబ్ధిదారులు మున్సిపల్ కమిషనర్ గుడివాడ పేరున లబ్ధిదారులు ఎంచుకున్న చదరపు అడుగుల మేరకు చెల్లించాల్సిన డిపాజిట్ల డీడీలను ఈ నెల 15వ తేదీల్లో ఆయా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతా నుంచి డీడీ తీసీ మున్సిపల్ కార్యాలయంలో అందజేసి రశీదులను పొందాలని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు చెప్పారు. మధ్యవర్తులను, బ్రోకర్లను, మోసగాళ్ళను నమ్మి లబ్ధిదారులు సొమ్ము ఇవ్వవద్దని కోరారు. ఇళ్ళు ఇప్పిస్తామని చెప్పే బ్రోకర్ల మాట నమ్మవద్దని సదస్సుకు వచ్చిన మహిళలకు వివరించారు. కార్యక్రమంలో కిట్‌కో ఎస్సీ ఎంసీహెచ్. కోటేశ్వరరావు, డీఈ చిన్నోడు, మెప్మా పీడీ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఎం. ప్రమోద్‌కుమార్, శేషగిరిరావు, టీవో ప్రియంవద, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.


గుడ్లవల్లేరు ఏఏఎన్ఎం పాఠశాలలో ఎం.ఆర్. వ్యాక్సిన్‌ను వేస్తున్న వైద్యసిబ్బంది

పిల్లల ఆరోగ్యంతోనే అభివృద్ధి

గుడ్లవల్లేరు : దేశ పురోగాభివృద్ధికి బాలలే వెన్నుముక అని, వారి ఆరోగ్యం బాగుంటేనే రాబోయే రోజులు బాగుంటాయనే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ టీకాలు వేస్తున్నట్లు టీడీపీ గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక ఏఏఎన్ఎం, వీవీఎస్‌ఆర్ హైస్కూల్‌లో ఎం.ఆర్ వ్యాక్సిన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రావి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గుడ్లవల్లేరు మండలంలో తొలిరోజు గుడ్లవల్లేరు పీహెచ్‌సీ పరిధిలో 1566 మంది విద్యార్థులకు, కౌతవరం పీహెచ్‌సీ పరిధిలో 939 మంది చిన్నారులకు 24 పాఠశాలల్లో ఈ వ్యాక్సిన్‌ను వేశారు. మండల వ్యాప్తంగా 14 టీమ్‌లు టీకాలు వేశారు. లయన్స్ జిల్లా ఉపగవర్నర్ వై.టి.సి.ప్రసాద్, లయన్స్ జిల్లా ప్రతినిధులు కొసరాజు వెంకటాద్రి చౌదరి, గుడ్లవల్లేరు పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ చాపరాల బాలాజీ, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శి అంగడాల సతీష్, గుడ్లవల్లేరు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ముప్పిడిశెట్టి ఉమాశంకర్, ఏఏఎన్ఎం హైస్కూల్ డైరెక్టర్ ఎన్.శ్రీనివాసమూర్తి, ప్రిన్సిపాల్ జి.మురళీకృష్ణలు పాల్గొన్నారు.

చంద్రాలలో రైతు సేవలో...

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండలంలో రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం మంగళవారం ఉదయం చంద్రాల గ్రామంలో ప్రారంభించారు. తొలుత రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు గ్రామంలో అన్ని వాడల్లో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. చంద్రాల, చెరువుపల్లి గ్రామాలకు చెందిన రైతులు ఈ సభలో 1బీ అడంగళ్‌లో మార్పుచేర్పులను కోరుతూ 15 మంది రైతులు అర్జీలను పెట్టుకున్నారు. కాగా, వారికి ఆ సభలోనే మార్పులు చేసి 1బీ అడంగళ్లపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాయిన పుష్పావతి, సర్పంచ్ దేవకరుణ, ఎంపీపీ కొసరాజు విజయభారతి, డిప్యూటీ తహసీల్దార్ కనకదుర్గ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


కె.వి.కలవపూడి గ్రామంలో హౌసింగ్ గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

చిత్రం గ్రామంలో గ్రామసభలు

గుడ్లవల్లేరు: హౌసింగ్ శాఖకు సంబంధించి గ్రామసభలు మంగళవారం ప్రారంభించారు. తొలిరోజు కె.వి.కలవపూడి, చిత్రం గ్రామంలో నిర్వహించారు. ఈ గ్రామసభల్లో హౌసింగ్‌కు సంబంధించిన సమస్యలను ఎండీవో ఏ.వి.రమణ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామసర్పంచ్, కార్యదర్శి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయిన్‌లో గుర్రపుడెక్క తొలగింపు

గుడ్లవల్లేరు : పోల్‌రాజ్ డ్రైన్‌లో దట్టంగా గుర్రపుడెక్క పెరిగి పోవటంతో మిన్నకోట పరిధిలోని వరి చేలలో నీరు డ్రైనేజీలో దిగకపోవటం వల్ల చేలు మునక వచ్చే ప్రమాద ముందని ఆ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఉపాధిహామీ పని వార్లతో పోల్‌రాజ్ డ్రైన్‌లో దట్టంగా పెరిగిన గుర్రపుడెక్కను తొలగించే కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. తొలిరోజు కూరాడ ప్రాంతంలో ఈ తూడును నిర్మూలించారు.


కూరాడ సమీపంలో డ్రెయిన్‌లో గుర్రపుడెక్కను నిర్మూలిస్తున్న రైతులు

సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం తగదు


విద్యార్థులకు టీకాలు వేస్తున్న జేసీ-2 మార్కండేయులు, చైర్మన్ యలవర్తి

గుడివాడ, రాజేంద్రనగర్: ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాల అమలులో పాఠశాలల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్-2 మార్కండేయులు స్పష్టం చేశారు. స్థానిక అక్షర పాఠశాలలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 450మంది విద్యార్థులకు టీకాలు వేశారు. ఉపాధ్యాయులు టీకాలపై ప్రజలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఆర్డీవో ఎం.చక్రపాణి, కమిషనర్ ప్రమోద్‌కుమార్, అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు, కౌన్సిలర్లు పొట్లూరి వెంకటకృష్ణారావు, శొంఠి రామకృష్ణ, పిపి యూనిట్ వైద్యులు వేగరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ ఆళ్ల సుధారాణి, సనకా సుబ్బారావు పాల్గొన్నారు.


రుద్రపాక పశువైద్యశాల

పశువైద్యుడు లేక పాట్లు

నందివాడ: మండలంలోని రుద్రపాక పశువైద్యశాలకు వైద్యుడిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు. పశువైద్యశాల వైద్యురాలు రాధిక నెలరోజుల క్రితం బదిలీపై వెళ్ళడంతో పోస్టు ఖాళీ అయ్యింది. అప్పటి నుంచి వెంట్రప్రగడ పశువైద్యాధికారి ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన పరిసర ప్రాంతాలలోని పశువైద్యశాలకు మండల వైద్యాధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. పశువైద్యుడు లేకపోవడంతో రుద్రపాక పరిసర ప్రాంతంలోని పశుపోషకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇన్‌చార్జి ఉన్నా ఆయనెప్పుడొస్తారో తెలియకపోవడంతో పశువులకు వైద్యం అవసరమైతే ఇతర ప్రాంతాలు వెళ్ళి వైద్యం చేయించాల్సిన దుస్థితి ఏర్పడింది. ముఖ్యంగా శివారు ప్రాంతాలలోని పశుపోషకులు పశువులకు సకాలంలో వైద్యం మృత్యువాత పడుతున్నాయని వాపోతున్నారు. త్వరితగతిన పశువైద్యాధికారి పోస్టును భర్తీచేయాలని కోరుతున్నారు.

‘ద లైఫ్ డివైన్’ గ్రంథ రచయిత ఎవరు?

హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం
2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్
3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం
4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్పడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ
6. ‘న్యూ ఇండియా’ పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్
7. ‘ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ
8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్
9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899
10. బెనారస్‌లో ‘కేంద్రీయ హిందూ కళాశాల’ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
11. ‘భగవద్గీత’ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్
12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్
13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్
14. ‘ద లైఫ్ డివైన్’ అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్
15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్
16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ
17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లీన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా
18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా
19. ‘న్యూ ఇండియా’ డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916
20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్
21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914
22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి
23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాభాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్


కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ


బాలగంగాధర్ తిలక్


అనిబిసెంట్

24. ‘బాయ్ స్కౌట్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్
25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా
26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో ‘థియోసాపికల్ కళాశాల’ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లీన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి
28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్
29. బ్రిటిష్ సారథ్యం కింద ఉంచుతూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్
30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ
31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్
32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్ట్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా
33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి
34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్
35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి
36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ
37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా
38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా
39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్
40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918
41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ
42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు
43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42
44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్
45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917
46. ‘వందేమాతరం’ అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్
47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్
48. ‘సావిత్రి’ అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్
49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

		15) డి	24) బి	33) డి	42) సి
		16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ
1) బి	8) ఎ	17) బి	26) సి	35) డి	44) బి
2) ఎ	9) బి	18) సి	27) డి	36) డి	45) సి
3) సి	10) సి	19) డి	28) ఎ	37) సి	46) బి
4) బి	11) డి	20) బి	29) బి	38) బి	47) సి
5) ఎ	12) బి	21) సి	30) డి	39) ఎ	48) డి
6) డి	13) ఎ	22) ఎ	31) సి	40) బి	49) బి
7) సి	14) ఎ	23) డి	32) బి	41) డి	

ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబీబీఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబీబీఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబిసిలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలకైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ **ఖాళీలు:** 142
ట్రేడ్స్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటిఎస్ 1, దోబి 1, టైలర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిఫార్మసీ/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
ఎంపిక: ఫిజికల్ అండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

ఆంధ్రజ్యోతి
17
కైకలూరు
కృష్ణా ● బుధవారం 2 ఆగస్టు, 2017
కైకలూరు | మండవల్లి | ముదినేపల్లి | కలిదిండి

సినిమాలు

కైకలూరు
వెంకటరమణ : ఫిదా
విజయలక్ష్మి : మాయామాల్
మాగంటి : గౌతమ్‌నందా

ముదినేపల్లి
పూర్ణిమ : గౌతమ్‌నందా

ఉపాధ్యాయుడికి ఘన సత్కారం

కలిదిండి: మండలంలోని పెదలంక దళితవాడ ప్రభుత్వ పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు రాజమోహన్‌ను గ్రామస్థులు మంగళవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పల్లాటి కొత్తరాజు, చాబత్తిన శ్రీనివాస్, దుగ్గిరాల పరమేశ్వరరావు, మువ్వల రాజు బాబు, ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం



ఎంఆర్ టీకాల కరపత్రాలను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి



కలిదిండి జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యులతో జడ్పీటీసీ రమాదేవి



మండవల్లిలో మీజిల్స్ -రుబెల్లా వ్యాక్సిన్ చేస్తున్న దృశ్యం



ముదినేపల్లిలో విద్యార్థులకు టీకాల శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ పోసిన కుమారి

కైకలూరు: ఎంఆర్ టీకాతో ఒకేసారి రెండు వ్యాధులు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టిందని జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయ లక్ష్మి అన్నారు. కైకలూరు ఎంపీయూపీ ఉర్దూ స్కూల్‌లో మంగళవారం రూబెల్లా, మీజిల్స్ వ్యాక్సిన్ కేంద్రాన్ని ప్రారం భించారు. శీతనపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి బి.శంకర్ మాట్లాడుతూ తట్టు, పొంగు వలన దేశవ్యాప్తంగా 33 శాతం పిల్లలు మరణిస్తున్నారని అన్నారు. మండలంలో పలు పాఠశాలలో ఎంఆర్ టీకాల కేంద్రాలను ఇన్‌చార్జి డీపీవో ఎం.ఆనందబాబు పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సిపల్లి అప్పారావు, ఇన్‌చార్జి ఎంపీడీవో జి. అరుణ్‌కుమార్, సీడీపీవో సీహెచ్ హేమలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణకుమారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

● **కలిదిండి:** ఎంఆర్ వ్యాక్సిన్‌తో తట్టు రహిత సమాజాన్ని నిర్మిద్దామని జడ్పీటీసీ సభ్యురాలు నున్న రమాదేవి, ఎంపీపీ బండి లక్ష్మి అన్నారు. కలిదిండి, మూలలంక గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంగళ వారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. తొలుత విద్యార్థులకు బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఎంఆర్ వ్యాక్సిన్‌పై గ్రామీణులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో కలిదిండి, మూలలంక సర్పంచ్ నాజీమా, చింతపల్లి చంద్రరావు, డీసీ చైర్మన్ సారి క వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు కర్రి భాస్కరరెడ్డి, టీడీపీ అధ్యక్షుడు ఏడుకొండలు, కలిదిండి, మూలలంక పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్‌లు గొరిపర్తి సుబ్బారావు, బండి తులసీరావులు పాల్గొన్నారు.

● **మండవల్లి:** మండవల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వ ర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ ను మండలంలో ప్రత్యేక శిబిరాలు గ్రామాలవారీగా ఏర్పాటుచేసి వ్యాక్సిన్ వేశారు. మండవల్లి, కొర్లపాడు, అయ్యవారిరుద్రవరం, భైరవపట్నం, అప్పాపురం, ప్రత్తి పాడు, తకెళ్ళపాడు,ఆనందపురం, మూడుతాళ్ళపాడు గ్రామాల్లో ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థల్లో ఎంఆర్ వ్యాక్సిన్ చేశారు. కార్యక్రమాన్ని మండవల్లి మండల ప్రత్యే కాధికారి నాగలింగాచారి, వైద్యాధికారి శ్రీలత, ఎంపీడీవో నగేష్, ఎంపీపీ సాకే జెసింత, భైరవపట్నంలో గ్రామసర్పం చ్ గాదిరాజు అన్నపూర్ణమ్మలు పాల్గొని పర్యవేక్షించారు. మండవల్లి మండలంలోని లోకుమూడి, చావలిపాడు, పుల పర్రు,చింతపాడు దయ్యంపాడు, నుచ్చుమిల్లి గ్రామాల్లో ఈ నెల 3న ఎంఆర్ వ్యాక్సిన్ శిబిరాలు నిర్వహించనున్నట్లు వైద్యాధికారి తెలిపారు.

● **ముదినేపల్లి :** ఒకే టీకాతో రెండు వ్యాధులను నివారిద్దామన్న రాష్ట్ర ప్రభుత్వ నూతన కార్యక్రమాన్ని ముదినేపల్లి మండలంలో మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమాన్ని ముదినేపల్లి హైస్కూల్‌లో ఎంపీపీ పోశిన కుమారి ప్రారంభించారు. తట్టు, రూబెల్లా వ్యాధుల నిరోధానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకోవాలని డ్వామా పీడీ రాజగోపాలరావు ఈ సందర్భంగా కోరారు. జడ్పీటీసీ సభ్యురాలు భూపతి నాగకళ్యాణి, సర్పంచ్ విన్నకోటి శ్రీహరిరావు, ఎంపీడీవో మణికుమార్, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్, హైస్కూల్ హెచ్‌ఎం శాస్త్రి, విద్యాకమిటీ చైర్మన్ హనుక్ తదితరులు పాల్గొన్నారు. గురజ, దేవపూడి పీహెచ్‌సీల పరిధిలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సుదర్శనబాబు, డాక్టర్ శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో వ్యాధినిరోధక టీకాల శిబిరాలు ప్రారంభమయ్యాయి.

రైతుల శ్రేయస్సుకే 'మీ ఇంటికి- మీ భూమి'



ఉనికిలిలో రైతులకు పాస్‌పుస్తకాన్ని అందజేస్తున్న మండవల్లి తహసీల్దార్



వైవాక సదస్సులో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి రాజగోపాలరావు

మండవల్లి: రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని రైతుల చెంతకే ప్రభుత్వ యంత్రాంగం అనే నినాదంతో ప్రభుత్వం మీ ఇంటికి-మీభూమి కార్యక్రమాన్ని చేపట్టిందని, రైతులకు ఎంతో దోహదపడుతుందని మండవల్లి తహసీల్దార్ మధుసూదనరావు పేర్కొన్నారు. మండవల్లి మండ లం ఉనికిలి, కానుకొల్లు గ్రామాల్లో మీఇంటికి-మీభూమి గ్రామసభలను మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తహసీల్దార్ మధుసూదనరావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమాల్లో మండవల్లి మాజీ జడ్పీటీసీ సభ్యుడు చింతపల్లి అంకినీడు, ఉనికిలి సహకార సంఘాధ్యక్షుడు నిమ్మగడ్డ చిన్నశ్రీరామూర్తి, ఆయా గ్రామ సర్పంచ్‌లు మాల నరసింహారావు, గూడవల్లి కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు చింతడ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. ఉనికిలిలో 104, కానుకొల్లులో 43 దరఖాస్తులు వివిధ సమస్యలపై వచ్చినట్లు తహసీల్దార్ మధుసూదనరావు తెలిపారు.

● **ముదినేపల్లి :** మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం మండలం మంగళవారం రెవెన్యూశాఖ ప్రారంభించింది. వైవాకలో ఎంపీపీ పోశిన కుమారి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొత్తపల్లి కనకదుర్గ అధ్యక్షతన తహసీల్దార్ ఎం.సూర్యారావు సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల ప్రత్యేకాధికారి రాజగోపాలరావు మీ ఇంటికి మీ భూమి కార్యక్రమ ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఊటుకూరు గ్రామంలో సర్పంచ్ పూర్ణ అధ్యక్షతన కూడా కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో కె.మణికుమార్, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు పోశిన పాండురంగారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

● **కలిదిండి:** భూ సమస్యల పరిష్కారానికి మీ ఇంటికి - మీ భూమి నిర్వహించడం జరు గుతుందని తహసీల్దార్ వెన్నెల శ్రీను అన్నారు. మంగళవారం తాడినాడలో మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూ సంబంధిత అంశాలపై 144 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండి లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు రమాదేవి, సర్పంచ్ వెంకటనరసయ్య, ఎంపీటీసీ సభ్యుడు కొత్తపల్లి రంగరాజు, వీఆర్వోలు పాల్గొన్నారు.

దళితులపై దాడులు అరికట్టాలి



ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తున్న హిందూమాల, క్రిస్టియన్ మాలల పరిరక్షణ సమైఖ్య సంఘం నాయకులు

కైకలూరు: ఎస్సీ వర్గీకరణ నిలుపుదల చేయడంతో పాటు, దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని హిందూమాల, క్రిస్టియన్ మాలల పరిరక్షణ సమైఖ్య సంఘం నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్య మంత్రిని సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె. గాబ్రియేల్, కృష్ణాజిల్లా అధ్యక్షుడు కూరెళ్ళ ఏడుకొండలు ఆధ్వర్యంలో పలువురు సంఘ నాయకులు ముఖ్యమంత్రిని కలిశారు. పశ్చిమగోదా వరి జిల్లా గరగపర్రులో దళితులపై దాడులను నిలుపుదల చేసి వారికి రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు మాతంగి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జక్కుల రమేష్, సభ్యులు గంజి వరప్రసాద్, నాగరాజు, భూపతి నాగేశ్వరరావు, వట్టిప్రోలు సుధీర్ కలిశారు.

తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

కైకలూరు: తల్లి ముర్రిపాలు అందిస్తేనే పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని సీడీపీవో సీహెచ్ హేమలత అన్నారు. కైకలూరులో మంగళవారం తల్లిపాల వారోత్స వాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, పిల్లలు తల్లిపాలపై పలు నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. ర్యాలీలో జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, కైకలూరు సర్పంచ్ ఎన్. అప్పారావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.

కైకలూరులో మంత్రి కామినేని పర్యటన నేడు

కైకలూరు: వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ బుధ వారం కైకలూరు నియోజకవర్గంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొనను న్నారు. ఉదయం 9 గంటలకు కైకలూరు మండలం కొల్లేటికోట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, అనంతరం రూ. 1.45 కోట్లతో గోదావరి జలాలను పెంచికలమర్రు సామూహిక రక్షిత మంచి నీటి పథకానికి తరలించేందుకు ఏర్పాటు చేసిన పైప్‌లైన్‌లను రాజులకొట్టా డ గ్రామంలో ప్రారంభిస్తారు. 11 గంటలకు కలిదిండి మండలం పోతు మర్రు, 2 గంటలకు ముదినేపల్లి మండలం అల్లూరు, 3 గంటలకు మండ వల్లి గ్రామాల్లో జరిగే మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం భీమవరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొని, రాత్రికి స్వగ్రామమైన వరహాపట్నం చేరుకుంటారు.

అన్నదాన పథకానికి విరాళం

ముదినేపల్లి : సింగరాయపాలెం - చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో శాశ్వత అన్నదాన పథకం, అభిషేక పథకాల నిర్వహణకు గుడివాడకు చెందిన అడపాల నాగప్రసాద్ - శృతి దంపతులు రూ.20 వేల నగదు అందించారు. మంగళవారం ఆలయంలో పూజలు జరిపిన అనంతరం దేవస్థానం చైర్మన్ పరసా విశ్వేశ్వరరావుకు దాతలు ఈ విరాళాన్ని అందించారు.



సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానానికి విరాళం అందజేస్తున్న భక్తుడు

'వర్ల'ను అభినందించిన టీడీపీ నాయకులు

పామర్రు : రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ వర్ల రామయ్య జన్మదినం సందర్భంగా తెలుగుదేశం నాయకులు ఆయనకు మంగళవారం అభినందనలు తెలిపారు. విజయవాడలోని రామయ్య స్వగృహానికి నాయకులు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ కనకదుర్గ దేవస్థాన పాలకవర్గ సభ్యుడు పామర్తి విజయశేఖర్, టీడీపీ మండలాధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు దగ్గుపాటి ఫణీంద్రనాథ్, టౌన్ ఉపాధ్యక్షుడు వల్లూరుపల్లి గణేష్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గొట్టిపాటి లక్ష్మీదాసు, బీసీ సెల్ మండలాధ్యక్షుడు పొనిపిరెడ్డి శ్రీహరి తదితరులు ఉన్నారు.

కలుపు నివారణకు చర్యలు చేపట్టాలి : ఏవో

హనుమంతపురం (పమిడిముక్కల): వరిలో కలుపు నివారణా చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి సి.హెచ్.సౌజన్య తెలిపారు. హనుమంతపురంలో మంగళవారం పొలంపిలుస్తోంది జరిగింది. ఏవో సౌజన్య పొలంలో దుబ్బులను పరిశీలించారు. అనంతరం ముఖాముఖిలో పాల్గొని పలు సూచనలు చేశారు. వరి నాటిన 40 రోజుల వరకు కలుపు తీసే పనిని చేయాలన్నారు. నాటిన 15 నుంచి 20 రోజుల నడుమ పొలంలో గడ్డిజాతి వెడల్పాటి మొక్కలు ఎక్కువగా ఉన్నప్పుడు 100 మి.లీ. బిస్‌పైరిబాక్ సోడియా10 శాతం ద్రావణాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. కార్యక్రమంలో ఏఈవో కనుమూరి లక్ష్మణరావు, రైతులు అడపా వెంకటేశ్వరరావు, పూర్ణచంద్రరావు, పిప్పళ్ల ఏడుకొండలు, గంధం శ్రీనివాసరావు, ఎం.శివనాగరాజు తదితరులు పాల్గొన్నారు.



రైతులతో ఏవో సౌజన్య ముఖాముఖి



పసుమర్రులో రైతుకు పట్టాదారు పాస్‌బుక్ అందజేస్తున్న ఎమ్మెల్యే కల్పన



యాకమూరులో రైతు నుంచి అర్జీ స్వీకరిస్తున్న డీఎస్‌వో నాగేశ్వరరావు తదితరులు

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

● మీఇంటికి మీ భూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన

పామర్రు: రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. మీఇంటికి మీ భూమి మూడోవిడత కార్యక్రమం పసుమర్రులో మంగళవారం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు విడతలు జరిగిన ఈ కార్యక్రమంలో అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయన్నారు. రెవెన్యూ శాఖ రైతుల వద్దకే వచ్చిందని, సమస్యల పరిష్కారానికి సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి రాజబాబు మాట్లాడుతూ రైతుల భూములకు సంబంధించి అడంగళ్లలో తేడాలుంటే సరైన ఆధారాలు చూపి సరిచేయించు కోవాలన్నారు. కొందరు రైతులనుంచి అభ్యంతరాలు స్వీకరించారు. పాస్‌బుక్ కమ్ టైటిల్ డీడ్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.పద్మాకుమారి, ఎంపీపీ దగ్గుపాటి ఉష, జడ్పీటీసీ సభ్యురాలు పొట్లూరు శశి, సర్పంచ్ బొప్పన కుసుమకుమారి, బొప్పన కోటేశ్వరరావు, కొల్లి నటరాజన్, కాజ శ్రీనివాస్, జన్మభూమి కమిటీ సభ్యుడు కలగర సునీల్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ ఫోన్ల పంపిణీ..

నగదు రహిత వినియోగానికి ప్రోత్సాహకంగా ప్రభుత్వం అందజేసిన స్మార్ట్ ఫోన్లను ఎమ్మెల్యే కల్పన పంపిణీ చేశారు. ఆర్ఐ ఆనంద్‌కుమార్, వీఆర్వోలు ఎల్.మీనా, కానుకొల్లు రామారావు, ఎస్.శ్రీనివాసరావు, సి.హెచ్.పద్మావతి, ఎం.బేబి సరోజిని, కె.సురేష్, కె.సాయిబాబు, రాంబాబు, ఎస్.శివశంకర్ పాల్గొన్నారు. పసుమర్రులో మీ సేవ కేంద్రాన్ని ఎమ్మెల్యే కల్పన పారంభించారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన పామర్రులోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. పామర్రుకు చెందిన జోగి రమణి కు ఆపరేషన్ నిమిత్తం రూ. 1.80 లక్షలు మంజూరైంది. ఈ చెక్కును కుటుంబ సభ్యులకు అందచేశారు. నియోజకవర్గ ప్రోగ్రాం కమిటీ ఛైర్మన్ పరుచూరి లాల్‌కిషోర్, టౌన్ అధ్యక్షుడు వీరంకి మోహన్‌రావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు మంతెన రామాంజనేయులు, ఏఎంసి మాజీ వైస్ ఛైర్మన్ జోగి శ్రీనివాసరావు, కనకమేడల వెంకటేశ్వరరావు, కొసరాజు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల దృష్టికి తీసుకు రావాలి

యాకమూరు(తోట్లవల్లూరు) : భూ సమస్యలను రైతులు మీఇంటికి మీభూమి గ్రామసభల దృష్టికి తీసుకురావాలని జిల్లా పౌరసరఫరాల అధికారి(డీఎస్‌వో), మండల ప్రత్యేకాధికారి జి.నాగేశ్వరరావు కోరారు. యాకమూరు పాలకేంద్రం వద్ద మంగళవారం గ్రామసభ జరిగింది. నాగేశ్వరరావు, ఎంపీపీ కళ్ళం వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర ఉపాధిహామి మండలి డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి హాజరయి ప్రసంగించారు. తహసీల్దార్ జి.భద్రు మాట్లాడుతూ 1బీ అండగల్ కాపీలను రైతులకు ఇచ్చినందున వాటిలో తప్పులుంటే గ్రామసభలోనే పరిష్కరిస్తామన్నారు. అలాగే శ్మశానవాటికలు, చెరువుల ఆక్రమణలు జరిగినా ఫిర్యాదు చేయవచ్చన్నారు. కౌలు రైతులు రుణ అర్హత కార్డులకు ధరఖాస్తులు అందించ వచ్చని తెలిపారు. ఎంపీడీవో ఎస్.ఇ.పద్మసుధ, మండల ఇన్‌చార్జి వ్యవసాయాధికారి షేక్ జరీనా, ఆర్ఐ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు బి.కోటిరెడ్డి, సర్వేయర్ ఏడుకొండలు, దేవాదాయశాఖ ప్రతినిధి పి.అప్పన్నకుమార్, వీఆర్వోలు మురళీకృష్ణ, గోపాలకృష్ణ, సూరిబాబు పాల్గొన్నారు. గరికపర్రులో సర్పంచ్ నడకుదురు రాజేంద్ర, ఎంపీటీసీ సభ్యుడు ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. యాకమూరులో 6, గరికపర్రులో 23 అర్జీలు వచ్చాయని తహసీల్దార్ భద్రు తెలిపారు.

24 గంటలూ విద్యుత్ అందించండి

● అధికారులకు రైతుల వినతి

చల్లపల్లి: వరినాట్లు వేసుకునేందుకు 24 గంటలూ విద్యుత్ సరఫరా చేయాలని పలు గ్రామాల రైతులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. వక్కలగడ్డ, నడకుదురు, పాగోలు, లక్ష్మీపురం, యార్లగడ్డ పంచాయతీల పరిధిలోని రైతు నాయకులు, రైతులు మంగళవారం సబ్‌స్టేషన్‌కు వచ్చి ఏఈ పి.వి.సుధీర్‌ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. వరినాట్లు ముమ్మరంగా వేయాల్సిన సమయంలో ప్రాజెక్టుల్లోనీరు లేకపోవటం, పట్టిసీమ నీటిపైనే ఆధారపడినప్పటికీ పూర్తిస్థాయిలో కాలువలకు చేరక, నారుమడులకు సైతం నీరందని పరిస్థితి ఏర్పడిందని రైతులు అన్నారు.

10 గంటలు విద్యుత్ సరఫరా: ఏఈ

ఖరీఫ్ సీజన్‌కు ఉపయోగపడేలా, రైతుల ఇబ్బందులు పరిగణలోకి తీసుకుని ఇకపై 10 గంటలు విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ఏఈ పి.వి.సుధీర్ తెలిపారు. ఉదయం 5 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా చే స్తామనీ, మరో రెండు గంటలు ఇచ్చే అంశాన్ని పరిశీలన చేస్తామనీ, రైతుల విజ్ఞప్తులు ఉన్నతాధికారులకు తెలియచేస్తామని వివరించారు.

తల్లిదండ్రులు సహకారం అందించాలి

తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు



ఎంఆర్ వ్యాక్సిన్ ఇస్తున్న హెల్త్ విజిటర్ రాజరాజేశ్వరిదేవి



మొవ్వలో చిన్నారికి వ్యాక్సిన్ వేస్తున్న ఎంపీపీ తదితరులు

పామర్రు : వివిధ వ్యాధుల నివారణకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను బాలలందరకు ఇచ్చేందుకు తల్లిదండ్రులు సహకరించాలని ఎంపీపీ దగ్గుపాటి ఉష కోరారు. కేఆర్ఆర్ జడ్పీ హైస్కూల్‌లో వ్యాక్సిన్‌ను మంగళవారం విద్యార్థులకు ఇచ్చారు. ఉష మాట్లాడుతూ అందరి సహకారం ఉంటేనే కార్యక్రమం నూరు శాతం విజయవంత మవుతుందన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు పొట్లూరి శశి, వైద్యురాలు ఆర్. నాగజ్యోత్స్న, ఎంఈవో పి. విజయలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అరుణోదయ పాఠశాలలో హెల్త్ విజిటర్ రాజరాజేశ్వరి దేవి ఆధ్వర్యంలోని ఏఎన్ఎంల బృందం వ్యాక్సిన్ వేశారు. జుఝువరం సర్పంచ్ జన్ను నాగమురళి, ప్రిన్సిపాల్ మహమ్మద్ రఫీ, వైద్యులు పద్మజ, కె. పద్మలత, సిహెచ్. వాణిశ్రీ, డి.యామిని, ఎం. ధనలక్ష్మి, టి.సాయిరామ్, కురుమద్దాలిలో సర్పంచ్ కొసరాజు స్వప్న, వైద్యాధికారి రమాదేవి, సూపర్‌వైజర్ ఎన్. శివశంకర్, పి. శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తొలిరోజు 86శాతం...

మండలంలో తొలిరోజు 86 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు హెల్త్ విజిటర్ రాజరాజేశ్వరిదేవి తెలిపారు. 12 పాఠశాలల్లోని 978 మందికి వ్యాక్సిన్ ఇవ్వాల్సి ఉండగా, 838 మందికి ఇచ్చామన్నారు. మిగిలిన వారు పాఠశాలకు రాకపోవడంతో ఇవ్వలేదన్రాఉ. వీరికి కూడా త్వరలో ఇస్తామన్నారు.

మొవ్వ జడ్పీ పాఠశాలలో..

కూచిపూడి : ఎం.ఆర్ వ్యాక్సిన్‌తో పలు రకాల వ్యాధులు దూరమవుతాయని మండల వైద్యాధికారి డాక్టర్ శివరామకృష్ణారావు అన్నారు. మొవ్వ జడ్పీ పాఠశాలలో వ్యాక్సిన్‌ను పలువురు చిన్నారులకు మంగళవారం వేసి ప్రారంభించారు. మండలంలో 8,266 మందికి వ్యాక్సిన్ వేయాల్సి ఉందన్నారు. వీరిలో 1142 మంది అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ, 7124 మంది 1 నుంచి 10వ తరగతి విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. ఎంపీపీ కిలారపు మంగమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని తల్లిదండ్రులు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్‌ను వేయించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామానాయక్, ఎంపీడీవో ఆనందరావు, డాక్టర్ లావణ్య, ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ మల్లికార్జునరావు, సీహెచ్‌వో వెంకటరత్నం, నాగేంద్రం, ధనమ్మ పాల్గొన్నారు.

వ్యాక్సిన్ వేయించండి : ఎంపీపీ

పమిడిముక్కల: ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలని ఎంపీపీ మెరసనమెట్ల దుర్గమ్మ కోరారు. కార్యక్రమాన్ని కపిలేశ్వరపురం జడ్పీహైస్కూల్లో మంగళవారం ఆమె ప్రారంభించారు. వైద్యురాలు అజిత మాట్లాడుతూ వ్యాక్సిన్ వేయటం వలన పిల్లలకు తట్టు, రూబెల్లా వ్యాధులు రాకుండా చేయవచ్చన్నారు. 442 పిల్లలకు గాను 431 మందికి వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కాగిత వెంకటేశ్వరమ్మ, ఎంపీడీవో తుంగల స్వర్ణలత, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ రామకృష్ణ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పామర్రులో సినిమాలు
శివరామ: గౌతమ్‌నంద
గగన్‌మహల్ : బాహుబలి-2

గ్యాస్ సమాచారం
శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు
టమాట 33.00, వంగ 30.00, బెండ 18.00, పచ్చిమిర్చి 25.00, కాకర 20.00, బీర 10.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 16.00, క్యారెట్ 50.00, దొండ 19.00, బంగాళాదుంప 17.00, ఉల్లిపాయలు 16.00, గోరుచిక్కుళ్ళు 24.00, దోస 18.00, సొర 12/10.00, పొట్ల 12/10.00, అరటి 7/6.00, చిక్కుళ్లు హైబ్రిడ్ 32.00, చామదుంప 26.00, మునగ 5/4, కంద 25.00, బీట్‌రూట్ 25.00, కీర దోస 25.00, బీన్స్ 55.00, కాప్సికం 46.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 10/5, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.

ఆయుర్వేదానికి తగ్గని ఆదరణ


సేవలందిస్తున్న డాక్టర్ పద్మజ

ఒకప్పుడు ఆయర్వేద వైద్యమే అందుబాటులో ఉండేది.. కాలానుగుణంగా వచ్చిన విజ్ఞానాభివృద్ధితో పలు రకాల వైద్యాలు అందుబాటులోకి వచ్చాయి. అయినా పురాతన భారతీయ వైద్యాన్ని ప్రజలు నేటికీ ఆదరిస్తున్నారు. అందుకు నిదర్శనం తోట్లవల్లూరు మండలం రొయ్యూరులోని ఆయుర్వేద వైద్యశాలకు వస్తున్న రోగులే..

(తోట్లవల్లూరు)

పలుచోట్ల ఆయుర్వే ఆస్పత్రులు మూతపడినా రొయ్యూరు ఆస్పత్రి విజయవంతంగా నడుస్తోంది. భారతీయ వైద్యాన్ని నమ్ముకున్న రోగులకు ఈ ఆస్పత్రి స్వస్థతినిస్తోంది. స్థానికులే కాకుండా ఎంతోమంది దూరప్రాంతాల నుంచి వచ్చి మొండి రోగాలకు ఉచితంగా వైద్యం చేయించుకుని ఉపశమనం పొందుతున్నారు.

నిర్మించిన చాగర్లమూడి

రొయ్యూరులో ఆయుర్వేద ఆస్పత్రిని గ్రామానికి చెందిన చాగర్లమూడి గోపాలరావు, భక్తప్రియాంభ నిర్మించి ప్రభుత్వానికి అందజేశారు. పురాతన భవనం శిథిలావస్థకు చేరటంతో వైద్యులు అందులో కూర్చొని సేవలందించేందుకు భయపడుతున్నారు. చిన్న వర్షం కురిసినా నీరు లోపలకు చేరుతుంది. ఆయుర్వేద ఆస్పత్రిని ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదు. దాంతో విజయవాడ రూరల్ లయన్స్ క్లబ్‌లో సభ్యుడైన చాగర్లమూడి గోపాలరావు సేవా తత్పరతతో ఆస్పత్రిని నిర్మించేందుకు ముందుకు వచ్చారు. గోపాలరావు తన తల్లిదండ్రులైన కంకిపాడు మాజీ ఎమ్మెల్యే చాగర్లమూడి రామకోటయ్య, నాగరత్నమ్మ జ్ఞాపకార్థం 2010లో భవన నిర్మించి 2011 ఆగస్టులో ప్రారంభించి రోగులకు సేవలందిస్తున్నారు. ఆయుర్వేదంపై నమ్మకంతో చల్లపల్లి, తెన్నేరు, పమిడిముక్కల, మద్దూరు, గొడవర్రు, వల్లూరుపాలెం, తోట్లవల్లూరు, విజయవాడ, తరిగొప్పల, కంబం, పశ్చిమ గోదావరిజిల్లా నల్లజర్ల తదితర గ్రామాల నుంచి రోగులు వస్తున్నారు. మారుమూల ఉన్న ఈ ఆస్పత్రికి విజయవాడ నుంచి కూడా రోగులు రావటం వైద్యం ఎంతనమ్మకాన్ని చూరగొన్నదనడానికి నిదర్శనమని డాక్టర్ పద్మజ అన్నారు. రోజుకి సుమారు 40 మంది రోగులు వస్తున్నారు. వీరి సంఖ్య పెరగుతుందే తప్ప తరగడంలేదన్నారు.

ఇవే వైద్యసేవలు..

రొయ్యూరు ఆస్పత్రిలో కీళ్ళ నొప్పులు, చర్మవ్యాధులు, నడుంనొప్పి, నడుం డిస్క్ సమస్యలు, గ్యాస్ట్రబుల్, మొలలు, ఉబ్బసం, ఆయాసం, పక్షవాతం జబ్బుల నివారణకు చికిత్స అందజేస్తున్నట్లు డాక్టర్ పద్మజ తెలిపారు. నడుంనొప్పికి పంచకర్మలో ఒక భాగమైన కటి వస్థి చికిత్సను వరుసగా పది రోజులు చేస్తున్నామన్నారు. ఎనిమిది మంది పక్షవాతం రోగులకు నయం అయిందన్నారు. అన్ని రోగాలకు ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు తెలిపారు.

సిబ్బంది కొరతతో సమస్యలు

ఆస్పత్రిలో నాలుగు కాంపౌండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని డాక్టర్ పద్మజ తెలిపారు. దాంతో సేవలు అందించేందుకు కష్టమవుతోందన్నారు. ఎన్‌ఆర్‌హెచ్‌ఎం కింద పనిచేస్తున్న సుజాతను డిప్యుటేషన్‌పై ఇక్కడకు తీసుకు వచ్చి సేవలందిస్తున్నామన్నారు. ఆమెకు 15 నెలల నుంచి జీతాలు లేవని, అయినా సేవలందిస్తోందన్నారు. పూర్తిస్థాయిలో సిబ్బంది నియామకం చేపడితే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించ గలుగుతామని పద్మజ అన్నారు. అందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


రొయ్యూరులో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల


వైద్యం కోసం వివిధ గ్రామాల నుంచి వచ్చిన రోగులు

అతిథి అధ్యాపకులకు ఆహ్వానం

పామర్రు : పామర్రులోని టీఎస్ఆర్, ఈఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ బోధన చేసేందుకు ఎంసీఏ/ ఎంఎస్‌సి / ఎంటెక్ (కంప్యూటర్స్) 55 శాతంతో ఉత్తీర్ణులైన అభ్యర్థులనుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.కృష్ణకుమారి తెలిపారు. నెట్, స్లెట్, పీహెచ్‌డీ, అనుభవమున్నవారికి ప్రాధాన్యమిస్తామన్నారు. అర్హులు ఈ నెల 5వ తేదీన ఉదయం 10 గంటలకు ఒరిజినల్, జిరాక్స్ పత్రాలతో కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. వివరాలకు వైస్ ప్రిన్సిపాల్ దేవజయరాజు (నెంబరు 9949411804) ను సంప్రదించాలన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

వల్లూరుపాలెం(తోట్లవల్లూరు) : వల్లూరుపాలెంలో షేక్ షరీఫ్‌బికి మంగళవారం రూ.50వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని మాజీ సర్పంచ్‌లు చెన్నుపాటి పూర్ణచంద్రరావు, రాజులపాటి వెంకట సుబ్బారావు అందజేశారు. వెన్నుపూడ సమస్యతో షరీఫ్‌బి చికిత్స పొందుతోందని పూర్ణచంద్రరావు చెప్పారు. ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన, ఎమ్మెల్సీరాజేంద్రప్రసాద్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరయిందని తెలిపారు.

కమిటీతో సంబంధం లేకుండా గృహ లబ్ధిదారులను ఎంపిక చేయాలి

● వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి ప్రకాశరావు

గూడపాడు (కూచిపూడి): జన్మభూమి కమిటీలతో సంబంధం లేకుండా అధికారులే గృహనిర్మాణ లబ్ధిదారులను ఎంపిక చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పామర్రు డివిజన్ కార్యదర్శి శీలం ప్రకాశరావు డిమాండ్ చేశారు. మీఇంటి మీభూమి గ్రామసభలు గూడపాడులో మంగళవారం ప్రారంభమయ్యాయి. ప్రకాశరావు మాట్లాడుతూ టీడీపీ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా గృహనిర్మాణానికి రూ.3 లక్షలు కేటాయించాలని, జన్మభూమి కమిటీ సభ్యుల ఎంపికలో నిజమైన అర్హులకు న్యాయం జరగటం లేదని ఆరోపించారు. టీడీపీ నేతలకు, ప్రకాశరావుకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

మొవ్వ మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎంపీపీ కిలారపు మంగమ్మలు ముఖ్యఅతిథులుగా పాల్గొని గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గూడపాడులో 22, వేములమడలో 45 అర్జీలు వచ్చాయి. పలువురు రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బొప్పన స్వర్ణలతాదేవి, మురారి శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ అప్పికట్ల శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, ఆర్ఐ వెంకటకుమారి, వీఆర్వో పాండురంగారావు, హౌసింగ్ ఏఈ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.


పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మార్తమ్మ

భద్రిరాజుపాలెం(తోట్లవలూరు) : తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమని, పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించటం వల్ల వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మార్తమ్మ అన్నారు. భద్రిరాజుపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాన్ని ప్రాంభించారు. బాలింతలు, గర్భిణులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఆరు నెలల వయస్సు వచ్చే వరకు బిడ్డకు తల్లిపాలు ఇవ్వటం మంచిదన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

అవగాహన తప్పనిసరి

మొవ్వ (కూచిపూడి): తల్లీపాలపై తల్లులందరూ పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సామ్రాజ్య లక్ష్మి అన్నారు. తల్లీపాల వారోత్సవంలో భాగంగా మొవ్వ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త గోపి, పలువురు తల్లులు పాల్గొన్నారు.


తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకోవాలి : రంగనాథ్‌బాబు

పామర్రు : నిభానుపూడి, నిమ్మకూరుల్లో మంగళవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. నిభానుపూడి వరి నాట్ల వద్దకు వ్యవసాయాధికారి బి.రంగనాథ్‌బాబు, రైతులకు పలు సూచనలు చేశారు. నాట్లు వేసే ముందు వరి నారు వేళ్ళను సూడోమోనాస్ ద్రావణంలో అరగంటసేపు ఉంచి నాటడం ద్వారా పంటను ఆశించే అగ్గితెగులు, పొడ, మాగుడు, వేరుముడత తెగుళ్ళనుంచి కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, ఏఈవో డి. హారిక, ఎంపీఈవో లక్ష్మి, ఆమోసు, రైతులు నందమూరి జయకృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

‘ద లైఫ్ డివైన్’ గ్రంథ రచయిత ఎవరు?

హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్గాంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం
2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్
3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం
4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్వడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ
6. ‘న్యూ ఇండియా’ పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జి.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్
7. ‘ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ
8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జి.ఎస్.అరుండేల్
9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899
10. బెనారస్‌లో ‘కేంద్రీయ హిందూ కళాశాల’ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారీ ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
11. ‘భగవద్గీత’ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారీ ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్
12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్
13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జి.ఎస్.అరుండేల్
14. ‘ద లైఫ్ డివైన్’ అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్
15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్
16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ
17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లీన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా
18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా
19. ‘న్యూ ఇండియా’ డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916
20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్
21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914
22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి
23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాబాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్


కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ


బాలగంగాధర్ తిలక్


అనిబిసెంట్

24. ‘బాయ్ స్కౌట్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్
25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా
26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో ‘థియోసాఫికల్ కళాశాల’ను స్థాపించింది?
ఎ) జి.ఎం.చటర్జీ బి) చాంబర్లీన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి
28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్
29. బ్రిటిష్ సార్వభౌమాధికారం కింద ఉంచుతూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్
30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్వడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ
31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్
32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్డ్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా
33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి
34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్
35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి
36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ
37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా
38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా
39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్
40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918
41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ
42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామాన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు
43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42
44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్
45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917
46. ‘వందేమాతరం’ అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్
47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్
48. ‘సావిత్రి’ అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్
49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

		15) డి	24) బి	33) డి	42) సి
		16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ
1) బి	8) ఎ	17) బి	26) సి	35) డి	44) బి
2) ఎ	9) బి	18) సి	27) డి	36) డి	45) సి
3) సి	10) సి	19) డి	28) ఎ	37) సి	46) బి
4) బి	11) డి	20) బి	29) బి	38) బి	47) సి
5) ఎ	12) బి	21) సి	30) డి	39) ఎ	48) డి
6) డి	13) ఎ	22) ఎ	31) సి	40) బి	49) బి
7) సి	14) ఎ	23) డి	32) బి	41) డి	

JOBS ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబీబీఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబీబీఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబీసిలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ **ఖాళీలు:** 142
ట్రేడ్స్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటిఎస్ 1, దోబి 1, డ్రైవర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిప్లొమా / డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
ఎంపిక: ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

విధుల్లో చేరిన ఉపాధ్యాయులు

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండలంలో ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి ఉపాధ్యాయులు మంగళవారం విధుల్లో చేరారు. మొత్తం మండలంలో 51 మంది ఉపాధ్యాయులు బదిలీ కాగా, 24 మంది మండలంలో బయట నుంచి వచ్చిన ఉపాధ్యాయులు బాధ్యతలు స్వీకరించారు. 29 మంది బయట మండలాల నుంచి బదిలీపై రాగా, మంగళవారం 24 మంది మాత్రమే బాధ్యతలు స్వీకరించారు. అలానే మండలంలో స్కూల్స్ మారిన 22 మంది మంగళవారమే వారు మారిన పాఠశాలల్లో చేరినట్లు ఎంఈవో భవిరి శంకరనాథ్‌బాబు తెలిపారు.


పెంజంద్రలో నీటి మధ్యలో పాఠశాల భవనం

వర్షం వస్తే...తటాకమే

గుడ్లవల్లేరు: పెంజంద్ర జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో పడమర వైపు ఉన్న భవనాలు చెరువులో ఉన్న మాదిరిగా తయారయ్యాయి. భవనాలకు - సీసీ రోడ్లకు మధ్య వర్షం నీటితో కొలనుగా తయారైంది. ఔట్‌లెట్ లేకపోవడంతో పడిన వర్షం నీరు అక్కడ నిల్వ ఉండిపోతుంది. దానికి ఔట్‌లెట్ ఏర్పాటు చేయడం కాని, లేదా మెరక చేస్తేకాని పరిస్థితి మారదు. వర్షాకాలంలో నీరు అలా నిల్వ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెంది విషజ్వరాలు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. సంబంధిత అధికారులు ఈ విషయంపై వెంటనే స్పందించి నీరు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రైతులను ఇబ్బంది పెట్టం: జేసీ

నందివాడ: రైతులకు ఇబ్బంది లేకుండా వంతులవారీగా ఖరీఫ్‌సాగు నీటిని సరఫరా చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్-2 మార్కండేయులు అన్నారు. మండలంలోని దోసపాడు, అరిపిరాల ఛానల్స్‌ను తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణతో కలసి మంగళవారం పరిశీలించారు. దోసపాడు, అరిపిరాల ఛానల్స్‌కు నీటిని వదిలిన నేపథ్యంలో ప్రవాహానికి సంబంధించి వివరాలను డీఈ కొడాలి బాబును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఖరీఫ్‌సాగుకు ఇబ్బంది లేకుండా వంతులువారీ విధానంతో నీటిని సరఫరా చేస్తోందన్నారు. దోసపాడు ఛానల్‌కు నాలుగురోజుల పాటు నీళ్లు వస్తాయని, సాగుకు మాత్రమే నీటిని ఉపయోగించుకోవాలన్నారు. అధికారులు ఎప్పటి కప్పుడు కాల్వలపై తిరుగుతూ సాగుకు సంబంధించి నీరు సక్రమంగా అందేలా చూడాలన్నారు. గుర్రపు డెక్క ప్రవాహానికి అడ్డురాకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా చూడాలన్నారు. గుర్రపుడెక్కను యుద్ధప్రాతిపదికన తొలగించాలని డీఈని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈ నిర్మలాసరోజిని, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


నందివాడ వద్ద దోసపాడు ఛానల్‌ను పరిశీలిస్తున్న జేసీ-2 మార్కండేయులు, గుత్తా తదితరులు

పిల్లలకు తల్లిపాలు బలవర్ధకం

గుడివాడ రూరల్: పిల్లలకు తల్లిపాలు శ్రేష్టమైనవని తహసీల్దార్ అబ్దుల్‌రహ్మాన్ మస్తానా అన్నారు. వలివర్తిపాడులో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని తహసీల్దార్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి కృషి చేస్తోందన్నారు. నేటి పిల్లలు బలమైన ఆహారం ఉంటేనే సమాజంలో మంచి పౌరులుగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ డి. విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

గుడివాడ రూరల్: మండలం పర్నాసలో ఉన్న వీర్రాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ పారిశ్రామిక వేత్త వీర్రాజు మంగళవారం ఉచితంగా విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు, దూర ప్రాంతం నుంచి వచ్చే బాలికలకు ఉచితంగా సైకిళ్ళను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సర్పంచ్ పల్లపోతు బసవయ్య, ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణ పాల్గొన్నారు.

పిల్లలకు రూబెల్లా టీకా వేయించాలి

గుడివాడ రూరల్: మండలంలో పిల్లలందరికి తట్టు, పొంగు రూబెల్లా వ్యాక్సిన్‌ను వేయించాలని మోటూరు పీహెచ్‌సీ చైర్మన్ గంటా పాలసులోచన రావు తెలిపారు. మంగళవారం మోటూరు పీహెచ్‌సీలో మండలంలో ఏ విధంగా రూబెల్లా వ్యాక్సిన్ వేయించాలి తదితర అంశాలపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికి రూబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని చెప్పారు. సర్పంచ్ చీకటి పుణ్యశ్రీ మాట్లాడుతూ వైద్య సిబ్బంది పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాల వద్దకు వెళ్ళి వ్యాక్సిన్‌లు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మోటూరు పీహెచ్‌సీ వైద్యాధికారి వరప్రసాద్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.


పింఛన్‌ల సక్రమ పంపిణీకి కృషి

గుడివాడరూరల్: రూరల్ మండలంలో నూతన పింఛన్‌లను సక్రమంగా పంపిణీ చేయడానికి కృషి చేస్తున్నామని ఎంపీడీవో కె. జ్యోతి అన్నారు. మంగళవారం దొండపాడు పంచాయతీ కార్యాలయం వద్ద వృద్ధులకు పింఛన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పింఛన్‌లు అర్హులైన వారందరికి మంజూరు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు లింగమనేని స్రవంతి, సాగునీటి సంఘం అధ్యక్షుడు లింగమనేని వీరబసవయ్య, కోఆప్షన్ సభ్యుడు కారి జోసఫ్, కార్యదర్శి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతుల కోసమే మీ ఇంటికి- మీ భూమి

గుడివాడ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రయోజనాలు చేకూర్చడానికి మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని జేసీ -2 మార్కండేయులు అన్నారు. మంగళవారం వలివర్తిపాడు గ్రామంలో మీ ఇంటికి - మీభూమి కార్యక్రమాన్ని జేసీ ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వం అనేక విధాలుగా సంక్షేమ పథకాలు, సబ్సిడీలు అందించి, రైతులకు లాభం చేకూర్చుతుందన్నారు. ఆర్డీవో చక్రపాణి మాట్లాడుతూ వెబ్‌ల్యాండ్ సక్రమంగా సరిగా ఉంచడానికి రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు రైతుల వద్దకు వచ్చి రెవెన్యూ అధికారులు అందించడం సంతోషించదగ్గ విషయమని చెప్పారు. ప్రతి వ్యక్తి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మాజీ ఎంఎల్ఏ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ అన్ని విధాలుగా రైతులను ఆదుకోవడానికి ప్రయత్నిస్తోందన్నారు. ప్రతి రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఏదో విధంగా ప్రయోజనం చేకూర్చుతుందని తెలిపారు. తూర్పుకృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు రైతుల అభివృద్ధి కోసం ప్రతి నిత్యం కృషి చేస్తున్నారని చెప్పారు. గత రెండు సంవత్సరాలు నుంచి సకాలంలో వరినాట్లు వేసుకోవడానికి కారణం పట్టిసీమ నీరేనని తెలిపారు. అనంతరం పట్టాదారు పాస్‌పుస్తకాలు, పొజిషన్ సర్టిఫికెట్లు అందజేశారు. తహసీల్దార్ అబ్దుల్‌రహమాన్ మస్తానా, డిప్యూటీ తహసీల్దార్ మదన్‌మోహనరావు, వీఆర్వో శర్మ, మండల దేశం పార్టీ అధ్యక్షుడు వసే మురళీ, టీడీపీ నాయకులు రమేష్ చౌదరి, సతీష్, ఎంఆర్ఐ అవనిగడ్డ కృష్ణసౌజన్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

దమ్ము చక్రాలతో రోడ్ల ధ్వంసం


గుడ్లవల్లేరులో..

గుడివాడ (రాజేంద్రనగర్)/గుడ్లవల్లేరు: గుడివాడ, గుడ్లవల్లేరు ప్రధాన రహదారులపై దమ్ము చక్రాల ట్రాక్టర్లు యథేచ్ఛగా తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ శివార్లలో ఉన్న పంట పొలాల్లో ఖరీఫ్ సాగునిమిత్తం రైతులు పొలాలకు దమ్ము చేయిస్తున్నారు. దమ్ము ట్రాక్టర్ల వారు చక్రాలను పొలాల్లో వాడి, ప్రధాన రహదారిపైకి వచ్చేటప్పుడు వాటిని విడగొట్టి సాధారణ చక్రాలతో నడపాల్సి ఉంది. అలా చేయకపోవడం వల్ల రహదారులు ధ్వంసమవుతున్నాయి. ఈ విషయంపై గతంలో ఉన్నత న్యాయస్థానాలు గ్రామాల్లో కాని, పట్టణాల్లోకాని రహదారులపై దమ్ముచక్రాలతో ట్రాక్టర్లు నడుపరాదని , ఒకవేళ నడిపితే చట్టరీత్యా నేరమని స్పష్టం చేశాయి. కానీ అధికారుల నిర్లక్ష్యం వలన ట్రాక్టర్ డ్రైవర్ల లెక్కలేనితనం వల్ల ఆ ఆదేశాలు అమలు కావడం లేదు. గుడ్లవల్లేరులోని బీటీ రోడ్లు, సిమెంట్ రోడ్లపై దమ్ము చక్రాలతో నడుపుతున్నారు. ఇటీవలే ఎంపీడీవో అలా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించినా మార్పులేదు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


గుడివాడలో...

కూరగాయల ధరలు

టమోటా	54					కంద	28
వంకాయ	14					బీట్‌రూట్	30
బీర	18	మిర్చి	26	గోరుచిక్కుడు	26	కీరదోస	28
బెండ	18	క్యారెట్	58	దోస	14	బీన్స్	56
దొండ	20	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	32	కాప్సికం	48
కాకర	20	ఉల్లిపాయలు	13	చేమదుంప	24		

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

కమల	: గౌతమ్ నంద
నటరాజ్ ఏసీ	: ఫిదా
సాయికృప	: నిన్నుకోరి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,650 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,278 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.39,700 (కేజీ)

వర్షంతో కళకళలాడుతున్న పత్తి



మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం ఉదయం కురిసిన వర్షంతో మెట్ట పంటలు ఊపిరి పీల్చుకున్నాయి. రెండు వారాలుగా ఎండవేడిమితోపాటు పడమటి గాలులు వీస్తుండటంతో పత్తి, మిరప తదితర పంటలు వడబడుతున్నాయి. రాత్రి వేళ్లలో ఉష్ణోగ్రత చల్లగా ఉండటంతో పైరు దెబ్బతినకపోయిన ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని రైతులు ఆందోళన చెందుతున్న తరుణంలో వర్షం కురవడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. - **జగ్గయ్యపేటరూరల్**

ఉచిత వైద్య శిబిరం



రాంకో సిమెంట్స్ ఆధ్వర్యంలో జయంతిపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంపెనీ వైద్యాధికారి కేశవప్రసాద్ 90 మందికి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వాడకొప్పుల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. - **జగ్గయ్యపేటరూరల్**

సీఎం సహాయనిధి అడ్వాన్స్ చెక్కుల పంపిణీ

జగ్గయ్యపేట: అత్యవసర ఆరోగ్య సమస్యలతో ఉన్న వారికి సత్వర వైద్యం కోసం సీఎం సహాయనిధి నుంచి ఎల్‌వోసీ ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నట్టు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య చెప్పారు. జగ్గయ్యపేట, వత్సవాయి మండలాలకు చెందిన ఐదుగురికి సీఎం సహాయనిధి ఎల్‌వోసీ చెక్కులను మంగళవారం నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి తాతయ్య పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన ఆకుల వెంకట రమణ అనే మూడేళ్ల బాలిక గుండె ఆపరేషన్‌కు రూ.2.50లక్షలు, ఏ.యేసుమణికి రూ.30వేలు, షేక్ సుభానికి రూ.1.20లక్షలు, మంగోల్లుకు చెందిన వై. హరీష్‌కు రూ.35వేలు, నందిగామకు చెందిన పీవీ లక్ష్మీకిరూ.2.50 లక్షలు మొత్తం రూ.6.85 లక్షలు చెక్‌లను అందజేశారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, యువనేత శ్రీరాం చినబాబు, పట్టణ టీడీపీ నేతలు యలమంచిలి రాఘవా, చారుగుండ్ల కొండా, కొర్ర కూటి సైదులు, మైనేని రాధాకృష్ణ, కల్యాణం క్రిష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి ఎల్‌వోసీ చెక్కులను పంపిణీ చేస్తున్న తాతయ్య, మాజీచైర్మన్ సుబ్బారావు తదితరులు

గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలి

పెనుగంచిప్రోలు : మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం ద్వారా రైతుల పొలాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని చేపట్టారని ఎంపీపీ వెల్ది జ్యోతి, జడ్‌పీటీసీ గింజుపల్లి శ్రీదేవిలు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని మండలంలోని లింగగూడెం గ్రామంలో ఎంపీపీ, జడ్పీటీసీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన ఈ గ్రామసభలను తప్పనిసరిగా రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె. నాగేశ్వరరావు, ఎంపీడీవో వై. శ్రీనివాసరెడ్డి, రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముచ్చింతాల గ్రామంలో గ్రామసభ నిర్వహించారు.

● **జగ్గయ్యపేటరూరల్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా తీసుకుని నిర్వహిస్తున్న మీ ఇంటికి-మీ భూమి గ్రామ సభలను సద్వినియోగం చేసుకుని భూముల రికార్డులను పదిల పరుచుకోవాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. మండలంలోని వేదాద్రిలో ప్రత్యేక అధికారి కల్యాణ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ భూ రికార్డుల కోసం కార్యాలయాల చుట్టూ రైతులు ప్రదక్షిణలు చేసేవారని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల సమస్యలు పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా మీ ఇంటికి మీ భూమి గ్రామసభలను ఏర్పాటు చేసి రైతు ఇంటి ముంగిటకే ఆ శాఖ అధికారులను పంపి భూమికి సంబంధించిన రికార్డులను సరిచేసుకునే అవకాశం కల్పించిందన్నారు.

తహసీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. జయంతిపురం, గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో ప్రకాశరావు, సర్పంచ్ జగ్జీవనరామ్, తదితరులు పాల్గొన్నారు.



లింగగూడెంలో 'మీ ఇంటికి మీ భూమి' కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

స్వచ్ఛంద సంస్థల సహకారం మరువలేనిది



ఎన్‌ఆర్‌ఐ సౌజన్యంతో నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎంఈవో నాగిరెడ్డి తదితరులు

పెనుగంచిప్రోలు : స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈవో కె. నాగిరెడ్డి పేర్కొన్నారు. పెనుగంచిప్రోలుకు చెందిన ఎన్‌ఆర్‌ఐ తంబరేణి చారిటబుల్ ట్రస్టు (నరసింహారావు) సౌజన్యంతో సుమారు పదివేల రూపాయల విలువ చేసే నోట్ పుస్తకాలను స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (తుపాన్ కాలనీ)లోని విద్యార్థులకు చారిటబుల్ ట్రస్టు నిర్వాహకురాలు తంబరేణి కవిత, మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. కొంతకాలంగా తంబరేణి చారిటబుల్ ట్రస్టు వారు పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్‌బాబు, ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణ పనుల పరిశీలన

వత్సవాయి: ఇందుగపల్లి గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మిస్తున్న పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులను పంచాయతీ రాజ్ డీఈ రామారావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్మాణ రూపంలో చేపట్టినట్లు చెప్పారు. నిర్మాణపు పనులను ఏఈ రవి, దగ్గరుండి పర్యవేక్షించేందుకు నియమించినట్లు తెలిపారు. పాతభవనం శిథిలాస్థితిలో ఉన్నందున ఆ భవనాన్ని తొలగించి ఆ స్థానంలో ఎన్‌ఆర్‌జీఎస్ నిధులు రూ.13.50 లక్షలు, పంచాయతీ నిధులు రూ.1.50 లక్షలు, మొత్తం రూ.15 లక్షల రూపాయల నిధులతో పంచాయతీ భవన నిర్మాణం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ రవి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'చలో పార్లమెంట్' జయప్రదం చేయాలి



ఉపాధిహామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మండల సీఐటీయు కార్యదర్శి దారా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పోస్టర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భవననిర్మాణ కార్మికుల సంఘం నాయకులు కుభగిరి కోటేశ్వరరావు, పలువురు ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు. **-పెనుగంచిప్రోలు**

సాయిబాబాకు వెండి ఆభరణాలు బహూకరణ

పెనుగంచిప్రోలు చెరువు కట్ట బజారులో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా వారికి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది దివ్వేల పిచ్చయ్య దంపతులు వెండి వస్తువులను స్వామివారికి కానుకగా అందజేశారు. ఆలయ అర్చకుడు శివరాంభోట్ల సత్యనారాయణ శర్మ, దాదీలకు తీర్థ ప్రసాదాలను అందచేసి ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో మందిర నిర్వాహకులు పాల్గొన్నారు. **-పెనుగంచిప్రోలు**



గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం
● జయసంతోషిమాత (ఇండేన్)	28.7.17వరకు	08654 - 222359 223492	9848824365
● అన్నపూర్ణ (హెచ్‌పీ)	29.7.17 వరకు	225500, 225400	9666023456
● శ్రీరామసత్య (ఇండేన్)	31.7.17 వరకు	08654 - 225666	9848824365

ఒక టీకాతో రెండు వ్యాధులు దూరం



పెనుగంచిప్రోలులో టీకా వేయించుకున్న విద్యార్థికి సర్టిఫికెట్‌ను అందజేస్తున్న డీవైఈవో చంద్రకళ



వత్సవాయి పీహెచ్‌సీ సెంటర్‌లో వ్యాక్సిన్ వేస్తున్న వైద్యాధికారిణి సుష్మా

జగ్గయ్యపేట: పట్టణంలో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పలు పాఠశాలల్లో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ చైర్మన్ యలమంచిలి వెంకటలక్ష్మితో కలిసి మంగళవారం ప్రారంభించారు. తట్టు, రుబెల్లా వంటి వ్యాధులకు ఒకే వ్యాక్సిన్‌తో చెక్ పెట్టవచ్చని, 15 సంవత్సరాలలోపు పిల్లలు అందరికి వ్యాక్సినేషన్ జరిగేలా స్వచ్ఛంద సంస్థలు వైద్యఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి ఇన్‌చార్జి డీసీఎస్ విజయరామన్, డాక్టర్ వెంకటేశ్వరరావు, టీడీపీ కౌన్సిలర్లు రాఘవ, శౌరి, సైదులు, కొండా, లయన్స్ క్లబ్ ప్రతినిధులు బండారు రవికుమార్, ఏఎస్ రెడ్డి, జీఎన్ రెడ్డి, అమరనాథ్, సైదా తదితరులు పాల్గొన్నారు.

● **పెనుగంచిప్రోలు:** మధ్యాహ్న భోజన పథకం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నందిగామ డీవైఈవో ఎన్. చంద్రకళ పేర్కొన్నారు. పెనుగంచిప్రోలు కేవీఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీకా కార్యక్రమాన్ని ఎంపీపీ వెల్ది జ్యోతి, జడ్‌పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవిలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేవీఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు చేసే ప్రదేశాన్ని డీవైఈవో చంద్రకళ పరిశీలించింది. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం పెట్టే ప్రదేశం తప్పనిసరిగా శుభ్రంగా ఉండాలని సూచించారు. టీకా ప్రారంభ కార్యక్రమంలో తహసీల్దార్ కె నాగేశ్వరరావు, ఎంపీడీవో వై. శ్రీనివాసరెడ్డి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ చుంచు రమేష్, వైద్యాధికారి ఎన్.అనిల్ కుమార్, హెచ్ఎం ఆళ్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

● **వత్సవాయి:** మీజుల్స్ రుబెల్లా వ్యాక్సిన్ చిన్నారులకు తప్పనిసరిగా వేయించాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారిణి సుష్మా కోరారు. మంగళవారం ఆమె వత్సవాయి పీహెచ్‌సీ సెంటర్‌లో చిన్నారులకు వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల పరిధిలలో వ్యాక్సిన్ వేసేందుకు తగిన చర్యలు చేపట్టినట్లు చెప్పారు. చిన్నారులకు ఈ వ్యాక్సిన్ వేయించడం వల్ల పలు రుగ్మతలు దరిదాపుకు చేరవన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, తహసీల్దార్ ప్రసాదరావు, సర్పంచ్ కుక్కల లలిత, సీహెచ్‌వో మురళీధర్, గ్రామ కార్యదర్శి రాంబాబు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి మీ ఇంటికి-మీ భూమి



అర్జీలు అందుకుంటున్న తహసీల్దార్ ప్రసాదరావు

వత్సవాయి: రైతుల భూ సమస్యల పరిష్కారానికి మీ ఇంటికి మీ భూమి సదస్సును ఉపయోగించుకోవాలని తహసీల్దార్ ప్రసాదరావు కోరారు. మంగళవారం మండలంలోని దేచుపాలెం గ్రామంలో సదస్సు నిర్వహించారు. భూ సమస్యకు సంబంధించిన 18 అర్జీలు అందినట్లు తెలిపారు. అర్జీలు పరిశీలన అనంతరం సాధ్యమైనంత తొందరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బోజరాజు, సర్పంచ్ సత్యవతి, ఎంపీటీసీ సామినేని మాధవి, హౌసింగ్ ఏఈ అప్పారావు, ఎండోమెంట్ అధికారులు, గ్రామపెద్ద పాపారావు తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 34, వంగ 28, వంగ (గుండ్రం)28, బెండ 20, పచ్చిమిర్చి 25, బజ్జి మిర్చి 22, కాకర 24, బీర 12, క్యాబేజి 17, క్యారెట్ 48 దొండ 19, బంగాళాదుంప 14, ఉల్లిపాయలు 17, గోరుచిక్కుళ్లు, 25, దోస 16, సొర 12/10, పొట --, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 30, చామదుంప 26, మునగ 5/4, ఆకుకూరలు 2.50, కంద 25, బీట్‌రూట్ 24, కీర దోస 24 ఫ్రెంచ్ బీన్స్ 54, కాప్సికం 45, బఠాణి కాయలు--, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప 23, విడి గోంగూర 40, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 12/10, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 10/5, పొదీన (పెద్దది/చిన్నది) 7/3, ముల్లంగిదుంప --, పచ్చి మామిడి (పెద్దది/చిన్నది) 10/8, స్వీట్‌కార్న్ --, కోడిగుడ్డు -1 రూ.3.35.

ఘన సన్మానం

వత్సవాయి: మండల రెవెన్యూ శాఖలో వీఆర్వోలుగా పనిచేస్తున్న పెమ్మిసాని నాగేశ్వరరావు, సీహెచ్ఆర్ఎస్ మూర్తి, సర్వేయర్ ఎస్ సత్యనారాయణలు పదవీ విరమణ సందర్భంగా మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పలువురు ప్రజాప్రతినిధులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘన సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బాధ్యతలు ఖచ్చితంగా పాటించిన ఉద్యోగులు ప్రజల మనస్సుల్లో ఎప్పుడు ఉంటారన్నారు. ప్రభుత్వ ఉద్యోగి సర్వీసు అనంతరం పదవీ విరమణ చేయడం పరిపాటి అన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో జగ్గయ్యపేట ఏఎంసీ చైర్మన్ మల్లెల గాంధీ, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, రైతు నాయకుడు తొండపు జగన్మోహనరావు, ఎండీవో జయచంద్ర, డిప్యూటి తహసీల్దార్ బి. బోజరాజు, సర్పంచ్ కుక్కల లలిత, టీడీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్లమూడి రాంబాబు, డీసీ చైర్మన్ పెద్ది రామారావు, పలువురు ప్రజాప్రతినిధులు, రెవెన్యూ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బూట్ల పంపిణీ

జగ్గయ్యపేటరూరల్ : ధర్మవరప్పాడు ఎంపీయూపీ పాఠశాలలోని విద్యార్థులకు జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సౌజన్యంతో 20వేల రూపాయల విలువైన బూట్లు పంపిణీ చేశారని హెచ్ఎం నేలవల్లి రమేష్ తెలిపారు. ఎంఈవో రవీంద్ర చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన కేవీబీచారి, ఎన్ నాగేశ్వరరావులను ఘనంగా సత్కరించారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

జగ్గయ్యపేటరూరల్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కులను పదిమంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ వారి గ్రామాలల్లోని ఇళ్లవద్దకు వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావు, కాసరగడ్డ గురవయ్య, పసల రమేష్‌బాబు, బాలసైదా తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్యకు శుభాకాంక్షలు తెలిపిన రఘు

జగ్గయ్యపేట: బారత ఉప రాష్ట్రపతి బీజేపీ అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడిని రాష్ట్ర బీజేవైఎం ప్రధాన కార్యదర్శి నోముల రఘు మంగళవారం ఢిల్లీలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. స్వీకరించిన ఏ పదవికైనా వన్నె తెచ్చే వెంకయ్యానాయుడు ఉపరాష్ట్రపతి పదవికి వన్నె తెస్తారని రఘు ఆకాంక్షించారు.



వెంకయ్యనాయుడుతో బీజేవైఎం నేత రఘు

పెన్షనర్ల ఉచిత కంటి వైద్య శిబిరం



వైద్యశిబిరంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

జగ్గయ్యపేట: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ధరణికోట వారి పెన్షనర్స్ భవనంలో రాజమండ్రికి చెందిన అకీర కంటి ఆసుపత్రి వైద్యులు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 30 మందికి పరీక్షలు చేయగా 8 మందికి కంటి శుక్లాల ఆపరేషన్ చేయాలని గుర్తించారు. కార్యక్రమంలో ధరణికోట వెంకటరమణ, పెన్సనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు జయరాజు, ఎస్.ఏ ఘని, జి.వెంకటేశ్వరరావు, వినోద్, జాని, సుబ్బారావు, శ్రీకాంత్, సత్యనారాయణ, జిలాని పాల్గొన్నారు.

నారుమళ్ళలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

ఆగిరిపల్లి: వరి నారుమళ్ళలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించటం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని, మండల వ్యవసాయ విస్తరణ అధికారి ధనబాబు చెప్పారు. మండల పరిధిలోని నూగొండపల్లి గ్రామంలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వరి నారుమళ్ళ యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. భూసారం ఎక్కువగా వున్న భూముల్లో తక్కువ కుదుళ్ళు, భూసారం తక్కువగావున్న భూముల్లో ఎక్కువ కుదుళ్ళు నాటు కోవాలన్నారు. ముదురునారు నాటేటప్పుడు నాలుగు, ఐదు కుదుళ్ళు ఉండేలా మొక్కలు నాటాలన్నారు. ఈ సంద ర్భంగా పలు వరిక్షేత్రాలను సందర్శించి రైతులకు సూచనలు అందించారు.

రావిచర్లలో గ్రామసభ

నూజివీడు రూరల్: నూజివీడు మండలంలో నూతనంగా గృహ నిర్మాణ రుణాల కోసం అర్జీలు దాఖలు చేసుకున్న అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసేందుకు అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు నూజివీడు ఎంపీడీవో పి.అనురాధ తెలిపారు.


'ద లైఫ్ డివైన్' గ్రంథ రచయిత ఎవరు?

హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్గాంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం
2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్
3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం
4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్వడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ
6. 'న్యూ ఇండియా' పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్
7. 'ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ
8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్
9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899
10. బెనారస్‌లో 'కేంద్రీయ హిందూ కళాశాల'ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
11. 'భగవద్గీత'ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్
12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్
13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్
14. 'ద లైఫ్ డివైన్' అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవిందఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్
15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్
16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ
17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లిన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా
18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా
19. 'న్యూ ఇండియా' డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916
20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లిన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్
21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914
22. 1917లో ఏ ఐఎన్‌సీ సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి
23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాబాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్


కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ


బాలగంగాధర్ తిలక్


అనిబిసెంట్

24. 'బాయ్ స్కౌట్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్
25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా
26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో 'థియోసాఫికల్ కళాశాల'ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లిన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి
28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్
29. బ్రిటిష్ సారథ్యం కింద ఉంటూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్
30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్వడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ
31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లిన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్
32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్డ్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా
33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి
34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్
35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి
36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ
37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా
38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా
39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్
40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918
41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ
42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామాన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు
43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42
44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్
45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917
46. 'వందేమాతరం' అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్
47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్
48. 'సావిత్రి' అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్
49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

		15) డి	24) బి	33) డి	42) సి		
		16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ		
1) బి	8) ఎ	17) బి	26) సి	35) డి	44) బి		
2) ఎ	9) బి	18) సి	27) డి	36) డి	45) సి		
3) సి	10) సి	19) డి	28) ఎ	37) సి	46) బి		
4) బి	11) డి	20) బి	29) బి	38) బి	47) సి		
5) ఎ	12) బి	21) సి	30) డి	39) ఎ	48) డి		
6) డి	13) ఎ	22) ఎ	31) సి	40) బి	49) బి		
7) సి	14) ఎ	23) డి	32) బి	41) డి			

JOBS ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబీబీఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబీబీఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఓబీసీలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలకైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్ల
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ ఖాళీలు: 142
ట్రేడ్స్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటీఎస్ 1, ధోబి 1, టైలర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిప్లొమా/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్ల
ఎంపిక: ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

కొనుగోలు అమ్మకాలపై బిల్లులు తప్పనిసరి : సీటీవో



నందిగామ : జీఎస్టీ పరిధిలోని ప్రతి హోల్‌సేల్ వ్యాపారి కొనుగోలు అమ్మకాలపై బిల్స్ జమ ఖర్చులు చేయకపోతే చర్యలు తప్పవని సీటీవో హరి హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని పలు షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు జీఎస్టీ పరిధిలో వ్యాపారులు నూతన విధానాన్ని అనుసరించాలని సూచించారు. అనంతరం స్థానిక రామాలయంలో హోల్ సేల్ వ్యాపారులకు సీఎస్సీ చట్టంపై అవగాహన కల్పించడంతోపాటు పలువురి సమస్యలకు సందేహాలను నివృత్తి చేశారు.

ఎంఆర్‌తో ప్రమాదకర వ్యాధులు దూరం

● **ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

నందిగామ : 2020లో రుబెల్లా వ్యాధి లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్‌ను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మంగళవారం పట్టణంలోని కాకతీయ అపోలో పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తొమ్మిదినెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలు వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. దీనివల్ల ప్రమాదకర వ్యాధులను అరికట్టవచ్చన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, జడ్పీటీసీసభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్, మండల, పట్టణ టీడీపీ అధ్యక్షుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కొండూరు వెంకట్రావు, తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ సుమమాలిని, కాకతీయ అపోలో విద్యా సంస్థల అధినేత కాపా రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

నందిగామరూరల్‌లో..

మండలంలోని 2300 మంది పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేసినట్టు గోళ్లమూడి, లింగాలపాడు పీహెచ్‌సీ వైద్యులు దీప్తి సలోని, అనూషా చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ మండ అధ్యక్షుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు డి.రామారావు, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



లచ్చపాలెంలో టీకాలు వేస్తున్న ఏఎన్ఎంలు

చందర్లపాడులో..

ప్రజారోగ్య పరిరక్షణకు తెలుగుదేశం ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు వెచ్చిస్తున్నదని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు అన్నారు. మంగళవారం మండలకేంద్రమైన చందర్లపాడులో పలు పాఠశాలలకు చెందిన 15వందల మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌లు వేశారు. వీరబాబు మాట్లాడుతూ, పలు వ్యాధులను అరికట్టే వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్, ఎంపీపీ వేల్పుల రవిబాబు, మద్దినేని శ్రీనివాసరావు, సర్పంచ్ పాటి రంగారావు, ఎంపీటీసీ సభ్యుడు బొందల రామకృష్ణ, వైద్యులు శ్రావణ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వీరులపాడులో..

వీరులపాడులోని పలు పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్‌ను డాక్టర్ దుర్గాభవాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లలకు పలు వ్యాధులను దూరం చేసేందుకు ప్రభుత్వం ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందచేస్తుందన్నారు. గతంలో ఎంతోమంది పిల్లలు, తట్టు, పొంగుకు గురైన సంఘటనలు ఉన్నాయని, వాటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.



చందర్లపాడులో టీకాలు వేస్తున్న ఏఎన్ఎంలు

అంగన్‌వాడీలో జేసీ ఆకస్మిక తనిఖీ



కంచికచర్లరూరల్ : మధ్యాహ్న భోజన పథకం సజావుగా అమలయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జేసీ గంధం చంద్రుడు అధికారులను ఆదేశించారు. కంచికచర్ల అంబేద్కర్‌కాలనీలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సీడీపీడో రత్నకుమారితో కలిసి అకస్మికంగా సందర్శించారు. కేంద్రంలో పిల్లలు నిద్రకు ఉపక్రమించడాన్ని జేసీ గమనించారు. పిల్లల కోసం ఉడకబెట్టిన గుడ్లు నిల్వ ఉండటం, అధిక మొతాదులో పప్పు వండటంపై నిర్వాహకురాలిని ప్రశ్నించారు. ప్రభుత్వం పేదపిల్లల కోసం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించాలని సూచించారు. తొమ్మిది గంటలకు పెట్టాల్సిన గుడ్లను పెట్టకపోవడంపై నిర్వాహకురాలిని ప్రశ్నించారు. అనంతరం అక్షరా టెక్నో స్కూల్‌లో విద్యార్థులకు టీకాలు వేశారు.

ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరుకు చర్యలు



మాట్లాడుతున్న ఎంపీడీవో రామకృష్ణ

వీరులపాడు: పూరి గుడిసెలేని రాష్ట్రంగా ప్రభుత్వం ఎన్టీఆర్ గృహకల్ప కింద ఇల్లు మంజూరు చేస్తున్నట్టు ఎంపీడీవో కె.రామకృష్ణ అన్నారు. మంగళవారం వీరులపాడు మండలం చట్టన్నవరం గ్రామంలో ఎన్టీఆర్ గృహకల్ప గురించి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పూడిగుడిసె ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు చేపట్టిందన్నారు. కొత్త ఇళ్ల మంజూరుతోపాటు గతంలో ఇళ్లమంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. బిల్లుల చెల్లింపుల సమస్యలు ఉంటే హౌసింగ్ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాతంగి విజయకుమారి, హౌసింగ్ డీఈ వీరభద్రం, ఏఈ ప్రకాశరావుతోపాటు పలవురు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై సంయమనం పాటించాలి



అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

నందిగామ : అగ్నిప్రమాదాలు జరిగినపుడు మహిళలు సంయమనంతో వ్యవహరించాలని నందిగామ అగ్నిమాపకశాఖ అధికారి వి.భాస్కరరావు సూచించారు. మంగళవారం స్థానిక రైతుపేట డౌన్‌లోని బహుళ అంతస్తుల భవనంలో అగ్నిప్రమాదాలపై ప్లాట్ల యజమానులకు అవగాహన కలిగించారు. బహుళ అంతస్తుల భవనాలలో అగ్నిప్రమాదాలు జరిగినపుడు లిఫ్ట్ కోసం ఎదురు చూడకుండా మెట్ల దారిన కిందికి చేరుకోవాలని సూచించారు. అగ్నిమాపక సిలిండర్లను, ఫైర్ కంట్రోల్ కోసం ఏర్పాటు చేసిన నీటిని విడుదల చేయాలని సూచించారు. గ్యాస్ పొయ్యిల వద్ద ప్రమాదం జరిగితే తక్షణమే రెగ్యులేటర్ ఆఫ్ చేయాలని సూచించారు. ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండి ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే తమకు ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డెమో నిర్వహించారు. కార్యక్రమంలో అగ్నిమాపకశాఖ సిబ్బంది, అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

మూర్తెయ్యకు పలువురి నివాళి

కంచికచర్ల : కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామానికి చెందిన రిటైర్డు కేడీసీసీ బ్యాంకు ఉద్యోగి గుదే మూర్తెయ్య (71) మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. వృత్తినే దైవంగా భావించి అంకితభావంతో నిస్వార్థంతో రైతులకు, ఖాతాదారులకు అమూల్యమైన సేవలు అందించి మంచిపేరు పొందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమార్డు ఉన్నారు. మూర్తెయ్య భౌతికకాయాన్ని మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ మల్లెల పుల్లయ్యాబాబు, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ బండి జానకిరామయ్య, డీజీఎం నన్నపనేని రంగబాబు, మేనేజర్లు భాస్కరరావు, మౌలేశ్వరరావు, నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి మల్లికార్జునరావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు చింతా రవీంద్రనాధ్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

నందిగామ : ప్రజారోగ్య పరిరక్షణకు టీడీపీ ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు వెచ్చిస్తున్నదని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు మంగళవారం ఆమె 11, 66, 700 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన రామిశెట్టి ఉమామహేశ్వరికి అధికమొత్తంలో రూ. 7 లక్షల సాయాన్ని ఆమె అందజేశారు. అలాగే మిగలిన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ద్వారా ఇప్పటికే పెద్దఎత్తున పేదలకు కార్పోరేట్ వైద్యం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తన సహాయ నిధి నుంచి కూడా సాయం అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్, కోగంటి బాబు, మండల అధ్యక్షులు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నాగవరపు రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, ఎంపీపీ పాటిబండ్ల జయపాల్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నివాసాల మధ్య 'మద్యం' వద్దు..

నందిగామ : నివాస ప్రాంతాల మధ్య మద్యం షాపులు ఏర్పాటు చేయడం దారుణమని, అధికారులు తక్షణమే స్పందించాలని మహిళలు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. పట్టణంలోని విజయాటాకీస్ రోడ్డులో మద్యం షాపు ఏర్పాటుకు లైసెన్స్‌దారుడు ఏర్పాట్లు చేస్తుండడంతో పది రోజులుగా ఆ ప్రాంతంలోని మహిళలు ఆందోళన చేస్తున్నారు. అయినప్పటికీ లైసెన్స్‌దారుడు తన ప్రయత్నాలు కొనసాగిస్తుండటంతో మంగళవారం మహిళలు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. స్థానిక మహిళలంతా ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. పట్టణం ఏర్పడిన నాటి నుంచి తమ నివాసాల మధ్య మద్యం షాపులు పెట్టలేదని, ఆడవారు, పిల్లలు ఉండే ప్రాంతాల మధ్య షాపు ఏర్పాటు వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై పలు మార్లు ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేదని, దీనిపై అవసరమైతే ముఖ్యమంత్రిని కలసి వినతి పత్రం అందజేస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నివాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటును సహించేది లేదని హెచ్చరించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకుడు నీరుకొండ నరసింహారావు ఆధ్వర్యంలో మహిళలు తహసీల్దార్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎక్సైజ్ అధికారులు, మునిసిపల్ కమిషనర్, చైర్‌పర్శన్‌లకు వినతి పత్రాలను అందజేశారు.

● **నాలుగు షాపుల సీజ్**

గొలుసు కట్టు దుకాణాలకు మద్యం సరఫరా చేస్తున్న నాలుగు షాపులను సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ సాయిప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నందిగామ పట్టణంలోని భారత టాకీస్ సెంటర్‌లోని విజయవైన్స్, రాఘవాపురం, లింగాలపాడు, పెనుగంచిప్రోలు షాపుల నుంచి గొలుసుకట్టు దుకాణాలకు మద్యం సరఫరా అవుతున్నట్టు తెలిపారు. ఎక్సైజ్ ఈఎస్ మురళిధర్ ఆదేశాల మేరకు నాలుగు షాపులను సీజ్‌చేసి కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.

కొనుగోలు అమ్మకాలపై బిల్లులు తప్పనిసరి : సీటీవో



నందిగామ : జీఎస్టీ పరిధిలోని ప్రతి హోల్‌సేల్ వ్యాపారి కొనుగోలు అమ్మకాలపై బిల్స్ జమ ఖర్చులు చేయకపోతే చర్యలు తప్పవని సీటీవో హరి హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని పలు షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు జీఎస్టీ పరిధిలో వ్యాపారులు నూతన విధానాన్ని అనుసరించాలని సూచించారు. అనంతరం స్థానిక రామాలయంలో హోల్ సేల్ వ్యాపారులకు సీఎస్టీ చట్టంపై అవగాహన కల్పించడంతోపాటు పలువురి సమస్యలకు సందేహాలను నివృత్తి చేశారు.

అంగన్‌వాడీలో జేసీ ఆకస్మిక తనిఖీ



కంచికచర్లరూరల్ : మధ్యాహ్న భోజన పథకం సజావుగా అమలయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జేసీ గంధం చంద్రుడు అధికారులను ఆదేశించారు. కంచికచర్ల అంబేద్కర్‌కాలనీలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సీడీపీడో రత్నకుమారితో కలిసి అకస్మికంగా సందర్శించారు. కేంద్రంలో పిల్లలు నిద్రకు ఉపక్రమించడాన్ని జేసీ గమనించారు. పిల్లల కోసం ఉడకబెట్టిన గుడ్లు నిల్వ ఉండటం, అధిక మొతాదులో పప్పు వండటంపై నిర్వాహకురాలిని ప్రశ్నించారు. ప్రభుత్వం పేదపిల్లల కోసం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించాలని సూచించారు. తొమ్మిది గంటలకు పెట్టాల్సిన గుడ్లను పెట్టకపోవడంపై నిర్వాహకురాలిని ప్రశ్నించారు. అనంతరం అక్షరా టెక్నో స్కూల్‌లో విద్యార్థులకు టీకాలు వేశారు.

ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరుకు చర్యలు



మాట్లాడుతున్న ఎంపీడీవో రామకృష్ణ

వీరులపాడు: పూరి గుడిసెలేని రాష్ట్రంగా ప్రభుత్వం ఎన్టీఆర్ గృహకల్ప కింద ఇల్లు మంజూరు చేస్తున్నట్టు ఎంపీడీవో కె.రామకృష్ణ అన్నారు. మంగళవారం వీరులపాడు మండలం చట్టన్నవరం గ్రామంలో ఎన్టీఆర్ గృహకల్ప గురించి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పూడిగుడిసె ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఇళ్ల మంజూరు చేసేలా చర్యలు చేపట్టిందన్నారు. కొత్త ఇళ్ల మంజూరుతోపాటు గతంలో ఇళ్లమంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. బిల్లుల చెల్లింపుల సమస్యలు ఉంటే హౌసింగ్ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాతంగి విజయకుమారి, హౌసింగ్ డీఈ వీరభద్రం, ఏఈ ప్రకాశరావుతోపాటు పలవురు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై సంయమనం పాటించాలి



అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

నందిగామ : అగ్నిప్రమాదాలు జరిగినపుడు మహిళలు సంయమనంతో వ్యవహరించాలని నందిగామ అగ్నిమాపకశాఖ అధికారి వి.భాస్కరరావు సూచించారు. మంగళవారం స్థానిక రైతుపేట డౌన్‌లోని బహుళ అంతస్తుల భవనంలో అగ్నిప్రమాదాలపై ప్లాట్ల యజమానులకు అవగాహన కలిగించారు. బహుళ అంతస్తుల భవనాలలో అగ్నిప్రమాదాలు జరిగినపుడు లిఫ్ట్ కోసం ఎదురు చూడకుండా మెట్ల దారిన కిందికి చేరుకోవాలని సూచించారు. అగ్నిమాపక సిలిండర్లను, ఫైర్ కంట్రోల్ కోసం ఏర్పాటు చేసిన నీటిని విడుదల చేయాలని సూచించారు. గ్యాస్ పొయ్యిల వద్ద ప్రమాదం జరిగితే తక్షణమే రెగ్యులేటర్ ఆఫ్ చేయాలని సూచించారు. ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండి ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే తమకు ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డెమో నిర్వహించారు. కార్యక్రమంలో అగ్నిమాపకశాఖ సిబ్బంది, అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

మూర్తెయ్యకు పలువురి నివాళి

కంచికచర్ల : కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామానికి చెందిన రిటైర్డు కేడీసీసీ బ్యాంకు ఉద్యోగి గుదే మూర్తెయ్య (71) మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. వృత్తినే దైవంగా భావించి అంకితభావంతో నిస్వార్థంతో రైతులకు, ఖాతాదారులకు అమూల్యమైన సేవలు అందించి మంచిపేరు పొందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమార్డు ఉన్నారు. మూర్తెయ్య బౌతికకాయాన్ని మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ మల్లెల పుల్లయ్యబాబు, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ బండి జానకిరామయ్య, డీజీఎం నన్నపనేని రంగబాబు, మేనేజర్లు భాస్కరరావు, మౌలేశ్వరరావు, నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి మల్లికార్జునరావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు చింతా రవీంద్రనాధ్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

ఎంఆర్‌తో ప్రమాదకర వ్యాధులు దూరం

● **ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

నందిగామ : 2020లో రుబెల్లా వ్యాధి లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్‌ను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మంగళవారం పట్టణంలోని కాకతీయ అపోలో పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తొమ్మిదినెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలు వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. దీనివల్ల ప్రమాదకర వ్యాధులను అరికట్టవచ్చన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, జడ్పీటీసీసభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్, మండల, పట్టణ టీడీపీ అధ్యక్షుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కొండూరు వెంకట్రావు, తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ సుమమాలిని, కాకతీయ అపోలో విద్యా సంస్థల అధినేత కాపా రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

నందిగామరూరల్‌లో..



లచ్చపాలెంలో టీకాలు వేస్తున్న ఏఎన్ఎంలు

మండలంలోని 2300 మంది పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేసినట్టు గోళ్లమూడి, లింగాలపాడు పీహెచ్‌సీ వైద్యులు దీప్తి సలోని, అనూషా చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ మండ అధ్యక్షుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు డి.రామారావు, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

చందర్లపాడులో..

ప్రజారోగ్య పరిరక్షణకు తెలుగుదేశం ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు వెచ్చిస్తున్నదని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు అన్నారు. మంగళవారం మండలకేంద్రమైన చందర్లపాడులో పలు పాఠశాలలకు చెందిన 15వందల మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌లు వేశారు. వీరబాబు మాట్లాడుతూ, పలు వ్యాధులను అరికట్టే వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్, ఎంపీపీ వేల్పుల రవిబాబు, మద్దినేని శ్రీనివాసరావు, సర్పంచ్ పాటి రంగారావు, ఎంపీటీసీ సభ్యుడు బొందల రామకృష్ణ, వైద్యులు శ్రావణ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వీరులపాడులో..

వీరులపాడులోని పలు పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్‌ను డాక్టర్ దుర్గాభవాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లలకు పలు వ్యాధులను దూరం చేసేందుకు ప్రభుత్వం ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందచేస్తుందన్నారు. గతంలో ఎంతోమంది పిల్లలు, తట్టు, పొంగుకు గురైన సంఘటనలు ఉన్నాయని, వాటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.



చందర్లపాడులో టీకాలు వేస్తున్న ఏఎన్ఎంలు

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

నందిగామ : ప్రజారోగ్య పరిరక్షణకు టీడీపీ ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు వెచ్చిస్తున్నదని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు మంగళవారం ఆమె 11, 66, 700 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన రామిశెట్టి ఉమామహేశ్వరికి అధికమొత్తంలో రూ. 7 లక్షల సాయాన్ని ఆమె అందజేశారు. అలాగే మిగలిన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ద్వారా ఇప్పటికే పెద్దఎత్తున పేదలకు కార్పోరేట్ వైద్యం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తన సహాయ నిధి నుంచి కూడా సాయం అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్, కోగంటి బాబు, మండల అధ్యక్షులు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నాగవరపు రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, ఎంపీపీ పాటిబండ్ల జయపాల్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నివాసాల మధ్య 'మద్యం' వద్దు..

నందిగామ : నివాస ప్రాంతాల మధ్య మద్యం షాపులు ఏర్పాటు చేయడం దారుణమని, అధికారులు తక్షణమే స్పందించాలని మహిళలు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. పట్టణంలోని విజయాటాకీస్ రోడ్డులో మద్యం షాపు ఏర్పాటుకు లైసెన్స్‌దారుడు ఏర్పాట్లు చేస్తుండడంతో పది రోజులుగా ఆ ప్రాంతంలోని మహిళలు ఆందోళన చేస్తున్నారు. అయినప్పటికీ లైసెన్స్‌దారుడు తన ప్రయత్నాలు కొనసాగిస్తుండటంతో మంగళవారం మహిళలు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. స్థానిక మహిళలంతా ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. పట్టణం ఏర్పడిన నాటి నుంచి తమ నివాసాల మధ్య మద్యం షాపులు పెట్టలేదని, ఆడవారు, పిల్లలు ఉండే ప్రాంతాల మధ్య షాపు ఏర్పాటు వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై పలు మార్లు ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేదని, దీనిపై అవసరమైతే ముఖ్యమంత్రిని కలసి వినతి పత్రం అందజేస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నివాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటును సహించేది లేదని హెచ్చరించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకుడు నీరుకొండ నరసింహారావు ఆధ్వర్యంలో మహిళలు తహసీల్దార్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎక్సైజ్ అధికారులు, మునిసిపల్ కమిషనర్, చైర్‌పర్సన్‌లకు వినతి పత్రాలను అందజేశారు.

● **నాలుగు షాపుల సీజ్**

గొలుసు కట్టు దుకాణాలకు మద్యం సరఫరా చేస్తున్న నాలుగు షాపులను సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ సాయిప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నందిగామ పట్టణంలోని భారత టాకీస్ సెంటర్‌లోని విజయవైన్స్, రాఘవాపురం, లింగాలపాడు, పెనుగంచిప్రోలు షాపుల నుంచి గొలుసుకట్టు దుకాణాలకు మద్యం సరఫరా అవుతున్నట్టు తెలిపారు. ఎక్సైజ్ ఈఎస్ మురళిధర్ ఆదేశాల మేరకు నాలుగు షాపులను సీజ్‌చేసి కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న : నిన్నుకోరి
విజయ : గౌతమ్‌నంద
మయూరి : ఫిదా

● కంచికచర్ల..

పీవీఆర్ సినీప్లెక్స్ : వాసుకీ
శ్రీనివాస ఏసీ : ఫిదా

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	31 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	31 వరకు	275238	9848824365

రైతుల భూ సమస్యలకు చెక్

● 'మీ ఇంటికి-మీ భూమి'లో పరిష్కారం : జేసీ గంధం చంద్రుడు


గ్రామసభలో మాట్లాడుతున్న జేసీ గంధం చంద్రుడు

కంచికచర్లరూరల్/నందిగామరూరల్ : భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ గంధంచంద్రుడు సూచించారు. కంచికచర్ల మండలం పరిటాల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం 'మీ ఇంటికి-మీభూమి' గ్రామసభలో స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలసి ఆయన పాల్గొన్నారు. తహసీల్దార్ విజయకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జేసీ మాట్లాడుతూ తాను చదువుకునే రోజుల్లో వీఆర్‌వోలను కలవాలంటే శ్రమపడాల్సి వచ్చేదని, ప్రభుత్వం పారదర్శకంగా తీసుకున్న ఈ కార్యక్రమం ద్వారా అధికారులే మీ గ్రామానికి వచ్చి మీ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారని చెప్పారు. మొదటిసారి గ్రామసభలో 123 దరఖాస్తులు రాగా రెండవ విడతలో కేవలం 16 మాత్రమే వచ్చాయన్నారు. అనుభవాలను దృష్టిలో పెట్టకుని రైతుల సేవలో రెవెన్యూశాఖ నినాదంతో అధికారులు గ్రామాలకు వెళ్లి భూ సమస్యల పరిష్కారాకి కృషి చేస్తున్నామన్నారు. సామినేని శ్రీనివాసరావు 67 సెంట్ల భూమికి సంబంధించి మరొక పేరుతో తప్పుగా పడిందని, దాన్ని వెంటనే అధికారులు పరిష్కరించారన్నారు. ప్రతి ఒక్కరు భూ సంబంధమైన సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవచ్చునన్నారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గ్రామాల్లో వివిధ భూ సమస్యలకు సంబంధించి సత్వర పరిష్కారానికి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఈనెల 31వ తేదీవరకు షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహించడంతోపాటు గ్రామాల్లోని ప్రభుత్వ, పోరంబోకు చెరువులు, దేవాదాయ భూములను గ్రామసభల ద్వారా పరిశీలిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తంగిరాల పద్మావతి, జడ్‌పీటీసీ కోగంటి బాబు, ఎండీవో వైపీ రెడ్డి, ప్రత్యేక అధికారి సుజాత, ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు మాగంటి చిన్నపుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

నందిగామ రూరల్ మండలంలోని లింగాలపాడు, తక్కెళ్లపాడులలో మీఇంటికి, మీ భూమి కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రెవెన్యూ రికార్డుల్లో తేడాలు ఉంటే ఈకార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎటువంటి భూ సమస్యలైనా పరిష్కరించిన రైతులకు మేలు చేయాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని ఆమె తెలిపారు. లింగాలపాడులో 14, తక్కెళ్లపాడులో 6 దరఖాస్తులు అందాయి. కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ సుమమాలిని, సర్పంచ్ యరబడి రజిని, ఉప సర్పంచ్ ఉప్పు వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


లింగాలపాడులో దరఖాస్తులు అందజేస్తున్న రైతులు

చందర్లపాడులో..

మండలంలోని గుడిమెట్లపాలెం, బొబ్బిళ్లపాడు గ్రామాలలో అధికారులు 'మీఇంటికి-మీభూమి' కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం తహసీల్దార్ ఆంజనేయులు రెవెన్యూ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు మాట్లాడుతూ, రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వీరులపాడులో..

వీరులపాడు మండలం జమ్మవరం, పొన్నవరం గ్రామంలో మంగళవారం మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల నుండి 16 అర్జీలను రైతులు అందచేశారు. రికార్డులో ఉన్న తప్పులను మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో ఉన్న తప్పులను పరిష్కరించడం జరుగుతుందని తహసీల్దార్ రాజకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కోయా సాయిరాజా, యాదాల సుజాత, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కడియాల నరసింహారావు, ఎంపీపీ జయపాల్, జన్మభూమి కమిటి సభ్యులు కంఠమనేని రాజ.శేఖర్, మండల దేశం పార్టీ అధ్యక్షుడుతోపాటు పలువురు పాల్గొన్నారు.


సీసీ రోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కండి..

నందిగామరూరల్ : గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. మండలంలోని లింగాలపాడులో ఎన్‌ఆర్ఈ జీఎస్ నిధులు 20 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాలలో మౌలిక వసతులు, ఉపాధి కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యరబడి రజిని, ఉపసర్పంచ్ ఉప్పు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యుడు దాములూరి రామచంద్రరావు, మండల దేశం పార్టీ అధ్యక్షుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, గ్రామ నాయకుడు వి.శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎస్ శ్రీరామకృష్ణ, ఎంపీడీఓ సుమమాలిని, కార్యదర్శి నాగమణి, కార్యకర్తలు పాలొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

చందర్లపాడు : మండలంలోని తుర్లపాడు గ్రామంలో బదిలీపై వెళ్లిన పలువురు ఉపాధ్యాయులను సర్పంచ్ దాసరి నరసమ్మ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం బదిలీపై వెళుతున్న యూపీ పాఠశాల ఉపాధ్యాయులు చంద్రకళ, సూరిబాబులను ఆమె సన్మానించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి గ్రామంలోని విద్యార్థుల ఉన్నతికి కృషి చేసిన ఉపాధ్యాయులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు దాసరి ఏసుప్రభు, ఉన్నం నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సర్పంచ్ తదితరులు

ర్యాగింగ్ భూతాన్ని తరిమేద్దాం..

● డీఎస్పీ ఉమామహేశ్వరరావు



మాట్లాడుతున్న డీఎస్పీ ఉమామహేశ్వరరావు

నందిగామ : ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలేందుకు విద్యార్థులు చేయిచేయి కలపాలని నందిగామ డీఎస్పీ యు ఉమామహేశ్వరరావు కోరారు. మంగళవారం స్థానిక చైతన్య కళాశాలలో యాంటీ ర్యాగింగ్‌పై జరిగిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ర్యాగింగ్ వల్ల అమాయకులైన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సరదా పేరుతో ప్రారంభమైన ర్యాగింగ్ వికృత క్రీడగా మారిందని, దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. దీనివల్ల కళాశాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందన్నారు. డివిజన్‌లో ఎక్కడైనా ర్యాగింగ్ జరిగినట్లు తమ దృష్టికి వస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడే వారు ఎంతటి వారైనా చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ర్యాగింగ్ నిరోధానికి పటిష్టమైన చట్టాలు ఉన్నాయని, వాటి ద్వారా కేసులు నమోదు చేస్తే విద్యార్థుల భవిష్యత్ దెబ్బతింటుందన్నారు. అనంతరం పలు చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో సీఐ పివి రమణ, ఎస్ఐలు తులసీరామకృష్ణ, ఏసోబు, కళాశాల అధినేత అమరనేని రమేష్ బాబు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠం : సీడీపీవో

వీరులపాడు/కంచికచర్లరూరల్ : ఈ నెల 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు మండలంలోని అన్నిగ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని సీడీపీవో రత్నకుమారి పేర్కొన్నారు. మంగళవారం వీరులపాడు మండలం పెద్దాపురంలో తల్లిపాల వారోత్సవాలలో ఆమె పాల్గొన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమని గుర్తించాలన్నారు. తల్లిపాల విశిష్టతపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి వర్కర్స్, తల్లులు తదితరులు పాల్గొన్నారు. కంచికచర్ల మండలంలోని పరిటాల, కొత్తపేట గ్రామాల్లో ర్యాలీలు, మానవహారాలు, అవగాహన సదస్సు, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. తల్లిపాలు బిడ్డకు అందించే మొట్టమొదటి పౌష్టికాహారమని, బిడ్డకు తల్లిపాలు పట్టడం వల్ల ఇరువురూ ఆరోగ్యంగా ఉండటంతోపాటు వారి మధ్య విడదీయరాని బంధం ఏర్పటుతుందని, బిడ్డ పుట్టిన నాటి నుంచి ఏడాదిన్నరపాటు తల్లిపాలు పట్టాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్‌లు తంగిరాల పద్మావతి, గంధం రామ్మూర్తి, సూపర్‌వైజర్లు ప్రభావతి, జోజి, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.


కొత్తపేటలో విద్యార్థుల మానవహారం

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల
టమాటో	33	33
వంగ	30	30
బెండ	18	18
పచ్చిమిర్చి	25	25
బజ్జీ మిర్చి	20	16
కాకర	20	20
బీర	10	10
కాలిఫ్లవర్	16	13
క్యాబేజి	16	16
క్యారెట్	49	50
దొండ	18	18
బంగాళ దుంప	14	14
ఉల్లిపాయలు	17	17
గోరు చిక్కుళ్లు	24	24
దోస	18	18
సొరకాయ	13	12
అరటికాయ	7	7
చామ దుంప	29	26
మునగకాయ	6	4
కంద	26	26
బీట్‌రూట్	24	25
కీరదోస	24	25
బీన్స్	54	54
కాప్సికం	46	46
చిలకడ దుంప	22	22

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 2వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 2వ తేదీవరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా	- ఫిదా
తిరుమల	- గౌతమ్‌నంద
సత్యనారాయణ	- వాసుకి
మినీసత్యనారాయణ	- మాయామాల్

ఎంఆర్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం

నూజివీడు: ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఎం.ఆర్ వ్యాక్సిన్‌ను ప్రతిచిన్నారికి అందేలా వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ డి.ఆశ అన్నారు. మంగళవారం నూజివీడు బాలికోన్నత పాఠశాలలో ఎం.ఆర్ వ్యాక్సిన్‌ను విద్యార్థులకు లాంఛనంగా వేయించారు. నూజివీడు అర్బన్‌పరిధిలో 17,926 వ్యాక్సిన్‌లను పంపిణీ చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. కార్యక్రమాన్ని నూజివీడు మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌రావు, పి.పి యూనిట్ వైద్యాధికారులు డాక్టర్ వీరయ్యచౌదరి, డాక్టర్ చెన్నకేశవులు ప్రారంభించగా, డివిజనల్ సీసీ కె.శ్రీనివాసరావు, ఎంపీహెచ్‌వో పి.పి.కుమారి తదితరులు పాల్గొన్నారు.

● **నూజివీడు రూరల్:** నూజివీడు మండలంలోని దిగవల్లి, గొల్లపల్లి, ఆరోగ్యకేంద్రాల పరిధిలో మంగళవారం తట్టు, పొంగు వ్యాధుల నివారణకు ఎం.ఆర్ వ్యాక్సిన్‌ను నూజివీడు ఎంపీపీ తొమ్మండ్రు శ్రీనివాసరావు, ఎంపీడీవో పి.అనురాధలు ప్రారంభించారు. ఈసందర్భంగా తట్టు, పొంగువ్యాధులపై అవగాహన కల్పించేందుకు కరపత్రాలను విడుదల చేయడంతో పాటు ఆయా పీహెచ్‌సీల పరిధిలో వాటిని పంపిణీ చేయాలని గొల్లపల్లి, దిగవల్లి పీహెచ్‌సీల వైద్యాధికారులకు సూచించారు. దిగవల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఏడురోజులు పాటు కొనసాగు తుందన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.


బాలికోన్నత పాఠశాలలో వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో ఆశ తదితరులు


వసతి గృహ విద్యార్థులతో మాట్లాడుతున్న అట్లూరి రమేష్

హాస్టల్ విద్యార్థినులకు అండగా ఉంటా

● అట్లూరి రమేష్

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

నూజివీడు టౌన్: వసతి గృహాల విద్యార్థినిల సమస్య పరిష్కారానికి వ్యక్తిగతంగా తనవంతు సహకారం అందిస్తానని అట్లూరి రమేష్ ఛారి టబుల్ ట్రస్ట్ ఛైర్మన్ అట్లూరి రమేష్ అన్నారు. మంగళవారం నూజివీడు ఎస్సీ కాలేజ్ బాలికల హాస్టల్లో బాత్‌రూమ్‌ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వసతిగృహంలో బాత్ రూమ్‌లు కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారంటూ ఆంధ్రజ్యోతిలో ప్రత్యేక కథనం రావడంతో ఛారిటబుల్ ట్రస్ట్ తరపున బాత్‌రూమ్ నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చిన అట్లూరి రమేష్ మంగళ వారం అందుకు సంబంధించి కార్యాచరణను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్టీ జూనియర్ కళాశాల లెక్చరర్ రత్నమణి, వసతిగృహానికి చెందిన విద్యార్థినిలు పాల్గొన్నారు.



సీఐటీయూ ధర్నా

మున్సిపల్ కార్మికులకు నష్టం కల్గించే జీవో 279 ను రద్దు చేయాలని కోరుతూ నూజివీడు చిన్న గాంధీబొమ్మ సెంటర్లో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీఐటీయూ పట్టణ కార్యదర్శి జి.రాజు మాట్లాడుతూ ప్రభుత్వం తాజాగా చేపట్టిన జీవో 279 వల్ల వర్క్ కాంట్రాక్ట్ విధానంతో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు పనిభారం పెరగడంతో పాటు ఉద్యోగ భద్రత కొరవడు తుందన్నారు. గత రెండు సంవత్సరాలుగా విజయవాడలో ఇదే విధానం అమలుచేయడంతో కార్మికులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఉమా మహేశ్వరరావు, చంద్రశేఖర్, ఏడుకొండలు, మరియదాసు, రజినీ, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు. **- నూజివీడు టౌన్**

విద్యార్థినులకు బస్సుపాస్‌లు అందజేత



నిరుపేద విద్యార్థినీ విద్యార్థులు దూరప్రాంతాల నుంచి విద్యాభ్యాసం చేసేందుకు వస్తూ అనేక వ్యయప్రయాసలకు గురవుతున్నారని, అలాంటి వారికి స్వచ్ఛంధ సేవాసంస్థలు తమవంతు సహకారాన్ని అందించాలని రోటరీ సభ్యులు పేర్కొన్నారు. మంగళ వారం నూజివీడు ఆర్టీసీ బస్టాండులో 100 మంది విద్యార్థినీ విద్యా ర్థులకు ఉచిత బస్సుపాసులను అందించారు. ఈకార్యక్రమంలో డిపో మేనేజరు ప్రవీణ్‌కుమార్, ప్రెసిడెంట్ రొటేరియన్ శ్రీనివాసరావు, సెక్రటరీ దూళిపాళ శ్రీనివాసరావు, యార్లగడ్డ రాజగోపాల్, వల్లభనేని గాంధీ, లావు నగేష్ తదితరులు పాల్గొన్నారు. **- నూజివీడు టౌన్**

కోళ్లఫారం నిర్వాహకులు శుభ్రత పాటించాలి

నూజివీడు రూరల్: వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం పనులను ప్రతిరోజూ నిర్వహించాలని నూజివీడు ఎంపీడీవో పి.అనురాధ అన్నారు. మండలంలోని రామన్నగూడెం గ్రామం చుట్టుపక్కల వున్న కోళ్ళఫారం నిర్వాహకులతో ఆమె మాటాడారు. కోళ్ళఫారాల్లోని వ్యర్థాలను ప్రతిరోజూ తీసివేస్తూ ఆప్రాంతంలో బ్లీచింగ్‌ను చల్లించడంతో పాటు గ్రామంలో ఈగలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాగ్రత్తలు పాటించని కోళ్ళఫారాల నిర్వాహకులపై కఠినచర్యలు తీసు కుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురహరి, గ్రామస్థులు పాల్గొన్నారు.


రామన్నగూడెంలో కోళ్లఫారం నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎంపీడీవో అనురాధ

తహసీల్దార్ కార్యాలయానికి కొత్త శోభ



ఆగిరిపల్లి తహసీల్దార్ కార్యాలయం కొత్త శోభను సంతరించు కుంది. కార్యాలయం ముందు మొక్కలు నాటి గ్రీనరీతో నింప డంతో కార్యాలయానికి కొత్తకళ వచ్చింది. తహసీల్దార్ సిహెచ్ ఉమా మహేశ్వరరావు, పెదఅవుట్‌పల్లి నుంచి తెచ్చిన పాండా జాతికి చెందిన మొక్కలను కార్యాలయం చుట్టూ నాటడంతో ప్రత్యేక ఆకర్షణ వచ్చింది. కార్యాలయం చుట్టూ మొక్కలు నాటిన తహసీల్దార్‌ను పలువురు నాయకులు, రైతులు అభినందించారు. **- ఆగిరిపల్లి**

సీసీ రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన

నూజివీడు రూరల్: నూజివీడు మండలం రావిచర్ల గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను నూజివీడు ఎంపీడీవో పి.అనురాధ, గ్రామ సర్పంచ్ కాపా శ్రీనివాసరావుతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ 10 శాతం పంచాయతీ నిధులు, 90 శాతం ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేస్తారు. రావిచర్ల గ్రామంలో సుమారు రూ.70 లక్షల నిధులతో 22 అంతర్గత రహదారులను సీసీరోడ్లుగా మార్చనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఏడు రోడ్లు నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురహరి, ఎంపీటీసీ సభ్యుడు వై.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీకి వంట సామగ్రి అందజేత

నూజివీడు రూరల్: నూజివీడు మండలంలోని గొల్లపల్లి గ్రామంలో వున్న అంగన్‌వాడీ కేంద్రాలకు గ్రామ సర్పంచ్ జి.ఎస్.కె.అప్పారావు వంట పాత్రలను అందజేశారు. ఇటీవల ప్రభుత్వం 'అన్న అమృతహస్తం' ప్రవేశపెట్టి ప్రతిరోజూ మధ్యాహ్నం గర్భిణులకు, బాలింతలకు ఆహార పదార్థాలు అందజేస్తున్నారు. దీనిలో భాగంగానే గ్రామసర్పంచ్ జి.ఎస్.కె.అప్పారావు చేతులమీదుగా వంట పాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఇన్‌ఛార్జ్ ఈవోపీఆర్డీ కీర్తిరాజు, ఎంపీటీసీ సభ్యుడు ఎం.ప్రభాకర్‌రావు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నారుమళ్లలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

ఆగిరిపల్లి: వరి నారుమళ్ళలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించటం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని, మండల వ్యవసాయ విస్తరణ అధికారి ధనబాబు చెప్పారు. మండల పరిధిలోని నూగొండపల్లి గ్రామంలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వరి నారుమళ్ళ యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. భూసారం ఎక్కువగావున్న భూముల్లో తక్కువ కుదుళ్ళు, భూసారం తక్కువగావున్న భూముల్లో ఎక్కువ కుదుళ్ళు నాటుకోవాలన్నారు. ముదురునారు నాటేటప్పుడు నాలుగు, ఐదు కుదుళ్ళు ఉండేలా మొక్కలు నాటాలన్నారు. ఈ సందర్భంగా పలు వరిక్షేత్రాలను సందర్శించి రైతులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రావిచర్లలో గ్రామసభ

నూజివీడు రూరల్: నూజివీడు మండలంలో నూతనంగా గృహ నిర్మాణ రుణాల కోసం అర్జీలు దాఖలు చేసుకున్న అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసేందుకు అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు నూజివీడు ఎంపీడీవో పి.అనురాధ తెలిపారు. మంగళవారం మండలంలోని బోర్వంచ, రావిచర్ల గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడంతో పాటు అనర్హుల జాబితాను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కుతుబుద్దీన్‌ఖాద్రి, కాపా శ్రీనివాసరావు, తులిమెల్లి సంజీవరావు, ఎంపీటీసీ సభ్యుడు వై.సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శులు సంగమయ్య, మురహరి, గ్రామస్థులు పాల్గొన్నారు.

సినిమాలు

కమల	: గౌతమ్ నంద
నటరాజ్ ఏసీ	: ఫిదా
సాయికృష్ణ	: నిన్నుకోరి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,650 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,278 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.39,700 (కేజీ)

వర్షంతో కళకళలాడుతున్న పత్తి



మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం ఉదయం కురిసిన వర్షంతో మెట్ట పంటలు ఊపిరి పీల్చుకున్నాయి. రెండు వారాలుగా ఎండవేడిమితోపాటు పడమటి గాలులు వీస్తుండటంతో పత్తి, మిరప తదితర పంటలు వడబడుతున్నాయి. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రత చల్లగా ఉండటంతో పైరు దెబ్బతినకపోయిన ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని రైతులు ఆందోళన చెందుతున్న తరుణంలో వర్షం కురవడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. - జగ్గయ్యపేటరూరల్

ఉచిత వైద్య శిబిరం



రాంకో సిమెంట్స్ ఆధ్వర్యంలో జయంతిపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంపెనీ వైద్యాధికారి కేశవప్రసాద్ 90 మందికి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వాడకొప్పుల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. - జగ్గయ్యపేటరూరల్

సీఎం సహాయనిధి అడ్వాన్స్ చెక్కుల పంపిణీ

జగ్గయ్యపేట: అత్యవసర ఆరోగ్య సమస్యలతో ఉన్న వారికి సత్వర వైద్యం కోసం సీఎం సహాయనిధి నుంచి ఎల్‌వోసీ ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య చెప్పారు. జగ్గయ్యపేట, వత్సవాయి మండలాలకు చెందిన ఐదుగురికి సీఎం సహాయనిధి ఎల్‌వోసీ చెక్కులను మంగళవారం నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి తాతయ్య పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన ఆకుల వెంకట రమణ అనే మూడేళ్ల బాలిక గుండె ఆపరేషన్‌కు రూ.2.50లక్షలు, ఏ.యేసుమణికి రూ.30వేలు, షేక్ సుభానికి రూ.1.20లక్షలు, మంగోల్లుకు చెందిన వై. హరీష్‌కు రూ.35వేలు, నందిగామకు చెందిన పీవీ లక్ష్మీకిరూ.2.50 లక్షలు మొత్తం రూ.6.85 లక్షలు చెక్‌లను అందజేశారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, యువనేత శ్రీరాం చినబాబు, పట్టణ టీడీపీ నేతలు యలమంచిలి రాఘవ, చారుగుండ్ల కొండా, కొర్ర కూటి సైదులు, షైనీ రాధాకృష్ణ, కల్యాణం క్రిష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి ఎల్‌వోసీ చెక్కులను పంపిణీ చేస్తున్న తాతయ్య, మాజీచైర్మన్ సుబ్బారావు తదితరులు

గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలి

పెనుగంచిప్రోలు : మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం ద్వారా రైతుల పొలాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని చేపట్టారని ఎంపీపీ వెల్లి జ్యోతి, జడ్పీటీసీ గింజుపల్లి శ్రీదేవిలు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని మండలంలోని లింగగూడెం గ్రామంలో ఎంపీపీ, జడ్పీటీసీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన ఈ గ్రామసభలను తప్పనిసరిగా రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె. నాగేశ్వరరావు, ఎంపీడీవో వై. శ్రీనివాసరెడ్డి, రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముచ్చింతాల గ్రామంలో గ్రామసభ నిర్వహించారు.

● **జగ్గయ్యపేటరూరల్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న మీ ఇంటికి-మీ భూమి గ్రామ సభలను సద్వినియోగం చేసుకుని భూముల రికార్డులను పదిల పరుచుకోవాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. మండలంలోని వేదాద్రిలో ప్రత్యేక అధికారి కల్యాణ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ భూ రికార్డుల కోసం కార్యాలయాల చుట్టూ రైతులు ప్రదక్షిణలు చేసేవారని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల సమస్యలు పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా మీ ఇంటికి మీ భూమి గ్రామసభలను ఏర్పాటు చేసి రైతు ఇంటి ముంగిటకే ఆ శాఖ అధికారులను పంపి భూమికి సంబంధించిన రికార్డులను సరిచేసుకునే అవకాశం కల్పించిందన్నారు. తహసీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. జయంతిపురం, గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో ప్రకాశరావు, సర్పంచ్ జగ్జీవనరామ్, తదితరులు పాల్గొన్నారు.



లింగగూడెంలో 'మీ ఇంటికి మీ భూమి' కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

స్వచ్ఛంద సంస్థల సహకారం మరువలేనిది



ఎన్ఆర్ఐ సౌజన్యంతో నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎంఈవో నాగిరెడ్డి తదితరులు

పెనుగంచిప్రోలు : స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈవో కె. నాగిరెడ్డి పేర్కొన్నారు. పెనుగంచిప్రోలుకు చెందిన ఎన్ఆర్ఐ తంబరేణి చారిటబుల్ ట్రస్టు (నరసింహారావు) సౌజన్యంతో సుమారు పదివేల రూపాయల విలువ చేసే నోట్ పుస్తకాలను స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (తుఫాన్ కాలనీ)లోని విద్యార్థులకు చారిటబుల్ ట్రస్టు నిర్వాహకురాలు తంబరేణి కవిత, మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. కొంతకాలంగా తంబరేణి చారిటబుల్ ట్రస్టు వారు పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్‌బాబు, ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

'చలో పార్లమెంట్' జయప్రదం చేయాలి



ఉపాధిహామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మండల సీఐటీయు కార్యదర్శి దారా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పోస్టర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భవననిర్మాణ కార్మికుల సంఘం నాయకులు కుభగిరి కోటేశ్వరరావు, పలువురు ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు. -పెనుగంచిప్రోలు

సాయిబాబాకు వెండి ఆభరణాలు బహూకరణ

పెనుగంచిప్రోలు చెరువు కట్ట బజారులో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా వారికి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది దివ్వెల పిచ్చయ్య దంపతులు వెండి వస్తువులను స్వామివారికి కానుకగా అందజేశారు. ఆలయ అర్చకుడు శివరాంభొట్ల సత్యనారాయణ శర్మ, దాదీలకు తీర్థ ప్రసాదాలను అందచేసి ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో మందిర నిర్వాహకులు పాల్గొన్నారు. -పెనుగంచిప్రోలు



నూతన భవన నిర్మాణ పనుల పరిశీలన

వత్సవాయి: ఇందుగపల్లి గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మిస్తున్న పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులను పంచాయతీ రాజ్ డీఈ రామారావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్మాణ రూపంలో చేపట్టినట్లు చెప్పారు. నిర్మాణపు పనులను ఏఈ రవి, దగ్గరుండి పర్యవేక్షించేందుకు నియమించినట్లు తెలిపారు. పాతభవనం శిధిలావస్థితిలో ఉన్నందున ఆ భవనాన్ని తొలగించి ఆ స్థానంలో ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.13.50 లక్షలు, పంచాయతీ నిధులు రూ.1.50 లక్షలు, మొత్తం రూ.15 లక్షల రూపాయల నిధులతో పంచాయతీ భవన నిర్మాణం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ రవి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రికార్డుల్లో తప్పులు సరిచేయించుకోండి

చాట్రాయి: రెవెన్యూ రికార్డుల్లో తప్పులు సరిదిద్ది రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించటానికి ప్రభుత్వం 'మీ ఇంటికి మీభూమి' కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ షాకీర్‌ఉన్నీసాబేగం కోరారు. చాట్రాయి పంచాయతీ కార్యాలయంలో మంగళవారం మీ ఇంటికి మీ భూమి గ్రామసభ నిర్వ హించారు. 76 మంది రైతులు తమ భూములకు సంబంధించిన రికార్డుల్లోని తప్పులు సరిచేయించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మండపాటి బసవారెడ్డి, జిల్లా తెలుగురైతు ఉపాధ్యక్షుడు పుచ్చకాయల నోబుల్‌రెడ్డి, సర్పంచ్ కోట జోషి, ఆర్ఐ కిషోర్‌చంద్ర, వీఆర్వోలు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యం



చాట్రాయిలో తల్లిపాల శ్రేష్ఠతను తెలియజేస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి

నూజివీడు రూరల్: తల్లిపాలు బిడ్డలకు రోగ నిరోధకశక్తిని పెంపొందించడంతో పాటు సమతుల్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తుదని నూజివీడు ఐసీడీఎస్ ఏసీడీపీవో భానుమతి అన్నారు. మంగళవారం తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని దిగవల్లి గ్రామంలో అవ గాహన కార్యక్రమాన్ని, ర్యాలీని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మొట్టమొదటిగా తల్లి ముర్రుపాలు తాగించటం వల్ల బిడ్డను జీవితకాలం కాపాడవచ్చని, ఇందులో మాంసకృత్తులు, విటమిన్ ఏ విరివిగా ఉండి బిడ్డ ఆరోగ్యంగా పెరిగేందుకు దోహదపడుతుందన్నారు. అదేవిధంగా బిడ్డలను డయేరియా, నిమోనియా వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడటంతో పాటు క్యాన్సర్, చెవికి సంబంధించిన వ్యాధులు, గుండె జబ్బుల బారి నుంచి తల్లిపాలు రక్షణ ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు కుమారి, విజయ్‌కుమారి తదితరులు పాల్గొన్నారు.

● **ముసునూరు:** తల్లిపాలు వల్ల పిల్లల్లో వ్యాధి నిరోధకశక్తి పెరగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దుర్గాభవాని అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం చెక్కపల్లి, గుళ్ళపూడి, ముసునూరు తదితర గ్రామాల్లోవున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలకు తల్లిపాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మజీదా బేగం, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

● **విస్సన్నపేట:** తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని, విస్సన్నపేట గ్రామ సర్పంచ్ వల్లెపోం లక్ష్మయ్య తెలిపారు. స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విస్సన్నపేటలో ఏర్పాటుచేసిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ లక్ష్మయ్య హాజరయ్యారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, మెయిన్‌స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

● **చాట్రాయి:** తల్లిపాల శ్రేష్ఠతను సమాజంలో అందరూ గుర్తించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లక్ష్మి కోరారు. ఆర్.సి.ఎం పాఠశాలలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె మాట్లాడుతూ తల్లులు అవగాహన లోపంతో పిల్లలకు తల్లిపాలు ఇవ్వటపోతే తరచూ అనారోగ్యానికి గురయ్యే ప్రమాదముందన్నారు. తల్లిపాల వల్ల రోగ నిరోధకశక్తి పెరిగి ఆరోగ్యవంతులుగా తయారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ దయామణి, సిస్టర్ సరిత, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎమ్‌లు పాల్గొన్నారు.


రైతులకు రుణ అర్హతపత్రాలు అందజేస్తున్న ఆర్డీవో రంగయ్య

'మీ ఇంటికి మీ భూమి'ని సద్వినియోగం చేసుకోండి

ఆగిరిపల్లి: రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన 'మీఇంటికి మీభూమి' కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని నూజివీడు ఆర్డీవో చెరుకూరి రంగయ్య కోరారు. మండల పరిధిలోని చొప్పరమెట్ల గ్రామంలో మంగళవారం నుంచి మీ ఇంటికి మీభూమి గ్రామసభలను ప్రారంభించారు. ఈకార్యక్రమాన్ని ఆర్డీవో తనిఖీచేసి రైతులకు రుణఅర్హత పత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో భూసమస్యల పరిష్కారానికి ఈ గ్రామసభలు చక్కని వేదికలు కానున్నాయన్నారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండేటి విజయ్ కుమారి, తహసీల్దార్ సిహెచ్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

పేదలకు గృహ వసతే ప్రభుత్వ లక్ష్యం

చాట్రాయి: ఇళ్ళులేని పేదలందరికీ ప్రధానమంత్రి ఆవాసయోజన పీఎం.ఏవై, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా పక్కాఇళ్ళు మంజూరు చేయటానికి తెలుగుదేశం ప్రభుత్వం ప్రణాళికబద్ధమైన చర్యలు తీసుకుంటున్నదని సర్పంచ్ మోరంపూడి అనసూర్య అన్నారు. చనుబండ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం పీఎం.ఏవై కింద అర్హుల ఎంపికకు గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాసరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పత్తి పంట పరిశీలన

ముసునూరు: పత్తి పంటలో వచ్చే సూక్ష్మపోషక లోపాల నివారణకు రైతులు తగు చర్యలు తీసుకోవాలని మండల విస్తరణ అధికారి మీనాకుమారి అన్నారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ముసునూరులో వున్న పత్తిపంటలను ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పత్తిపంటలో మెగ్నీషియమ్ సూక్ష్మపోషక లోపం వస్తుందని, దీని నివారణకు మెగ్నీషియమ్ సల్ఫేట్‌ను 10 మిల్లీగ్రాములు పిచికారి చేయాలన్నారు. అలాగే పత్తిలో అంతర్‌పంటగా వేసిన కంది పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు క్షుణ్ణంగా వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపీఈవోలు ఆంజనేయులు, లహరి తదితరులు పాల్గొన్నారు.


ఎం.ఆర్ వ్యాక్సిన్‌ను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఎం.ఆర్ వ్యాక్సిన్‌తో ఆరోగ్యవంతమైన సమాజం

చాట్రాయి: ఎం.ఆర్ వ్యాక్సిన్‌తో తట్టు, పొంగు వ్యాధుల నిర్మూలకు ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని జడ్పీటీసీ సభ్యుడు దేశిరెడ్డి రాఘవరెడ్డి, తహసీల్దార్ షాకీర్ ఉన్నీసాబేగం, ఎమ్పీవో లలితకుమారి అన్నారు. ఆర్.సి.ఎం పాఠశాలలో మంగళవారం ఎం.ఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు లాంఛనంగా ప్రారంభించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నాగమల్లిక మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల్లోపు పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశ్వరరావు, పిహెచ్ఎన్ స్వరూపరాణి, సూపర్‌వైజర్లు కృష్ణారావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

● **ముసునూరు:** పిల్లల్లో సంపూర్ణ ఆరోగ్యాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వం వైద్యఆరోగ్యశాఖ ద్వారా అనేక సదుపాయాలను కల్పిస్తుందని, ఎంపీపీ మల్లిపెద్ది విజయమధుసూదన్‌రావు, జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లోవచ్చే తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు ప్రభుత్వం నూతనంగా అందించిన ఈ వ్యాక్సిన్‌ను పిల్లలందరికీ వేయాలన్నారు. ఈ ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వి.ఎస్ సత్యనారాయణ, సర్పంచ్ రేగుల గోపాలకృష్ణ, ఈవోపీఆర్డీ శంకర్‌రావు, కార్యదర్శి ఎ.వెంకటేశ్వరరావు, ఎంఈవో శాంతభూషణం తదితరులు పాల్గొన్నారు.

అర్హులను గుర్తించేందుకే గ్రామసభలు

ముసునూరు: ప్రజాసాధికార సర్వే ప్రకారం అర్హులైన ఇళ్ళులేని లబ్ధిదారులను గుర్తించేందుకు ఈ గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె.పార్థసారధి అన్నారు. మంగళవారం మండలంలోని గుళ్ళపూడి, వలసపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు వల్లీ శాంతకుమారి, కొండపల్లి యాకోబు అధ్యక్షతన హౌసింగ్ గ్రామసభలు నిర్వహించారు. గుళ్ళపూడిలో స్మార్ట్‌సర్వే ప్రకారం ఇల్లులేనివారు 726 మంది వారిని గుర్తించామని, అలాగే వలసపల్లిలో 185 మందిని గుర్తించామన్నారు. వీరిలో అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాను తయారుచేసి ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రమణయ్య, ఈవోపీఆర్డీ శంకర్‌రావు, ఏపీవో డి.సురేష్, పంచాయతీరాజ్ ఏఈ కృష్ణారావు, కార్యదర్శి అంజలి, గ్రామప్రత్యేక అధికారులు బి.శివ శంకర్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


దిగవల్లిలో మీ ఇంటికి మీభూమిలో తహసీల్దార్ వనజాక్షి, మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ

అర్జీలు దాఖలు చేసుకోండి

నూజివీడు రూరల్: రైతులు మీ ఇంటికి మీభూమి కార్యక్రమంలో పాస్‌పుస్తకాలు, అడంగల్ సవరణలకు అర్జీలు దాఖలు చేసుకోవాలని నూజివీడు తహసీల్దార్ డి.వనజాక్షి అన్నారు. మంగళవారం మండలంలోని దిగవల్లి, అన్నవరం గ్రామాల్లో మీ ఇంటికి మీభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దిగవల్లి గ్రామంలో పది పాస్‌పుస్తకాల కోసం, 15 అడంగల్ సవరణ కోసం అర్జీలు రాగా, అన్నవరం గ్రామంలో 29 అడంగల్ సవరణలు, 43 పాస్‌పుస్తకాల కోసం రైతులు అర్జీలు దాఖలు చేసుకున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సర్వేయర్‌చార్జ్ (డి.ఐ) రామకృష్ణ, మండలప్రత్యేక అధికారి కె.వి.వి సత్యనారాయణ, ఆర్ఐ సాయి, సర్వేయర్ రవీంద్ర, సిబ్బంది, వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.


డ్రైనేజి పూడికతీత పనులు పరిశీలిస్తున్న ఈవోపీఆర్డీ శంకర్‌రావు

పారిశుధ్య మెరుగుకు ప్రత్యేక చర్యలు

ముసునూరు: గ్రామాల్లో పారిశుధ్య మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఈవోపీఆర్డీ పి.శంకర్‌రావు అన్నారు. మంగళవారం కాట్రేనిపాడు శివారు రంగన్నపాలెంలో జరుగుతున్న డ్రైనేజీ పూడికతీత పనులను సర్పంచ్ సొంగా వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా సర్పంచ్‌లు, కార్యదర్శులు సమన్వయంతో ప్రణాళికబద్ధంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యదర్శులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన ఈసందర్భంగా హెచ్చరించారు.

వరి పంటలో కాలి బాటలతో ఉపయోగం

చాట్రాయి: వరి పంటలో కాలి బాటల విధానం అనుసరిస్తే మంచి ఉపయోగాలున్నాయని, వ్యవసాయ అధికారి చిన్నసూరిబాబు పేర్కొన్నారు. మండలంలోని కోటపాడు, పోతనపల్లి గ్రామాల్లో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం జరిగింది. రైతులతో కలిసి ఏవో వరి పంటను పరిశీలించారు. రైతులతో ఆయన మాట్లాడుతూ వరిలో రెండుమీటర్లకు కాలిబాటలు ఏర్పాటుచేసుకోవడం వల్ల ఎరువులు వేయటానికి, పురుగుమందులు పిచికారి వీలుగా ఉంటుందన్నారు. దోమపోటు బెడద కూడా చాలావరకు తగ్గుతుందన్నారు. నాట్లు వేసు కునేటప్పుడు చివర్ల తుంచాలని దీనివల్ల కాండం తొలిచే పురుగు గుడ్లునశిస్తాయన్నారు. కాండం తులుచుపురుగు ఉనికి గమనిస్తే హైడ్రోక్లోరైడ్ రెండుమిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రామకృష్ణనాయక్, సురేష్, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

'ద లైఫ్ డివైన్' గ్రంథ రచయిత ఎవరు?

హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం

2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్

3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం

4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్

5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్పడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ

6. 'న్యూ ఇండియా' పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్

7. 'ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ

8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్

9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899

10. బెనారస్‌లో 'కేంద్రీయ హిందూ కళాశాల'ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

11. 'భగవద్గీత'ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్

12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్

13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్

14. 'ద లైఫ్ డివైన్' అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్

15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్

16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ

17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లీన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా

18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా

19. 'న్యూ ఇండియా' డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916

20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్



కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914

22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి

23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాభాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ


బాలగంగాధర్ తిలక్


అనిబిసెంట్

24. 'బాయ్ స్కౌట్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్

25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా

26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో 'థియోసాపికల్ కళాశాల'ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లీన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య

27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి

28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మాచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్

29. బ్రిటిష్ సారథ్యం కింద ఉంచుతూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్

30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ

31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్

32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్ట్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా

33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి

34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్

35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి

36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ

37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా

38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా

39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్

40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918

41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ

42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు

43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42

44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్

45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917

46. 'వందేమాతరం' అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్

47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్

48. 'సావిత్రి' అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్

49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

1) బి	8) ఎ	15) డి	24) బి	33) డి	42) సి
2) ఎ	9) బి	16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ
3) సి	10) సి	17) బి	26) సి	35) డి	44) బి
4) బి	11) డి	18) సి	27) డి	36) డి	45) సి
5) ఎ	12) బి	19) డి	28) ఎ	37) సి	46) బి
6) డి	13) ఎ	20) బి	29) బి	38) బి	47) సి
7) సి	14) ఎ	21) సి	30) డి	39) ఎ	48) డి
		22) ఎ	31) సి	40) బి	49) బి
		23) డి	32) బి	41) డి	

JOBS ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబిసిలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలకైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ **ఖాళీలు:** 142
ట్రేడ్స్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటిఎస్ 1, దోబి 1, టైలర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిఫార్మసీ/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
ఎంపిక: ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
● శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర- మాయామాల్
న్యూప్యాలెస్ - దండుపాళ్యం-2
శ్రీకృష్ణా - గౌతమ్‌నంద
వెంకట్రామా - ఫిదా

సమస్యల పరిష్కారానికి 'మీఇంటికి-మీభూమి'



గ్రామసభలో ఈపాస్ పుస్తకం అందిస్తున్న రెవెన్యూ అధికారులు

తిరువూరు: రైతుల సాగు భూముల సమస్యలు తక్షణ పరిష్కారానికి మీఇంటికి మీభూమి కార్యక్రమం ఒక చక్కటి వేదిక అని తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కోకిలంపాడు పంచాయతీలో మీఇంటికి మీభూమి గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని రైతులు అందించిన అర్జీలు స్వీకరించారు. చిన్నచిన్న సమస్యల్ని సభలోనే పరిష్కరించారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు, అడంగల్‌లో పేర్లుమార్పు, సాగుభూమి సర్వేకు సంబంధించి రైతులు 23 అర్జీలు అందించారు. గ్రామంలో ఆరుగురు రైతులకు మంజూరైన ఈపాస్ పుస్తకాలు గ్రామసభలో అందించారు. ఈ కార్యక్రమంలో సివిల్‌సప్లయిస్ డిటీ టీ.రామచంద్రరాజు, సర్వేయర్ సారంగపాణి, ఆర్ఐ ప్రసాద్, వీఆర్వోలు శ్రీనివాసరావు, కవుటూరి రవికుమార్, సునంద, పుల్లయ్య, మురళి, తదితరులు పాల్గొన్నారు.

● **ఎ.కొండూరు:** ప్రభుత్వం మూడో విడతగా నిర్వహిస్తున్న మీఇంటికి మీభూమి కార్యక్రమంలో వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. ఈ సదస్సుకు రైతులు అర్జీలు పెట్టుకొని తమ సమస్యను పరిష్కరించుకోవాలని, రెవెన్యూ కార్యాలయంకు వెళ్ళకుండా ఈ సదస్సు ద్వారానే వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.సురేష్‌కుమార్, ఎంపీపీ వాసం మునియ్య, జడ్పీటీసీ సభ్యుడు ఆంజనేయులు, గ్రామ పెద్దలు దామెర కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

● **విస్సన్నపేట:** మీ ఇంటికి మీభూమి కార్యక్రమం మంగళవారం కొండపర్వ గ్రామంలో నిర్వహించారు. కొండపర్వలో ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్ డి.రాజ్యలక్ష్మి ప్రారంభించారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు మట్టా వేణుబాబు, డిప్యూటీ తహసీల్దార్ చిట్టిబాబు, ఆర్ఐ సుధాకర్, వీఆర్వో కరీముల్లా తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పట్టాదార్ పాస్‌పుస్తకాల్లో పేర్లు మార్పుకు సంబంధించి 31 దరఖాస్తులు రాగా ఇతర అంశాలకు సంబంధించి 37 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 68 దరఖాస్తులు మార్పులు, చేర్పులకు సంబంధించి ఇతర అంశాలపై వచ్చాయని తహసీల్దార్ రాజ్యలక్ష్మి తెలిపారు.

అవినీతిని నిలదీసినందుకే సస్పెన్షన్ : కొక్కిలిగడ్డ

తిరువూరు: మున్సిపాలిటీలో పాలకవర్గం తప్పుల్ని, అవినీతిని ఎండగడుతున్నందుకే వైసీపీ కౌన్సిలర్లను పాలకవర్గం నిబంధనలకు విరుద్ధంగా సస్పెండ్ చేసిందని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ఆరోపించారు. మంగళవారం వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ సమావేశంలో చైర్‌పర్సన్ ఉండగా వైస్‌చైర్మన్ ప్రతివిషయంలో మాట్లాడటం, కోఆప్షన్ సభ్యులు సభలో ప్రతిపక్ష మహిళా కౌన్సిలర్లపై దౌర్జన్యపూర్వకంగా వ్యవహరించటం శోచనీయమని ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. గుడివాడ మున్సిపాలిటీలో హింసాత్మక సంఘటన జరిగినా ఎవ్వరిని సస్పెండ్ చేసిన దాఖలాలు లేవని తమ పార్టీ కౌన్సిలర్లు పాలకవర్గం అవినీతి అక్రమాలను ఎత్తిచూపినందుకే సస్పెండ్ చెయ్యటం ఎంతవరకు సమంజసమో పట్టణ ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పార్టీ కౌన్సిలర్లు రామవరపు లక్ష్మణరావు, ఏరువ ప్రకాష్‌రెడ్డి, చిట్టిపోతుల లక్ష్మీనారాయణ, గత్తం కస్తూరిబాయి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువెళతాం

గంపలగూడెం: సమస్యలను నియోజకవర్గ కమిటీలో చర్చించి వాటిని రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువెళుతున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు రేగళ్ళ వీరారెడ్డి అన్నారు. మంగళవారం గంపలగూడెం ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బూత్ కమిటీలపై చర్చించేందుకు టీడీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వీరారెడ్డి మట్లాడుతూ ఇసుక విషయంలో జరుగుతున్న లోపాలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువెళ్ళిన అనంతరం చంద్రబాబు ఉచిత ఇసుక విధానం తీసుకువచ్చారన్నారు. ఉచిత ఇసుక విధానంలో కూడా జరుగుతున్న లోపాలను గుర్తించి కొత్త పాలసీ తీసుకువస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి తెలుగుదేశం కార్యకర్త ప్రజల్లోకి తీసుకువెళ్ళాలన్నారు. ఈకార్యక్రమంలో యాసరపు ముత్యాలరావు, కాజా రవికుమార్, నాగరాజు, టీడీపీ నాయకులు నాగరాజు, నాగభూషణం, హనుమంతురావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల డైరీ ఆవిష్కరణ



గంపలగూడెం ఎంఆర్‌పీ కార్యాలయం ఆవరణలో మండల పీఆర్టీయూ యూనియన్ ఆర్థిక సహాయంతో అందజేసిన ఉపాధ్యాయుల కరదీపిక పుస్తకాన్ని జడ్పీటీసీ సభ్యుడు దిరిశాల వెంకటకృష్ణారావు మంగళవారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎంఈవో సోమశేఖరనాయక్, పీఆర్టీయూ నాయకులు జమలయ్య, శరత్, అట్లూరి సుధాకరరెడ్డి, సంజీవరెడ్డి, వెంకట్రామయ్య, గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. **- గంపలగూడెం**

బీజేపీ కిసాన్‌మోర్చా అధ్యక్షుడిగా భరత్‌కుమార్

గంపలగూడెం: మండల బీజేపీ కిసాన్‌మోర్చా అధ్యక్షుడిగా నల్లమల భరత్‌కుమార్ ఎంపికకు సంబంధించిన నియామకపత్రాన్ని గంపలగూడెం బీజేపీ కార్యాలయ ఆవరణలో జిల్లా బీజేపీ కిసాన్ మెర్చా ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి మోహనరావు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకుడు క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.



అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

అగ్ని ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రమాదం జరిగినప్పుడు అధైర్యపడకుండా మంటలను ఆర్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్ఎఫ్‌వో కె.నగేష్ అన్నారు. మండలంలోని కాకర్ల శివారు రామన్నపాలెంలో అగ్ని ప్రమాదాలు నివారణ చర్యలపై గ్రామస్థులకు అవగాహన నిర్వహించారు. గ్యాస్ స్టౌవ్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదం జరగకుండా తీసుకోవల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్‌సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు. **- తిరువూరు**

చంద్రన్నబీమా అందజేత

తిరువూరు: పట్టణంలోని 17వ వార్డులో అనారోగ్యంతో మృతి చెందిన షేక్ మస్తాన్‌బీ కుటుంబానికి చంద్రబీమా నగదు మంగళవారం అందజేశారు. ఆవార్డు కౌన్సిలర్ షేక్ అబ్దుల్‌హుస్సేన్ బాధిత కుటుంబానికి తొలి విడతగా మంజూరైన అయిదువేలు నగదు అందించగా త్వరలో మరో రూ.30 వేలు కుటుంబ సభ్యులకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ షేక్ రసూల్ బీమా మిత్ర తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై లబ్ధిదారులకు రుణాలు

విస్సన్నపేట: నరసాపురం సిండికేట్ బ్యాంకు ద్వారా ప్రభుత్వం అందిస్తున్న కార్పొరేషన్ రుణాలు లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందిస్తున్నట్లు బ్యాంకు మేనేజర్ తెలిపారు. మంగళవారం ఎంపీడీవో జి.రాణి, ఈవోపీఆర్డీ శంకర్‌రావు, గ్రామ సర్పంచ్ గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, గ్రామానికి చెందిన తాణంకి రాంబాబు, బ్యాంకు మేనేజర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్‌కు సంబంధించి తమ బ్యాంకు ద్వారా అందజేయటం అభినందనీయమని ఎంపీడీవో జి.రాణి తెలిపారు. రుణాలు మంజూరైన 10 మంది లబ్ధిదారులకు సబ్సిడీ ద్వారా రుణాలు అందజేశారు.



జూనియర్ కాలేజీలో మొక్కలు నాటుతున్న ఆర్ఐవో ఐనంపూడి అనంద్‌బాబు

విద్యార్థుల వివరాలు జ్ఞానభూమిలో నమోదు చెయ్యాలి

తిరువూరు: ప్రభుత్వ ప్రైవేటు కాలేజీలలో విద్యార్థుల వివరాలు ఈపాస్‌లో కాకుండా జ్ఞానభూమి సైట్‌లో నమోదు చెయ్యాలని బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఆర్ఐవో ఐనంపూడి అనంద్‌బాబు తెలిపారు. మంగళవారం ఆయన ప్రభుత్వ జూనియర్ కాలేజీని సందర్శించారు. కాలేజీలో విద్యార్థుల సంఖ్య, రికార్డులు పరిశీలించారు. అనంతరం పట్టణంలోని ప్రైవేటు కాలేజీల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్.సరళకుమారి, కాలేజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒక టీకాతో రెండు వ్యాధులు దూరం

ఎ.కొండూరు: మిజిల్స్ రూబేలా టీకాతో ప్రమాదకరమైన రెండు వ్యాధులు దూరం అవుతాయని పీహెచ్‌సీ వైద్యురాలు ఎం.అనుషా అన్నారు. మంగళవారం ఎ.కొండూరు కె.జి.బి.వి .బాలికల పాఠశాలలో టీకా కార్యక్రమాన్ని ఎంపీపీ వాసం మునియ్య ప్రారంభించారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన బాలబాలికలు ఈ టీకా వేయించుకోవాలని దీనిద్వారా పొంగు, తట్టులాంటి ప్రమాదక వ్యాధులు దూరమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.సురేష్‌కుమార్, ఎస్‌వో, వెంకటలక్ష్మి, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణపై జాగ్రత్త వహించాలి

తిరువూరు: విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఆరోగ్య సంరక్షణపై కూడా జాగ్రత్త వహించాలని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మార్ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ గంగాధర్‌కుమార్ మాట్లాడుతూ ప్రాణాంతకమైన మీజిల్స్, రుబెల్లా వంటి వ్యాధుల్ని ఈ వ్యాక్సిన్ నిరోధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం. లక్ష్మినాంచారమ్మ, స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అధ్యాపకుల పోస్టుల భర్తీకి వినతి



ఆర్ఐవోకు వినతి పత్రం ఇస్తున్న విద్యార్థులు

ఎ.కొండూరు: మండలంలోని కంభంపాడు ప్రభుత్వ జూనియర్ కాలేజిలో ఖాళీగా ఉన్న సైన్సు విభాగ అధ్యాపకుల పోస్టులు వెంటనే భర్తీ చెయ్యాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆర్ఐవో అనంద్‌బాబుకు వినతి పత్రం అందించారు. మంగళవారం ఆయన కాలేజిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాలేజి ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకోగా విద్యా సంవత్సరం ప్రారంభమై 3 నెలలు గడిచినా సైన్సు విభాగంలోని అధ్యాపక పోస్టులు భర్తీ కాలేదని ఈ విధానంలో తమ విద్యాభవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. తక్షణమే పోస్టులు భర్తీ చెయ్యాలని విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాముడు విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.